


# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**టీడీపీ సభ్యత్వ నమోదులో సరికొత్త రికార్డులు**

- ప్రతిరోజూ సగటున లక్షన్నర మంది సభ్యత్వాల స్వీకరణ
- కేడర్ విన్నపం మేరకు గడువు మరో 15 రోజులు పొడిగింపు

7




## హ్యాపీ న్యూ ఇయర్!

**రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ 'తెలుగు ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు. 2025లో మీకు ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవితం కలగాలని కోరుకుంటున్నాను. 2024 సంవత్సరంలో మీరు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ఏర్పడిన మీ మంచి ప్రభుత్వం అందరి ఆశలు నెరవేర్చేలా అహర్నిశలు పని చేస్తోంది. కేవలం ఆరునెలల్లోనే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలను ఆవిష్కృతం చేశాం. నిరుపేద భవిష్యత్‌కు భరోసా ఇస్తూ పింఛన్ల మొత్తాన్ని పెంచాం. ప్రతి ఇంటా కట్టెల పొయ్యి కష్టాలు తీరుస్తూ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ధాన్యం సేకరణ డబ్బులు 48 గంటల్లో చెల్లించి రైతన్నలో సంతోషాన్ని నింపాం. మీ ప్రయాణం సాఫీగా సాగాలని రాష్ట్రంలో రహదారులన్నీ గుంతలు లేకుండా చేస్తున్నాం. కొత్త ప్రభుత్వ పాలసీలతో మళ్లీ పెట్టుబడులు తెచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు నాంది పలికాం. కొత్త సంక్షేమ పథకాలు, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు 2025 సంవత్సరం వేదిక కాబోతోంది. 'స్వర్ణాంధ్ర-2047' విజన్ సాకారమే లక్ష్యంగా పది సూత్రాల ప్రణాళిక అమలు చేస్తూ అటు ప్రజా సంక్షేమాన్ని, ఇటు రాష్ట్రాభివృద్ధిని మీ అందరి సహకారంతో చేసి చూపిస్తాం. మీ అందరికీ మరోసారి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు' అని పేర్కొన్నారు.

# ఐదుకోట్ల ప్రజలే హైకమాండ్!





- పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమం
- దేశంలోనే 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నది ఏపీనే..
- ప్రతి నెలా రూ.4 వేల పింఛనిచ్చే రాష్ట్రమూ మనదే..
- వైసీపీ విధ్వంస పాలనతో ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయమైంది
- విర్రవీగిన వారికి ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టారు..
- బనకచర్ల ప్రాజెక్టుతో రాష్ట్ర ముఖచిత్రమే మారిపోతుంది
- యలమందలలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటన
- స్వయంగా పింఛన్లు పంపిణీ చేసిన సీఎం

- వివరాలు 2లో..

# గీత కులాలకు 10శాతం షాపులు

**340 మద్యం షాపుల కేటాయింపునకు వారంలో నోటిఫికేషన్**

**రిటైల్ షాపుల మార్జిన్ 10.5 నుంచి 14 శాతానికి పెంపు**



- రూ.99లకు మద్యంతో పాటు, అందుబాటులో అన్ని బ్రాండ్లు
- బెల్ట్ షాపులపై కఠిన వైఖరి అవలంబించాలి
- టెక్నాలజీ ద్వారా మద్యం అమ్మకాలను ట్రాక్ చేయండి
- ఎక్సైజ్ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు


3

### ఇన్నాళ్లూ కాపాడుకున్నా..

# ఇక తగిన విధంగా గుర్తిస్తా

- సభ్యత్వ నమోదులో టీడీపీ చరిత్ర సృష్టించింది
- కోటికి చేరువలో పార్టీ సభ్యత్వాలు..
- ఆరు నెలల్లోనే ఎన్నో సంక్షేమ కార్యక్రమాల అమలు
- నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిన పెడుతున్నా
- పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పార్టీ శ్రేణులకు జాతీయాధ్యక్షుడు చంద్రబాబు పిలుపు

3



# 5కోట్ల ప్రజలే హైకమాండ్!

- పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమం
- దేశంలోనే 64 లక్షలమందికి పింఛన్లు ఇస్తున్నది ఏపీనే..
- ప్రతి నెలా రూ.4 వేల పింఛనిచ్చే రాష్ట్రమూ మనదే..
- గత విధ్వంస పాలనతో ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయమైంది
- విర్రవీగిన వారికి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారు..
- బనకచర్ల ప్రాజెక్టుతో రాష్ట్ర ముఖచిత్రమే మారిపోతుంది
- యలమందలలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటన
- స్వయంగా పింఛన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు



నరసరావుపేట (చైతన్య రథం): పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమని, పేదరికంలేని సమాజమే తన లక్ష్యమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయమైందని, ఇంటినుంచి బయటకు స్వేచ్ఛగా వచ్చే పరిస్థితులు కూడా లేవన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పర్యటనకు వస్తున్నారంటే చెట్లు కొట్టేసి, పరదాలు కట్టి, జనాన్ని బలవంతంగా తరలించేవారని, తాను అలాంటి సీఎం కాదని, సాదాసీదాగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులు చూసుకోవడమే తన బాధ్యతన్నారు. తనకు హైకమాండ్ అంటూ ఏంలేదని, ఐదు కోట్ల ప్రజలే తనకు హైకమాండ్ అని ముఖ్యమంత్రి అన్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం యలమందలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

## స్వయంగా కాఫీ పెట్టిన సీఎం..

లబ్ధిదారులు తలారి శారమ్మ, ఏడుకొండలు ఇంటికివెళ్లి వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛను అందించారు. ఏడుకొండలు ఇంట్లో ముఖ్యమంత్రి స్వయంగా కాఫీ తయారు చేశారు. కుటుంబసభ్యులకు ఇచ్చి తానూ తాగారు. అనంతరం వారితో మాట్లాడి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఏడుకొండలు కుమారుడు ఇల్లు కట్టుకునేందుకు రుణంతోపాటు అతనికి స్వయం ఉపాధి కోసం బీసీ కార్పొరేషన్ నుంచి రూ.5 లక్షల రుణం అందివ్వాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఏడుకొండలు సొంతగా నడుపుతున్న టైర్ల షాపునకు ప్రభుత్వం నుంచి రూ.60 వేలు ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. మరో లబ్ధిదారు శారమ్మ ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కరోనాలో భర్తను కోల్పోయిన శారమ్మ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. డాక్టర్ చదువుదామనుకుంటున్న శారమ్మ కుమార్తెకు నీట్ కోచింగ్ ఇప్పించాలని, కుమారుడికి ఎస్సీ కార్పొరేషన్ నుంచి రూ.3 లక్షల రుణం అందించాలని అధికారులను ఆదేశించారు.

## పేదలకు పెన్షన్ ఇచ్చిన ఘనత టీడీపీదే

పేదరికంలేని సమాజం స్థాపించాలని, కష్టాల్లోవున్న పేదలను ఆదుకొని వృద్ధిలోకి తీసుకురావాలన్న ఎన్టీఆర్ ఆశయాలను అనుగుణంగా ముందుకెళ్తున్నామని చంద్రబాబు అన్నారు. 'దేశంలో 64 లక్షలమంది పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఒక్క ఏపీనే. అలాగే ప్రతినెలా పేదలకు రూ.4 వేలు పెన్షన్ ఇస్తున్న రాష్ట్రమూ ఏపీనే. అధికారంలోకి రాగానే ఏప్రిల్ నుంచి పింఛను ఇస్తామన్న హామీ నిలబెట్టుకున్నాము. ఒకరోజు ముందుగా 31నే పింఛను అందిస్తున్నాము. మంచి నాయకత్వం ఉంటే అంతా మంచే జరుగుతుంది. ప్రతి లబ్ధిదారునికి ఎటువంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ అందాలన్నదే నా ఆశయం. సిబ్బంది ఇంటిదగ్గర పెన్షన్ ఇవ్వ కుండా ఆఫీస్‌లో ఇస్తే ఊరుకోము. వెంటనే మెమో పంపిస్తాము. ఫోన్లో జీపీఎస్ ద్వారా వెంటనే సమాచారం మాకు వచ్చేస్తుంది' అని సీఎం వివరించారు.

## గాడి తప్పిన పాలనను పట్టాలెక్కిస్తున్నాం

జీవితంలో ఎప్పుడూ చూడని విధ్వంసం గత ఐదేళ్లలో చూశాను. అన్ని వ్యవస్థలను దోపిడీ చేసి ధ్వంసం చేశారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులన్నీ దారి మళ్లించారు. జే ట్యాక్స్‌కు భయపడి పారిశ్రామికవేత్తలు ఏపీవైపే చూడలేదు. గాడితప్పిన పాలనను పునరుద్ధరిస్తున్నాను. ఇప్పటికే పేదవాళ్ల ఆకలి తీర్చడానికి 198 అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేశాము. అవసరమైతే మరిన్ని పెడతాం. చెత్తపై పన్ను ఎత్తేశాం. చేనేత కార్మికులకు జీఎస్టీ ఎత్తివేశాం. మత్స్యకారుల ఉపాధి దెబ్బతీసే 217 జీవో రద్దు చేశాం. స్వర్ణ కారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. మద్యం దుకాణాల్లో కల్లు గీత కార్మికులకు 10శాతం కేటాయించాం. రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల మరమ్మతు పనులు వేగంగా జరుగుతున్నాయి. ఎన్డీఏ పాలనలో రైతులకు అన్నీ మంచిరోజులే. డ్రోన్స్ ద్వారా వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తున్నాం. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే ఖాతాల్లో డబ్బు వేస్తున్నాం. గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నాము. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లే బాధ్యత నేను తీసుకున్నాను. దేశంలో ఆర్థిక సంస్కరణలకు నాంది పలికిన మన్మోహన్ సింగ్‌కు ఈ సందర్భంగా రాజకీయాలకు అతీతంగా మనం సంతాపం తెలపాలి అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## గోదావరి జలాలతో తెలుగుతల్లికి జలహారతి

పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం నీటి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని చంద్రబాబు అన్నారు. నదుల అనుసంధానంతో నీటి కొరత తీర్చి, కరువు లేకుండా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాము. వరదలతో గోదావరి నుంచి 3 వేల టీఎంసీ నీరు సముద్రంలోకి వృథాగా పోతోంది. ఈ ఏడాది కృష్ణాకు వచ్చిన వరదలతో 800 టీఎంసీ సముద్రంలోకి పోయాయి. గోదావరి నుంచి 300 టీఎంసీ నీటిని ఒడిసిపట్టి బనకచర్లకు తరలిస్తే మన రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుంది. ఆ దిశగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని వివరించారు.

## కార్యకర్తల రుణం తీర్చుకోలేనిది

తెలుగుదేశం పార్టీ కార్యకర్తల రుణం తీర్చుకోలేము. వారు పార్టీ కోసం చేసిన సేవలు వెలకట్టలేనివి. పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇస్తున్నాను. టీడీపీ సభ్యత్వాలు 90 లక్షలు దాటడం రికార్డు. 40 ఏళ్లలో ఎప్పుడూ లేని విధంగా టీడీపీని అఖండ మెజారిటీతో గెలిపించిన ప్రజలందరికీ అభివృద్ధి అందించడమే లక్ష్యంతో ముందుకు వెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. పింఛన్ల పంపిణీ అనంతరం యలమందల గ్రామంలోని కోదండ రామాలయాన్ని ముఖ్యమంత్రి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.
















# ఇన్నాళ్లూ కాపాడుకున్నా..
# ఇక తగినవిధంగా గుర్తిస్తా

- సభ్యత్వ నమోదులో టీడీపీ చరిత్ర సృష్టించింది
- కోటికి చేరుతున్న పార్టీ సభ్యత్వాలు..
- ఆరు నెలల్లోనే ఎన్నో సంక్షేమ కార్యక్రమాల అమలు
- నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిన పెడుతున్నా
- పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పార్టీ శ్రేణులకు జాతీయాధ్యక్షుడు చంద్రబాబు పిలుపు

అమరావతి (చైతన్య రథం): గత ఐదేళ్లుగా పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడానికి పని చేశానని, ఇప్పుడిక సమర్థ నాయకత్వాన్ని గుర్తించడానికి పని చేస్తానని తెలుగుదేశం జాతీయాధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాత్రికి రాత్రి అన్నీ జరిగిపోవని అంటూనే.. మహానాడులోపు అన్ని కమిటీల నియామకాలు పూర్తి చేస్తామన్నారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, అనుబంధ సంఘాల పదవులన్నీ పార్టీ కోసం కష్టపడ్డవారికే కేటాయిస్తామని, క్షేత్రస్థాయిలో పనిచేసిన వారికి పార్టీ పదవులు దక్కుతాయని స్పష్టం చేశారు. మంగళవారం టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మండల పార్టీ అధ్యక్షులు, క్రియాశీల కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. తొలుత నాయకులు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ.. మీ కుటుంబాల్లో వెలుగులు నిండి సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానన్నారు. 2024 మనకు ఇన్‌స్పైరింగ్ సంవత్సరమంటూ.. వ్యూహాత్మకంగా ముందుకెళ్లడంతో ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించామన్నారు. రాబోయే రోజుల్లో కూడా దశ దిశ నిర్దేశించుకుని ముందుకెళ్దామని శ్రేణులకు పిలుపునిచ్చారు.

### సభ్యత్వ నమోదులో ఇదొక చరిత్ర

సభ్యత్వాల నమోదులో కార్యకర్తలు, నాయకులు చూపిన చొరవ స్ఫూర్తిదాయకమని అంటూ.. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తలు మన పార్టీకి ఉన్నారన్నారు. అక్టోబర్ 26న ప్రారంభించిన సభ్యత్వాలు నేటికి 93 లక్షలు దాటాయని, అందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. చరిత్రలోలేని విధంగా సభ్యత్వాలు నమోదవుతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తూ.. ఈ ఉత్సాహం చూస్తుంటే సభ్యత్వాల సంఖ్య కోటి దాటే అవకాశం ఉందన్నారు. టెక్నాలజీ ఉపయోగించి ఇన్ని సభ్యత్వాలు నమోదు చేయగలిగామని, రూ.100 సభ్యత్వంతో రూ.5 లక్షల బీమా అందించబోతున్నామన్నారు. గ్రామాల్లోనూ పోటీపడి సభ్యత్వాలు తీసుకుంటున్నారని, తెలంగాణ రాష్ట్రంలోనూ పెద్దఎత్తున సభ్యత్వాలు నమోదవుతున్నాయని వివరించారు. కష్టపడ్డ కార్యకర్తలను నేరుగా గుర్తించేందుకు ఈసారి కొత్తగా రిఫరల్ విధానం తీసుకొచ్చామని, గత ఐదేళ్లలో రూ.135 కోట్లను కార్యకర్తల సంక్షేమ నిధికి ఖర్చు పెట్టామని అన్నారు. పాలకొల్లు, ఆత్మకూరు, నెల్లూరు సిటీ, కుప్పం, రాజంపేట, ఉండి, కళ్యాణదుర్గం, గురజాల, వినుకొండ, మంగళగిరి నియోజకవర్గాలు మొదటి 10 స్థానాల్లో ఉన్నాయని వివరిస్తూ.. శాశ్వత సభ్యత్వాల్లో మంగళగిరి (112), ఆత్మకూరు (85), జీడీ నెల్లూరు (61), పెదకూరపాడు (50), తణుకు (44), ఉండి (36) నియోజకవర్గాలు టాప్‌లో ఉన్నాయన్నారు. సభ్యత్వ నమోదు నేటితో



ముగించాల్సి ఉన్నప్పటికీ.. ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిల విజ్ఞప్తి మేరకు మరో 15 రోజుల సమయాన్ని పొడిగించామన్నారు.

### ఆరునెలల్లోనే ఎన్నో కార్యక్రమాలు

ఆరు నెల పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్టు సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గోదావరి నీటిని బనకచర్లకు తీసుకెళ్లి తెలుగుతల్లికి జలహారతి ఇవ్వాలని నిర్ణయించామని, ఇది పూర్తయితే రాష్ట్రంలో కరువుండదన్నారు. రాష్ట్రానికి ఇప్పటికే రూ.4 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు జరిగాయని వివరిస్తూ.. తద్వారా 4 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 2029 ఎన్నికలకు మనం ఇప్పటి నుంచే పని చేయాలని పిలుపునిస్తూ.. ప్రజల అభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నామని అన్నారు. పెన్షన్లు కూడా ఇంటికెళ్లి ఇస్తున్నారా? లేదా? అన్నది జియోట్యాగింగ్ ద్వారా తెలుసుకుంటున్నామని, వాట్సాప్ గవర్నెన్స్‌ను తీసుకొస్తున్నట్టు చంద్రబాబు వెల్లడించారు. దౌర్జన్యాలు, దుర్మార్గాలు ఎదుర్కొని అధికారంలోకి వచ్చామని, ఎవరూ అజాగ్రత్తతో ఉండొద్దంటూ... ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.

### నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిన పెడుతున్నా

ముఖ్యమంత్రిగా ఒకపక్క పాలన సాగిస్తూనే మరోవైపు కార్యకర్తలకు సమయం కేటాయిస్తున్నానని అంటూ.. కార్యకర్తలను నాయకులు కలుపుకుని వెళ్లాలని సూచించారు. గత పాలకులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని, ఎడాపెడా అప్పులు చేశారన్నారు. ఐదేళ్లుగా నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిన పెట్టడంతో ప్రజల్లో మరింత నమ్మకం కుదిరిందని, గత ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను వంచించిందన్నారు. మద్య నిషేదం, సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఆ హామీలు తామెప్పుడు ఇచ్చామని బుకాయించిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. రైతు భరోసా, చేయూత పథకాల్లోనూ రైతులు, మహిళలను మోసం చేశారంటూ.. సూపర్-6 హామీలను తప్పకుండా నెరవేర్చుతామని గుర్తు చేశారు. అభివృద్ధి చేసి ఆదాయాన్ని పెంచుతామని, పెంచిన ఆదాయాన్ని పేదలకు ఖర్చు చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. సోషల్ రీ ఇంజనీరింగ్ విధానానికి కట్టుబడి ఉన్నామంటూ.. మన ప్రభుత్వం ఏడాదికి రూ.33 వేల కోట్లు పెన్షన్‌కు ఖర్చు చేస్తోందన్నారు. 64 లక్షలమందికి పెన్షన్లు ఇస్తున్నామని, ఇంత పెద్దమొత్తంలో పెన్షన్లు ఇవ్వడం ఏ రాష్ట్రంలోనూ లేదని శ్రేణులకు చంద్రబాబు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# గీత కులాలకు 10శాతం షాపులు

- 340 షాపుల కేటాయింపునకు వారంలో నోటిఫికేషన్
- రిటైల్ షాపుల మార్జిన్ 10.5 నుంచి 14 శాతానికి పెంపు
- రూ.99లకు మద్యంతో పాటు, అందుబాటులో అన్ని బ్రాండ్లు
- బెల్ట్ షాపులపై కఠిన వైఖరి అవలంబించాలి
- టెక్నాలజీ ద్వారా మద్యం అమ్మకాలను ట్రాక్ చేయండి
- ఎక్సైజ్ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు



అమరావతి (చైతన్య రథం): ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. మద్యం షాపుల్లో గీత కులాలకు 10 శాతం షాపులు కేటాయించాలని, ఇందుకు సంబంధించి వారం రోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 3,396 మద్యం షాపులుండగా ఇందులో 10శాతం అంటే 340 షాపులు గీత కులాలకు ఇవ్వనున్నారు. గౌడ, శెట్టి బలిజ, ఈడిగ, గామల్ల, కలాలీ, శ్రీసాయన, సెగిడి, గౌండ్ల, బలిజ,యాత,సొంఢివంటి కులాలకు 10శాతం రిజర్వేషన్ కింద షాపులు కేటాయిస్తారు. షాపులను అక్కడ ఉన్న ఆయా కులాల సంఖ్య ఆధారంగా కేటాయిస్తారు. ఒక్కొక్కరు ఎన్ని షాపుల కోసం అయినా ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఒక వ్యక్తికి ఒకటే షాపు కేటాయిస్తారు. ఈ షాపుల కాలపరిమితి 2026 సెప్టెంబర్ 30 వరకు ఉంటుంది. దీనిపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన అధికారులు... ఆ వివరాలను సీఎం ముందుంచారు. అన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి నోటిఫికేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

మద్యం రిటైల్ షాపులకు ఇచ్చే మార్జిన్‌ను కూడా పెంచుతూ ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు మద్యం షాపులకు 10.5 శాతం మార్జిన్ ఇస్తున్నారు. దీనివల్ల తాము నష్టపోతున్నామని, మార్జిన్ పెంచాలని యజమానులు కోరుతున్నారు. ఈ విషయంలో వాస్తవ పరిస్థితులను పరిశీలించిన ప్రభుత్వం మార్జిన్‌ను తెలంగాణలో ఇచ్చినట్టు ఇక్కడకూడా 14 శాతం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. మరోవైపు రూ.99కి మద్యం అందుబాటులోకి తేవడం, 21శాతం అమ్మకాలు వీటిపైనే సాగుతున్నాయని... దీనివల్ల అనుకున్న స్థాయిలో ఆదాయం రావడం లేదని అధికారులు వివరించారు. రాష్ట్రంలో 72 శాతం అమ్మకాలు జరిగే 20 మద్యం బ్రాండ్ల రేట్లను తెలంగాణతో పోల్చినప్పుడు ఒక్క బ్రాండ్ తప్ప 19 బ్రాండ్ల మద్యం ఏపీలోనే తక్కువ రేటు ఉందని అధికారులు వివరించారు. ప్రతి ఏటా మద్యం అమ్మకాలు పెరుగుతున్నాయని... అయితే తక్కువ రేట్లకే మద్యం అమ్మకం వల్ల ప్రభుత్వానికి ఆశించినస్థాయి ఆదాయం లభించడం లేదని అధికారులు తెలిపారు. అయినా సరే తక్కువ రేటుకే మద్యం అన్నిచోట్లా అందుబాటులో ఉండేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్రంలో బెల్ట్ షాపుల విషయంలో కఠినంగా ఉండాలని సీఎం ఆదేశించారు. మద్యం తయారీ, సరఫరా, సేల్స్‌ను టెక్నాలజీ సాయంతో పర్యవేక్షించి... నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. హోలోగ్రామ్ ద్వారా ఎక్కడ తయారైన మద్యాన్ని ఎక్కడ అమ్ముతున్నారు అనేది కూడా తెలుసుకోవాలని.... స్టాక్ వివరాలను తెలుసుకుని తప్పు జరిగితే చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఆదాయం కోల్పోయినా పర్వాలేదని ప్రజలకు మంచి జరగాలని ఈ మద్యం విధానం తీసుకువచ్చామని.... దీన్ని దృష్టిలో పెట్టుకుని ఇతర రాష్ట్రాల మద్యం, నకిలీ మద్యం రాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం ఆదేశించారు. ఈ ఆరు నెలల్లో బెల్ట్ షాపుల మీద 8,842 కేసులు బుక్ చేశామని.... 26 వేల లీటర్ల సీజ్ చేశామని అధికారులు చెప్పగా.... బెల్ట్ షాపుల విషయంలో ఉపేక్షించవద్దని.... వారికి మద్యం అమ్మిన షాపుల పైనా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. మద్యం అక్రమ తయారీని అరికట్టేందుకు, బెల్ట్ షాపులు నియంత్రణకు, మద్యంవల్ల కలిగే అనర్థాలు వివరించేందుకు నవోదయం 2.0 పేరిట జనవరి నుంచి ప్రత్యేక కార్యక్రమం ప్రారంభిస్తున్నట్టు అధికారులు తెలిపారు. అక్రమంగా మద్యం వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి చర్యల ద్వారా వారి జీవితాల్లో మార్పులు తెచ్చే విధంగా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన సమీక్షకు మంత్రి కొల్లు రవీంద్ర, అబ్కారీ శాఖ అధికారులు హాజరయ్యారు.

# బీసీల నామ సంవత్సరంగా 2025

## అటు ప్రభుత్వం.. ఇటు పార్టీలో పెద్దపీట ◆ బీసీలపై చంద్రబాబుకున్న నిబద్ధతకు నిదర్శనం

## వారి సంక్షేమానికి బడ్జెట్‌లో పెద్దఎత్తున నిధులు ◆ గత ఐదేళ్లూ బీసీలపై ఉక్కుపాదం మోపిన జగన్

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బీసీ అధికారి విజయానంద్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం హర్షణీయం. పాలనలో అత్యంత కీలక స్థానంలో బీసీ వ్యక్తిని నియమించడం బీసీలపై ముఖ్యమంత్రికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రలో ఇప్పటివరకు బీసీలకు సీఎస్ పోస్టు దక్కలేదని ప్రభుత్వ వర్గా లు చెబుతున్నాయి. చంద్రబాబు తొలిసారి బీసీ అధికారికి కీలక పదవిలో నియమించి చరిత్ర సృష్టించారు. బీసీలకు పదవులు ఇవ్వాలన్నా.. బీసీలకు పెద్దపీట వేసి వెన్నుదన్ను గా నిలవాలన్న అది టీడీపీతోనే సాధ్యమని దీంతో తేటతెల్లమైంది. కూటమి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన ప్రాధాన్యం చూస్తే నూతన సంవత్సరాన్ని బీసీల నామ సంవత్సరంగా పిలవొచ్చు. అటు ప్రభుత్వంలో, ఇటు పార్టీలోనూ కీలక పదవుల్లో బీసీ నేతలకు ఉన్నత స్థానాల్లో కూర్చోబెట్టటం చంద్రబాబుకు బీసీలపై ఉన్న ఉదార స్వభావానికి నిదర్శనం. బీసీల బాగు కోసం, బీసీల ఉన్నతి కోసం ఆయన చేస్తున్న కృషి అజరామరం. అటు పార్టీ లో, ఇటు చంద్రబాబు గుండెల్లో బీసీలకు ఉన్న స్థానం చెరపలేనిది. ఎంతో కీలకమైన టీడీపీ రాష్ట్ర అధ్యక్ష పగ్గాలను పల్లా శ్రీనివాసరావుకు అప్పగించి బీసీలకు పెద్దపీట వేశా రు. బీసీ నేతగా టీడీపీ సీనియర్ నాయకుడిగా పార్టీకి, ప్రజలకు ఎంతో సేవచేసిన చింతకాయల అయ్యన్నపాత్రుడికి శాసనసభ స్పీకర్ పదవి ఇచ్చి గౌరవించడం అంటే అది బీసీలకు దక్కిన గౌరవమే. నేడు కిరీటం లేని రాజుల్లా ఉన్నత పదవుల్లో బీసీ నాయ కులు హుందాగా వ్యవహరిస్తున్నారంటే అది బీసీలపై చంద్రబాబుకు ఉన్న మమకారం, గౌరవం, ప్రేమ.

జగన్‌రెడ్డి ఏనాడూ బీసీలను గౌరవించిన దాఖలాలు లేవు. కనీసం తన ఇంటి గేటు దాటనిచ్చిన ఆనవాళ్లు లేవు. తన ముందు చేతులు కట్టుకుని నిలబెట్టి బీసీ, ఎస్టీ నేతలను అవమానించిన చరిత్ర జగన్‌రెడ్డిదని ఆ పార్టీలో ఉన్న బీసీ నేతలే అంటున్నారు. గత పాల నలో బీసీలు, పేదలపై జరిగిన అరాచకాలు, అకృత్యాలు అన్నీ ఇన్నీ కావు. ప్రతి పదవిలో తన సామాజికవర్గానికి చెందిన అధికారులను నియమించుకుని ఆడిందే ఆట పాడిందే పాటగా జగన్ పరిపాలించాడు.. రాష్ట్రంలో రాక్షస మూక పేదలు, బీసీల రక్తాన్ని తాగు తున్నా ఉన్నత పదవిలో ఉన్న పోలీసు అధికారులు కిక్కుమనలేదు. 37వ స్థానంలో ఉన్న అధికారికి పదవి కట్టబెట్టడం.. ఆ కృతజ్ఞతతో జగన్‌రెడ్డి మోచేతి నీళ్లు తాగడం తప్ప.. జనాలు ఏమైపోతున్నారనేదే ఆ అధికారులకు పట్టలేదు. దీంతో వారి పాపం పండింది. ఆ పాపపు ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించిన పేదలు, బీసీలకు న్యాయం చేయడా నికి రాష్ట్రంలో శాంతిభద్రతలను నిలిపి ప్రజాస్వామ్యం పరిఢవిల్లేలా చూడటానికి చంద్ర బాబు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బీసీలు, అణగారిన వర్గాలపై దాడులను అరికట్టడానికి కీలకమైన డీజీపీ పదవిని బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి ద్వారకా తిరుమలరావుకు అప్పగించారు. రాష్ట్రంలో శాంతిని నెలకొల్పే నిర్ణయంతో పాటు. ప్రభు త్వంలో బీసీలకు పెద్దపీట వేసి అగ్రస్థానంలో ఉంచారు.



- అనగాని సత్యప్రసాద్,
రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ మంత్రి

టీడీపీ బీసీల పార్టీ..అది చెరగని ముద్ర. టీడీపీపై బీసీలకు ఉన్న అపారమైన ప్రేమ కు వారికి నామినేటెడ్ పదవుల్లో అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చి గౌరవించారు చంద్రబాబు. సామాజిక న్యాయం అంటే ఏంటో పదవులు ఇచ్చి చూపించారు. ఇటీవల విడుదల చేసిన తొలి జాబితాలో ఇది స్పష్టంగా కనిపిస్తుంది. గత ప్రభుత్వంలో అన్ని కీలక నామినేటెడ్ పదవుల్లో తన సామాజిక వర్గానికి జగన్‌రెడ్డి ప్రాధాన్యత ఇచ్చి బీసీ, పేద వర్గాలను వంచించారు. ఆ వర్గాల ఉన్నతిని ఉక్కు పాదంతో తొక్కిపెట్టారు.. వారి అభివృద్ధిని సర్వ నాశనం చేశారు. పదవులు ఇవ్వకుండా.. ప్రభుత్వం నుంచి ఫలాలు అందకుండా చేసి వారి సంక్షేమాన్ని సర్వనాశనం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు దశాబ్దాలుగా అనుభవిస్తున్న 34 శాతం రిజర్వేషన్లలో కోత కోసి 16,800 మందికి రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశారు. బీసీల అభ్యున్నతి కోసం ఖర్చు చేయాల్సిన రూ.75,760 కోట్ల సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించారు. 8 వేల ఎకరాల బీసీ అసైన్డ్ భూములను బలవం తంగా స్వాధీనం చేసుకున్నారు. ఆదరణ పథకాన్ని రద్దు చేసి వృత్తి పనులు చేసుకునే వారి పొట్ట కొట్టారు. బీసీ భవనాలు రద్దు చేశారు.. విదేశీ విద్య, స్కిల్ డెవలప్‌మెంట్, స్టడీ సర్కిల్స్ వంటి విద్యా పథకాలు దూరం చేశారు. పారిశ్రామిక రాయితీలు కుదించి ఉపాధి అవకాశాలు దూరం చేశారు. కార్పొరేషన్లను ఉత్సవ విగ్రహాలుగా మార్చి స్వయం ఉపాధిని ప్రశ్నార్థకం చేశారు.

26 మంది బీసీ నేతలను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. 2,540 మందిపై దాడులకు పాల్పడ్డారు. 650 మంది బీసీ నేతలపై తప్పుడు కేసులు పెట్టి వేధించారు. బీసీ సామాజికవర్గాన్నంతా అణచివేసి నలుగురికి పదవులిచ్చి బీసీలందరినీ ఉద్ధరించా నని చెప్పుకోవడం హాస్యాస్పదం. అప్పటి బీసీ మంత్రి వేణుగోపాలకృష్ణ నేలపై మోకా ళ్లపై కూర్చుని..కుర్చీలో కూర్చున్న వై.వి.సుబ్బారెడ్డికి దండం పెట్టే పరిస్థితి కల్పించారు. నాడు అనంతపురంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుర్చీలో కూర్చుని ఉండగా.. నాటి సహచర మంత్రి ఉషశ్రీ చరణ్, ఎంపీ, ఏపీఐఐసీ చైర్మన్ వంటి బీసీ నేతలు నిలబడి ఉన్నారు. బీసీ మంత్రి జోగి రమేష్ నా జేబులో ఉన్నారని కొడాలి నాని ప్రకటించారు. ఇదీ నాటి వైసీపీలోని బీసీ మంత్రుల దీనస్థితి. కొద్దిమందికి పదవులు, రాజ్యసభ సీట్లు ఇచ్చి వారి నోరు మూయించి వారి సామాజికవర్గం మొత్తాన్ని జగన్‌రెడ్డి ముఠా నిలువు దోపిడీ చేసింది.

కూటమి ప్రభుత్వం రాగానే బీసీ రక్షణ చట్టానికి రూపకల్పన, బీసీ సంక్షేమానికి రూ. 39,007 కోట్లు బడ్జెట్‌లో కేటాయింపులు జరిపింది. 26 జిల్లాల్లో బీసీ భవనాలు, 68 కాపు భవనాల నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారు. తొలి నామినేటెడ్ పదవి పొల్యూష న్ కంట్రోల్ బోర్డు చైర్మన్ బీసీ ఉన్నతాధికారి పి.కృష్ణయ్య నియామకం ఇవ్వడం జరిగింది. వైసీపీ ప్రభుత్వంలో సీఎస్, డీజీపీ సహా అన్ని కీలక స్థానాల్లో తన సామాజికవర్గాని కి చెందిన వారినే జగన్ నియమించుకున్నారు. సామాజిక సమతుల్యతను పూర్తిగా విస్మ రించి మిగిలిన వర్గాలను పక్కన పెట్టి ఆయా వర్గాలకు అన్యాయం చేశారు. అన్ని పెద్ద పదవులు జగన్‌రెడ్డి వర్గానికి కేటాయించుకోని దోపిడీకి కాదేది అనర్హం అన్నట్లు.. రాష్ట్రా న్ని దోచుకున్నారు. పేదలు బడుగులపై పడి ప్రశ్నించిన పేదలు, బీసీల పీకలు కోశారు. శాండ్, ల్యాండ్, వైన్, మైన్, చివరకు పేదలు తినే రేషన్‌తో పాటు కంటికి కనిపించింద ల్లా గుటకాయ స్వాహా చేసి పేదలపై పెను భారాలు మోపారు. జగన్‌రెడ్డి చేసిన నిర్వా కాలు ఒక్కొక్కటి బయటకు వస్తుంటే.. జనం ముక్కున వేలేసుకుని తమకు జరిగిన అన్యా యంపై అవాక్కు అవుతున్నారు. మరోసారి ఇలాంటి నేతలు అధికారం అంటూ వస్తే.. ఎలా బుద్ధి చెప్పాలో అలా చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు.

# ముందుగానే సంక్రాంతి వచ్చింది

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



పెనుకొండ(చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని, పెన్షన్ దారులకు సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలి పారు. స్పౌజ్ పెన్షన్లతో పాటు గత రెండు మూడు నెలల నుంచి పెన్షన్లు తీసుకోని వారికి ప్రస్తుత నెల పెన్షన్‌కలిపి చెల్లిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. పెను కొండ పట్టణంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి పంపిణీ చేశారు. ముందుగా మారుతీనగర్‌లో ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. అనంతరం మండలంలో ఆడదాకులపల్లిలో పింఛన్లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. బుధవారం నూతన సంవత్సరం కావడంతో,ముందుగానే మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీచేయాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. ఇందులోభాగంగా రాష్ట్ర వ్యాప్తం గా 63,77,943మంది పెన్షన్ దారులకు రూ.2,717 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. పెను కొండలో మున్సిపాల్టీలో 2,814 పెన్షన్ దారులకు కోటీ 21 లక్షల 83వేలు అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,402 మంది మహిళలకు స్పౌజ్ పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. వృద్ధాప్యపు పెన్షన్ అందుకుంటూ మృతిచెందిన లబ్ధిదారుల భార్యలకు స్పౌజ్ పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. గత రెండు మూడు నెలలు వివిధ కారణాలతో పెన్షన్లు తీసుకోని 50 వేల మందికి కూడా సీఎం చంద్రబాబు పెన్షన్లు మంజూరు చేశారన్నా. దీంతో పింఛన్ లబ్ధిదారుల్లో ఆనందం నెలకొందని, వాళ్లందరికీ ముందుగానే సంక్రాంతి పండగొచ్చిందని అన్నారు. తమ నాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట నిలబెట్టుకునే వ్యక్తి అని అన్నారు.

### త్వరలో ఇస్కాన్ టెంపుల్ నిర్మాణం

గ్రామాల్లో, పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు సీఎం చంద్రబాబునాయుడు పెద్ద పీట వస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా పెను కొండ మున్సిపాల్టీలో రూ.5కోట్లతో సీసీ రోడ్లు, కాలు వలు నిర్మిస్తున్నామన్నారు. పట్టణంలోని కోనాపురం రోడ్డు,రైల్వేస్టేషన్ రోడ్డు, బీటీఆర్ కాలనీతో సహా పలు ప్రాంతాల్లో త్వరలో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించ బోతున్నామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పెనుకొండలో ఐటీఐ తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. త్వరలో ఇస్కాన్ టెంపుల్ పనులు ప్రారంభించనున్నామన్నారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రారంభమైందని మంత్రిసవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### నూతన సీఎస్ విజయానంద్‌కు ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని శుభాకాంక్షలు

అమరావతి(చైతన్యరథం): ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల మధ్య సత్సంబంధాలు నెలకొనడం ప్రజా స్వామ్య వ్యవస్థ పటిష్టతకు నిదర్శనం. ఇందులో భాగం గా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ నూతన ప్రధాన కార్య దర్శి(సీఎస్)గా నియమితులైన విజయానంద్‌ని విజయ వాడలోనిగుణదల విద్యుత్‌సౌధ కార్యాలయంలో మర్యా దపూర్వకంగా కలిసి ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు,రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీశుభాకాంక్షలు తెలియ జేశారు. ఈసందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడు తూ తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు,రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు బీసీల పట్ల చూపుతున్న చిత్తశుద్ధికి సీఎస్‌గా విజయానంద్ నియామకం నిదర్శ నమని కొనియాడారు. ప్రభుత్వ కార్యక్రమాలను సమర్ధ వంతంగా అమలు చేయడంలో ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. సీఎస్‌గా విజయానంద్ బాధ్యతల స్వీకరణపై హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో వారి సేవలు రాష్ట్రాభివృద్ధికి మరింత తోడ్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



## టీడీపీతోనే బీసీలకు
# సామాజిక న్యాయం

- విజయానంద్‌కు పదవి సముచిత గౌరవం
- జగన్‌రెడ్డి వారిని అన్నివిధాలా అణిచివేశారు
- ఆస్తులు లాక్కుని ప్రాణాలు తీశారు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



మంగళగిరి(చైతన్యరథం): విజయానంద్‌ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమిం చడం బీసీలకు దక్కిన గౌరవమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు బీసీల తరపున కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. విశాఖ టీడీపీ కేంద్ర కార్యాల యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ ప్రారంభం నుండే టీడీపీలో బీసీలకు అన్న ఎన్టీఆర్ పెద్దపీట వేశారన్నారు. యనమల రామకృష్ణుడు, అయ్యన్నపాత్రుడు వంటి నాయకులతో పాటు అనేకమంది బీసీ నేతలకు పదవులు ఇచ్చి గౌరవించారు..దాన్ని కొనసాగిస్తూ నేడు అటు పార్టీలోనూ ఇటు ప్రభుత్వంలో కూడా అనేకమంది బీసీలకు సముచిత స్థానం కల్పించి చంద్రబాబు బీసీలకు ఎనలేని గౌరవం కల్పించారు. సీఎస్‌గా విజయానంద్, డీజీపీగా ద్వారకా తిరుమలరావు, టీటీడీ ఈవోగా శ్యామలరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్‌గా మాజీ ఐఏఎస్ అధికారి కృష్ణయ్యలను నియ మించడం బీసీలు హర్షించే విషయం. రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడిగా బీసీనైన తనను నియ మించడంతో పాటు.. కేంద్రమంత్రిగా యువనాయకుడు కింజరాపు రామ్మోహన్ నాయుడుకు అవకాశం కల్పించడమంటే బీసీలపై చంద్రబాబుకు ఉన్న అపారమైన ప్రేమకు ఇదే నిదర్శనం. గత ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో బీసీలు అణగదొక్కబడ్డారు. రాష్ట్రంలో ఏ కీలక పదవి తీసుకున్నా జగన్‌రెడ్డి సామాజికవర్గానికే ఇచ్చుకుని మిగిలిన వర్గాలు, బీసీలను మోసం చేశారు. రాష్ట్రాన్ని ప్రాంతాల వారీగా విభజించుకుని సామంతులుగా విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి లను నియమించుకుని రాజకీయ పదవులను వారి కబంధ హస్తాల్లో పెట్టుకున్నారు. బీసీలను అణిచివేశారని ధ్వజమెత్తారు. బీసీలకు మేలు చేసే జీవో 176ను రద్దు చేసి బీసీ సామాజికవర్గాన్ని మోసం చేసిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది జగన్‌రెడ్డేనని, దీనివల్ల 16,800 మంది బీసీలు రాజకీయంగా పోటీ చేసే అవకాశం కోల్పోయారని మండిపడ్డారు. అంతేకాకుండా మెడికల్ సీట్లలో బీసీ విద్యార్థులు జగన్ నిర్ణయంతో తీవ్రంగా నష్టపోయారన్నారు. గడిచిన ఐదేళ్లలో బీసీలపై అనేక అరాచకాలు జరిగా యి..దాదాపు 26 మంది బీసీలను హతమార్చారు.. 2,450 మంది బీసీలపై దాడులు చేశారు..అనేకమంది బీసీ నాయకుల ఆస్తులు ధ్వంసం చేశారు..అధికారం ఉందని ఇష్టం వచ్చినట్లు పేదలపై పడి బీసీల అసైన్‌మెంట్ భూములను లాక్కున్నారు. అమర్నాథ్‌గౌడ్, చంద్రయ్య, జాలయ్య లాంటి బీసీ బిడ్డలను వైసీపీ మూకలు దారుణం గా హతమార్చి చేసిన తప్పులను కప్పెట్టే యత్నం చేశారు. గత ఐదేళ్లు జగన్ ఏ విధంగా బీసీలను మోసం చేసింది ప్రజలు గమనించే ఎన్నికల్లో బుద్ధి చెప్పిన విష యం తెలుసుకోవాలన్నారు. నేడు బీసీలకు కూటమి ప్రభుత్వం రక్షణ చట్టం తెచ్చింది. రాజకీయ ప్రాధాన్యత తో పాటు బీసీలకు రక్షణ కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వా నిదని స్పష్టం చేశారు. ప్రజల ఆలోచన విధంగా రాష్ట్రం ఆర్థికంగా స్థిరపడేలా ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. చంద్రబాబు ధనిక ముఖ్యమంత్రి అని కొందరు విమర్శలు చేస్తున్నారు.. ఇతర నేతల్లా దోపిడీ ముఖ్యమంత్రి కారు కదా? ఆయన విజనేఆయనను ఉన్నత స్థానంలో ఉంచింది.. రాష్ట్రాన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టే ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనని ప్రజలంతా గుర్తుంచుకోవాలని తెలిపారు.

## ప్రజల కళ్లలో ఆనందమే ప్రభుత్వ లక్ష్యం

**- మంత్రి డోలా నూతన సంవత్సర శుభాకాంక్షలు**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలకు, కూటమి కార్యకర్తలు, నాయకులు, అధికారులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో సరికొత్త ఆశలు, లక్ష్యాలతో ప్రజలు మరింత సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. 2025లో ఇంటింటా ఆనందాలు, ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలి. రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలు సుస్థిరమైన అభివృద్ధి పథంలో ప్రయాణించేలా కూటమి పాలన ఉంటుంది. ప్రతి ఒక్కరి కళ్లలో ఆనందం చూడాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్ర ప్రజలతో పాటు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నాని మంత్రి డోలా పేర్కొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా 63.75 లక్షల మందికి
# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

- రూ.2,717.31 కోట్లు మేర సొమ్ము అందజేత
- కొత్తగా 5,402 మందికి స్పౌజ్ కేటగిరీ పింఛన్లు మంజూరు
- రాష్ట్రంలో లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి
- త్వరలోనే లబ్ధిదారులకు అప్పగింత
- మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడి



నూజివీడు (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా 63.75 లక్షల మందికి రూ.2,717.31 కోట్ల మేర జనవరి మాసపు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందిస్తున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలం సోమవరం, చాట్రాయి గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి పార్థసారథి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో 2,62,228 మందికి రూ.113.01 కోట్లు మేర జనవరి మాసపు పెన్షన్లు అందిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ భరోసా కింద అందించే సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీలో ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సరళీకృతం చేసిందన్నారు. ఆరేడు నెలకు ఒకసారి కొత్తగా పెన్షన్లు మంజూరు చేసే ధోరణికి స్వస్తి పలికడం జరిగిందన్నారు. ఇప్పటికే పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే వెంటనే మరుసటి నెలలోనే భార్యకు వితంతు పింఛను ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందన్నారు. దీనిని స్పౌజ్ కేటగిరీగా గుర్తిస్తూ పెన్షన్ మంజూరు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నవంబరు 1న శ్రీకాకుళం జిల్లా పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు స్పౌజ్ కేటగిరీ కింద మంజూరైన ఫంక్షన్లు ఈ నెల నుంచి నుంచి పంపిణీ చేస్తున్నామ న్నారు.అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 5,402 మందికి కొత్తగా ఫించన్లు అంది స్తుండగా ఏలూరు జిల్లాలో 212 మందికి స్పౌజ్ కేటగిరీ కింద పెన్షన్లు మంజూరు చేశామన్నారు. వీరికి జనవరి నెల పింఛన్ కింద రూ.4 వేల చొప్పున పంపిణీ చేస్తు న్నామన్నారు.గత 3నెలల వ్యవధిలో వివిధ రకాల కారణాలతో పెన్షన్ తీసుకోకుండా ఉన్న 50 వేల మందికి సైతం బకాయిలతో సహా అందిస్తున్నామన్నారు.

### లక్ష గృహాలకు త్వరలో గృహప్రవేశాలు

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఇప్పటివరకు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, మార్చి నాటికి మరో 50 వేల గృహాల నిర్మాణం పూర్తి చేయాలని కృత నిశ్చయంతో ఉన్నామని మంత్రి పార్థసారథి చెప్పారు. ఇప్పటికే పూర్తయిన లక్ష గృహాలకు త్వరలో గృహ ప్రవేశాలు నిర్వహించి లబ్ధిదారులకు ఇంటి తాళాలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఇళ్ల నిర్మాణా లు పూర్తయిన కాలనీల్లో మౌలిక సదు పాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా
# విజయానంద్ బాధ్యతల స్వీకరణ

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా కె విజయానంద్ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సాయంత్రం వేదపండితుల ఆశీర్వచనాల మధ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ సీఎస్‌గా పని చేసిన నీరబ్ కుమార్ ప్రసాద్ మంగళవారం పదవీ విరమణ చేయగా ఆయన స్థానంలో విజయానంద్ బాధ్యతలు స్వీకరించారు. 1992 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన విజయానంద్‌ను ఏపీ నూతన సీఎస్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ డిసెంబరు 29న ఉత్తర్వులు జారీ చేసింది.

విజయానంద్ 1993లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆదిలాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత 1996 వరకు రంపచోడవరం సబ్ కలెక్టర్‌గా పనిచేశారు. 1996 నుండి గ్రామీణాభివృద్ధి శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేశారు. 1998 నుండి 2007 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రంగారెడ్డి, శ్రీకాకుళం, నల్గొండ జిల్లాలకు జాయింట్ కలెక్టర్‌గా పనిచేశారు. 2007 నుండి 2008 వరకు ప్రణాళిక, కార్యక్రమాల అమలు రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేశారు. 2008 నుండి 2009 ఏపీ ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు. అదే విధంగా 2016 నుండి 2019 వరకు ఏపీ జెన్కో మేనేజింగ్ డైరెక్టర్‌గా, ఏపీ ట్రాన్స్‌కో సీఎండీగా రెండు బాధ్యతలు నిర్వహించారు. 2019



నుండి 2021 వరకు రాష్ట్రంలోని కీలకమైన ఎన్నికల ప్రక్రియలను పర్యవేక్షిస్తూ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ అండ్ ఎక్స్-అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీ గా పనిచేశారు. 2023 నుండి ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ పని చేస్తున్నారు. అంతేగాక ఇదే సమయంలో ఏపీపీసీసీ, ఏపీఎస్పీసీ ఎల్, ఎన్ఆర్ఈడీక్యాప్, ఏపీఎస్ఈసీఎంఎల చైర్మన్‌గా కూడా అదనపు బాధ్యతలను కూడా నిర్వహించారు. 2023-24 సంవత్సరానికి సదరన్ రీజనల్ పవర్ కమిటీ (ఎస్ఆర్‌పీసీ) చైర్‌పర్సన్‌గా కూడా విజయానంద్ పనిచేశారు.ం

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో కూడిన మార్గ దర్శకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024ను రూపొం దించి నోటిఫై చేయడంలో విజయానంద్ కీలకపాత్ర పోషించారు. ఈ విధానం ద్వారా 160 గిగా వాట్లకు పైగా జోడిం చడం ద్వారా రాష్ట్రాన్ని గ్లోబల్ క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చడాన్ని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పునరు త్పాదక శక్తి సామర్థ్యం కలిగిన ఈ ప్రతి ష్ఠాత్మక విధానం సుమారుగా రూ. 10,00,000 కోట్లు పెట్టుబడులను రాబ ట్టడంతోపాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 750,000 ఉద్యోగాలను సృష్టి స్తుంది. సౌర, పవన, హైబ్రిడ్ వనరులు, గ్రీన్ హైడ్రోజన్‌పై దృష్టిసారించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ స్వీయ-ఆర్థిక స్వావలంబన సాధించేందు కు, భారతదేశ పునరుత్పాద క ఇంధన లక్ష్యాల సాధనకు గణనీయం గా దోహదపడుతుంది. విద్యుత్ రంగంలో విజయానంద్ దాదాపు 14 సంవత్సరాలు గా నైపుణ్యంతో కూడిన సేవలు అందిం చారు. ఆయన నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ఇంధన మౌలిక సదుపాయాలు, సామర్థ్యా లను గణనీయంగా పెంచారు. అంతకు ముందు సీఎస్‌గా పదవీ విరమణ చేసిన నీరబ్ కుమార్ ప్రసాద్ కొత్తగా బాధ్యతలు స్వీకరిస్తున్న విజయా నంద్‌కు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియ జేశారు. అదే విధంగా విజయానంద్ కూడా నీరబ్ కుమార్ ప్రసాద్‌కు పుష్ప గుచ్ఛం అందించి పదవీ విరమణ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జీ సాయి ప్రసాద్, ఎంటీ కృష్ణబాబు, టీటీడీ ఇఓ శ్యామలరావు, జీఏడీ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, ముఖ్య కార్యదర్శులు కాంతిలాల్ దండే, జయలక్ష్మి, కుమార్ విశ్వజీత్,పలువురు కార్యదర్శులు, శాఖాధి పతులు, సచివాలయ అధికారులు, ఉద్యో గులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు కొత్త సీఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

### కొత్త ఏడాది మరిన్ని వెలుగులు నింపాలి

– మంత్రి కొల్లు నూతన సంవత్సర శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి కొల్లు రవీంద్ర నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2025 మీ జీవితాల్లో మరిన్ని వెలుగులు నింపాలి. విజన్ -2047 లక్ష్యంతో అభివృద్ధి దిశగా జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రయాణం అడ్డంకులు లేకుండా ముందుకు సాగాలి. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త అనే సీఎం చంద్రబాబు లక్ష్యం సహకారం కావాలి. రాష్ట్ర ప్రజలందరి లక్ష్యసాధనలో 2025 సంవత్సరం చెరగని చిరునామాగా నిలవాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# విద్యారంగానికి చీడపురుగు జగన్‌రెడ్డి

## ఐదేళ్ల పాలనలో అథ:పాతాళానికి విద్యాప్రమాణాలు

“వ్యక్తి అస్తిత్వం మాతృభాష ద్వారా రుజువవుతుంది. మాతృభాషను రక్షించుకుంటేనే వ్యక్తి తన ఉనికిని నిలుపుకుంటాడు. విద్య గ్రామీణుల అవసరాలను తీర్చిదిద్దేలా ఉండా లి..మాతృభాషలోనే బోధించాలి. కొల్లగొట్టుకు తినే సామ్రాజ్యవాదులకు సహాయకారిగా ఉండకూడదు” – మహాత్మాగాంధీ (1937)

భారత రాజ్యాంగం (అధికరణం 350 ఎ), కొఠారీ కమిషన్ (1964–66), విద్యాహక్కు చట్టం (2010) విభాగం 29 (2) ప్రకారం, ప్రాథమిక విద్యను మాతృ భాషలో బోధించడం అవసరం. నూతన జాతీయ విద్యావిధానం (2020) కూడా ఐదవ తరగతి వరకు మాతృభాషలోనే బోధన జరగాలని సూచించింది. యునెస్కో, వరల్డ్ బ్యాంక్, జనరల్ అసెంబ్లీ వంటి అంతర్జాతీయ సంస్థలు కూడా ప్రాథమిక విద్యను మాతృభాషలో నేర్చుకోవడం పిల్లల హక్కు అని నొక్కి వక్కాణించాయి. అయితే జగన్ రెడ్డి పాలనలో విద్యను ఒక వింత మిథ్యగా మార్చేసి నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం 3వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని 19వ స్థానానికి దిగజార్చాడు. ప్రపంచం గుర్తించే మాతృభాష లో విద్య నేర్చుకునే హక్కును హరింపజేస్తూ నిర్బంధ ఇంగ్లీష్ విద్యా విధానాన్ని అమలు చేసి మాతృభాషను హత్య చేసిన కళంకితుడు, ద్రోహి, విద్యావ్యవస్థను సర్వనాశనం చేసిన చరిత్రహీనుడు జగన్‌రెడ్డి.

2017లో టీడీపీ ప్రభుత్వం మున్సిపల్ స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టేం దుకు జీవో 14ను తెచ్చింది. ఇది తెలుగు మాధ్యమంతో పాటు ఆంగ్ల మాధ్యమాన్ని సమానంగా కొనసాగిస్తూ విద్యార్థులకు తమ అభిరుచికి అనుగుణంగా ఇష్టమొచ్చిన మాధ్యమాన్ని ఎంచుకునే స్వేచ్ఛను కల్పించింది. అయితే అప్పట్లో జగన్‌రెడ్డి జీవో 14పై విమర్శలు చేస్తూ స్కూళ్ల సంఖ్య తగ్గించి రేషనలైజేషన్ పేరిట కార్పొరేట్ సంస్థలకు అప్పగించడమే లక్ష్యమని సాక్షి పత్రిక ద్వారా విషప్రచారం చేశాడు. మరి జగన్‌రెడ్డి పాలనలో నిర్బంధ ఇంగ్లీష్ మాధ్యమం ప్రవేశపెట్టడంతో లక్షల మంది విద్యార్థులు విద్య ను వదిలిపెట్టడం వెనుక కుతంత్రం ఏమిటో జగన్‌రెడ్డే చెప్పాలి. నిర్బంధ ఇంగ్లీష్ మాధ్యమం తెచ్చి లక్షల మందికి విద్యను దూరం చేసి విద్యార్థులకు మాతృభాషలో చదు వుకునే స్వేచ్ఛను హరించి తాను ఏదో విద్యారంగానికి ఉద్ధరించినట్లు చెప్పుకు తిరుగుతున్న జగన్‌రెడ్డిని చూస్తుంటే మనిషి రూపంలో ఉన్న గుంటనక్క గుర్తుకు వస్తోందని రాష్ట్ర ప్రజలు అనుకుంటున్నారు.

### వైసీపీ పాలన విద్యార్థుల పాలిట పీడకల

యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎద్యుకేషన్ రిపోర్ట్(అసర్) 2022 నివేదికలో ఆంగ్లంతో పోలిస్తే మాతృభాష తెలుగును చదవడంలో ఏపీ విద్యార్థులు వెనుకబడిపోయారని వెల్లడించింది. ఆ సర్వే ప్రకారం :

| తరగతి | ఇంగ్లీష్ అక్షరాలు చదవలేకపోయిన వారు | తెలుగు అక్షరాలు చదవలేకపోయిన వారు |
|---|---|---|
| 1వ తరగతి | 36.5% | 43.3% |
| 2వ తరగతి | 18.7% | 21% |
| 3వ తరగతి | 11.6% | 12.6% |
| 4వ తరగతి | 5.3% | 6.9% |
| 5వ తరగతి | 3.8% | 3.8% |
| 6వ తరగతి | 3.2% | 4.6% |
| 7వ తరగతి | 1.6% | 4.6% |
| 8వ తరగతి | 1.8% | 2.7% |

19.6 శాతం పాఠశాలల్లో లైబ్రరీలు లేవు..75.9 శాతం పాఠశాలల్లో కంప్యూటర్లు లేవు.. 18.5శాతం పాఠశాలల్లో పీఈటీలు లేరని అసర్ నివేదిక వివరించింది. ఇంగ్లీష్ చదివే 5వ తరగతి విద్యార్థులు 2016లో 47 శాతం ఉంటే 2022కి 42.3 శాతానికి పడిపోయిందంటేనే జగన్‌రెడ్డి తెచ్చిన నిర్బంధ ఇంగ్లీష్ మీడియం రాష్ట్ర విద్యావ్యవస్థను ఎంత దిగజార్చిందో అర్థం చేసుకోవచ్చు. ఉపాధ్యాయులకు సరైన శిక్షణ లేకుండా ఇంగ్లీష్ మీడియం విద్య అమలు సరిగ్గా సాగదని విద్యావేత్తలు మొత్తుకున్నా ఒక నియంతలాగా వ్యవహరించి విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నాడు. ఇంగ్లీష్ భాష అవసరమే కానీ, అమలులో లోపం వల్ల ఇటు తెలుగు, అటు ఇంగ్లీష్ రెండింటిపైనా అవగాహన లేకపోవటం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారన్నది వాస్తవం.

జగన్‌రెడ్డి నిర్బంధ ఇంగ్లీష్ విధానంతో బోధన అర్థం కాక తల్లిదండ్రులు అప్పులు చేసి ప్రైవేటుగా ట్యూషన్లకు పంపే విద్యార్థుల వివరాలు

| | |
|---|---|
| 1వ తరగతి | 15.7% |
| 2వ తరగతి | 17.6% |
| 3వ తరగతి | 15.7% |
| 4వ తరగతి | 17.3% |
| 5వ తరగతి | 18.2% |
| 6వ తరగతి | 14.9% |
| 7వ తరగతి | 16.9% |
| 8వ తరగతి | 15.1% |

**పదవ తరగతి ఫలితాలు**

| సంవత్సరం | ఫలితాలు | ఎవరి పాలన |
|---|---|---|
| 2023 | 72.26% | జగన్‌రెడ్డి |
| 2022 | 64.02% | 2020–2021 |
| 2021 | 100% | కరోనా సమయం |
| 2020 | 100% | |
| 2019 | 94.88% | |
| 2018 | 94.48% | చంద్రబాబు |
| 2017 | 91.92% | పాలన |
| 2016 | 93.26% | |

### విద్యారంగ పతనానికి జగన్‌రెడ్డి కారణం కాదా?

విద్యార్థుల భవితకు ఉపయోగపడేలా నాటి టీడీపీ ప్రభుత్వం తెచ్చిన బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని జగన్‌రెడ్డి రద్దు చేశాడు. మధ్యాహ్నం భోజన పథకం ఇంటర్ విద్యార్థులకు ఎత్తి వేశాడు. బాలికలకు సైకిళ్ల పంపిణీ ఆపేశాడు. డిజిటల్ వర్చువల్ క్లాస్ రూములు, ఫైబర్ గ్రిడ్, మున్సిపల్ పాఠశాలల్లో వర్చువల్ క్లాస్‌రూంలు లేకుండా చేశాడు. ప్రాథమిక, మాధ్యమిక, మోడల్ ప్రైమరీ పాఠశాలను నిర్లక్ష్యం చేసి ఈరోజు అసత్యాలు వండి వరుస్తున్నాడు. నిర్బంధ ఇంగ్లీష్ మీడియం విధానాన్ని అమలు చేసి రాష్ట్రంలోని విద్యార్థులను తన లాగా అటు తెలుగు రాకుండా, ఇటు ఇంగ్లీష్ రాకుండా తయారు చేసిందే కాకుండా తాను విద్యారంగంలో తెచ్చిన తుగ్లక్ విధానాలు ప్రపంచం మొత్తం మెచ్చుకుంటున్నాయంటూ నిర్లజ్జగా ప్రకటించడం చూస్తుంటే ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. “నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు” అన్నట్టుగా జగన్‌రెడ్డి తీరు ఉందని రాష్ట్ర ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అసాక్షిలో అసత్య ప్రచారాలు మానుకోకపోతే త్వరలోనే రాష్ట్రం నుంచి ప్రజలు తరిమే రోజులు వస్తాయి జగన్‌రెడ్డి తెలుసుకుంటే మంచిది.

**- స్వరూప, అనలిస్ట్**

# మనసు నిండుగా.. ప్రేమ పండగా!

- పెన్షన్ల పంపిణీలో సరికొత్త ఒరవడి
- ఆల్‌టైమ్ రికార్డు ఆవిష్కరణ
- సాంకేతిక పాలనా సారథి సీఎం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం
- టెక్నాలజీ సాయంతో పింఛన్ పంపిణీ పర్యవేక్షణ
- లబ్ధిదారుల ఇళ్లకు జియో ట్యాగింగ్
- ఇంటింటికీ పంపిణీ తీరు పరిశీలన

అమరావతి (చైతన్యరథం): పింఛన్... పింఛన్‌దారులు.. ఈ పేర్లు చెబితే కష్టాలు, కన్నీళ్లు, జాలి, దయ, కరుణ, సానుభూతి ఇవన్నీ పక్కన పెట్టి ఒక్క మాటలో చెప్పాలంటే బిచ్చమెత్తుకునే వారిని చూసినంత చిన్న చూపు. అలాంటి పరిస్థితిపై సాంకేతిక పాలనా సారథి సీఎం చంద్రబాబు దృష్టి పడింది. ఆయన మనసు పెట్టారు. సరికొత్త చరిత్ర ఆవిష్కృతమయ్యింది. ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది. గత ఏడాది చివరి రోజు ఏపీలో సామాజిక పెన్షన్ విప్లవం వచ్చింది. పింఛన్ అంటే భరోసా. పింఛన్‌దారులంటే సామాజిక సాధికార పౌరులు. ఎక్కడో అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో ఆ హోదా ఉంది. అక్కడ సీనియర్ సిటిజెన్లంటే గౌరవం. అందుకే అక్కడి పౌరసత్వం గురించి ప్రవాసులంతా తపన పడతారు. దశాబ్దాల తరబడి ఎదురు చూస్తారు. సీఎం చంద్రబాబు పుణ్యమాని ఇపుడా భరోసా ఏపీ ప్రజలకు వచ్చేసింది. ఏ విషయంలోనైనా దూరదృష్టి ఉండాలంటారు పెద్దలు. దానికి చిరునామా ఏపీ సీఎం చంద్రబాబేనని మరోసారి రుజువయ్యింది. ఇక్కడో వాస్తవాన్ని గుర్తు చేసుకోవాలి. 2014–19 మధ్య చంద్రబాబు హయాంలో ఇలాంటి అద్భుతమే జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో కిడ్నీ వ్యాధి మహమ్మారి..ఎయిడ్స్, కేన్సర్ వంటి వ్యాధులకన్నా భయంకరంగా తయారయింది. కిడ్నీ వ్యాధి వచ్చిందంటే ఆ అభాగ్యుల పరిస్థితి నరకప్రాయమే. చాలీ చాలని ఆదాయం ఉన్న డయాలసిస్ పేషెంట్ల పరిస్థితి మరీ దారుణం. అలాంటి వారి పాలిట దేవుడయ్యాడు అప్పుడు కూడా సీఎంగా ఉన్న చంద్రబాబు. డయాలసిస్ పేషెంట్లకు ఎన్టీఆర్ వైద్యసేవలో ఉచితంగా వైద్యంతోపాటు పది వేల రూపాయల పెన్షన్ అందించి ఆదుకున్న ఆపద్బాంధవుడు చంద్రబాబే. బతికినంత కాలం భరోసాతో బతికే తెరువు చూపించిన సీఎం చంద్రబాబు.. ఇప్పుడు సామాజిక పింఛన్లపై దృష్టి పెట్టడం ఏపీలో నవశకానికి నాందిగానే చెప్పవచ్చు.

### పకడ్బందీగా పెన్షన్ల పంపిణీ

ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అన్ని చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. మంగళవారం 12 గంటల సమయానికి 91 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తయ్యింది. సచివాలయ ఉద్యోగులు గంటల వ్యవధిలోనే అంకితభావంతో పెద్ద మొత్తంలో పింఛన్ల పంపిణీ చేశారు. ఏదైనా నెలలో 1వ తేదీ సెలవు వస్తే ముందురోజే పింఛన్ల పంపిణీ జరిగింది. కొత్త సంవత్సరం నేపథ్యంలో జనవరి 1వ తేదీన ఇవ్వాల్సిన పింఛన్లను ఒక రోజు ముందుగానే డిసెంబర్ 31వ తేదీనే అందించారు. జనవరి నెలకు సంబంధించి 63,77,943 మందికి పింఛన్ల పంపిణీ కోసం రూ.2717 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం ఒక్క పూటలోనే అత్యధిక శాతం మందికి పింఛను అందించేందుకు ప్రయత్నం చేసింది. ఈ నెలతో కలిపి ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వం రూ. 20 వేల కోట్లకు పైగా పింఛన్ల కోసం ఖర్చు చేసింది. కుటుంబంలో పింఛను తీసుకునే భర్త చనిపోతే ఆ పింఛను మొత్తాన్ని అతని భార్యకు వితంతువు కేటగిరీ కింద వెంటనే ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టింది. కొత్తగా ఈనెల 5,402 మందికి వితంతు పింఛన్లు మంజూరు చేశారు. అంతేకాదు 3 నెలలుగా పింఛన్ తీసుకోలేక పోయిన 50 వేల మందికి కూడా రెండు, మూడు నెలల పింఛన్ మొత్తాన్ని కలిపి ఈ నెలలో ఒకేసారి అందించే ఏర్పాట్లు చేశారు.

### సాంకేతిక పర్యవేక్షణలో ఇంటి వద్దనే పింఛను పంపిణీ

ఇంటి వద్దనే పింఛన్లు అందించాలనే నిర్ణయాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. సచివాలయ ఉద్యోగులు ఇంటి వద్దనే పింఛన్లు అందజేశారు. కొన్ని చోట్ల ఇంటి వద్ద అందడం లేదనే ఫిర్యాదులు రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు అధికారులు సాంకేతికత ద్వారా దీనిపై పర్యవేక్షణ చేపట్టారు. రాష్ట్రంలో ఉన్న 63,34,732 మంది పింఛను లబ్ధిదారుల ఇళ్లను జియో ట్యాగ్ చేశారు. దీని ద్వారా పింఛన్ల పంపిణీ వారి ఇళ్ల వద్ద జరుగుతుందా లేదా అనేది రియల్ టైమ్‌లో కనిపిస్తుంది. జియో కో ఆర్డినేట్స్ అనాలసిస్ ద్వారా ఏ జిల్లాలో, ఏ ప్రాంతం, ఏ గ్రామంలో ఎంత వరకు ఇళ్ల వద్ద పంపిణీ జరుగుతుందనేది కూడా తెలుసుకుంటున్నారు. ఇంటి నుంచి 300 మీటర్ల లోపు ఎంత మందికి పింఛన్లు ఇచ్చారు....300 మీటర్ల కంటే దూరంలో ఎంతమందికి పింఛన్లు ఇచ్చారు అనేది కూడా రియల్ టైమ్‌లో తెలుస్తోంది. దీన్ని విశ్లేషించి అధికారులు సేవలు మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. 31 తేదీన జరిగిన పింఛన్ల పంపిణీలో మధ్యాహ్నం 12 గంటల వరకు మొత్తం 91 శాతం పెన్షన్లు పంపిణీ చేయగా, అందులో 93 శాతం మందికి ఇంటి నుంచి 300 మీటర్ల లోపే పింఛన్లు అందించారు. అంటే అత్యధిక శాతం మందికి ఇంటి వద్దనే పెన్షన్ అందజేశారు. మిగిలిన కొద్ది శాతం మందికి ఇంటి నుంచి 300 మీటర్ల దూరంలో పింఛన్ల పంపిణీ జరిగినట్లు నివేదిక వెల్లడించాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా వంటి కొన్ని ఏజెన్సీ ప్రాంతాల్లో సిగ్నల్స్ సమస్య కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. మొత్తంగా చూసుకుంటే ఇంటివద్దే పింఛన్లు అనే లక్ష్యం క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు అయ్యిందని అధికారులు చెప్పారు. లబ్ధిదారుల సంతృప్తే ముఖ్యం అని ముఖ్యమంత్రి చంద్రబాబు పదే పదే చెప్పడంతో అధికార యంత్రాంగం ఆ దిశగా గట్టి కృషి చేసింది. ప్రజల సంతృప్తి తెలుసుకునేందుకు సీఎం సూచనల మేరకు సాంకేతికతను వినియోగిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. మరోవైపు డాష్ బోర్డు ద్వారా సీఎం స్వయంగా పర్యవేక్షించడం విశేషం. పింఛన్ల పంపిణీతో పాటు....ఇళ్ల వద్దే పంపిణీ జరిగే విధానాన్ని స్వయంగా పరిశీలించడం ఆయన చిత్తశుద్ధికి పరాకాష్టగా చెప్పుకోవచ్చు. సిగ్నల్ సమస్య ఉన్న చోట మినహా... మిగిలిన అన్ని చోట్లా ఇళ్ల వద్దకే వెళ్లి పింఛను అందజేయాలనే ఆలోచనను పక్కాగా అమలు చేసేందుకు ప్రభుత్వం చేసిన ప్రయత్నంపై లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. లబ్ధిదారుల సంతృప్తి తెలుసుకున్న సంతోషంలో సీఎం చంద్రబాబు కొత్త సంవత్సరంలో మరిన్ని అద్భుతాలు ఆవిష్కరించే ఆలోచనలో నిమగ్నమవుతారనడంలో అతిశయోక్తి ఎంతమాత్రం లేదు.

# నవశకానికి నవ్యాంధ్ర పరుగు!

రాష్ట్రంలో ఐటీ- ఎలక్ట్రానిక్స్ రంగాలకు మహర్దశ పట్టనున్నది. ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ రంగాలలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ధృఢమైన కార్యాచరణతో ఐటీరంగం అభివృద్ధికి ఐటీ మంత్రిగా నారా లోకేష్ విశేష కృషి చేస్తున్నారు. శాస్త్ర సాంకేతికాంధ్రని దేశానికి దిక్సూచి చెయ్యాలన్న చంద్రబాబు స్వప్నాన్ని సాకారం చెయ్యడానికి శ్రమిస్తున్నారు. ఐటీ రంగాన్ని విస్తృతపర్చి యువతకి పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధికి పునాదులు వేస్తున్నారు. యువతకు రానున్న ఐదేళ్లల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పనే దిశగా ఉపాధి కల్పన సబ్‌కమిటీ ఛైర్మన్‌గా విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారు. రాష్ట్రానికి తరలివస్తున్న పరిశ్రమల అవసరాలను గుర్తించి అందుకు తగ్గట్టుగా యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు దేశంలోనే తొలిసారిగా స్కిల్‌సెన్సస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతకు స్వయం ఉపాధి ఆధారిత నైపుణ్య కార్యక్రమాలు అమలుచేసి తద్వారా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఇటీవల సెంచూరియన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీనిద్వారా దుస్తుల తయారీ, ఆటో విడిభాగాలు, డ్రాగన్ ఫ్రూట్‌సాగు, స్మార్ట్ వ్యవసాయం, డ్రోన్ టెక్నాలజీవంటి రంగాల్లో ఎంటర్‌ప్రైజ్ క్లస్టర్‌లను ఏర్పాటుచేసి ఆయా రంగాల్లో వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. అగ్రిటెక్ ఏఐ అనుసంధానంతో రాష్ట్ర సాగురంగంలో విప్లవాత్మక మార్పులుతెచ్చి ఉత్పాదకతను పెంచే విధానాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. అంతర్జాతీయంగా డిమాండ్‌వున్న కోర్సుల్లో యువతకు సీడాప్ ద్వారా నైపుణ్య శిక్షణ ఇప్పించి, విదేశాల్లో సైతం ఉద్యోగాలు కల్పించేలా ఇటీవల 2 కామ్స్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు.

విద్యతోపాటు యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపడుతున్నారు. ఐటీ రంగం అభివృద్ధికి తండ్రికి మించిన తనయుడిగా కృషి చేస్తున్నారు లోకేష్. సమస్యల పరిష్కారానికి మార్గం వెతకాలి.. ఆ మార్గం ప్రజలకు తెలపాలి.. ఆ మార్గంలో తను నడవాలి,, జనాన్ని ఆ మార్గంలో నడిపించాలి. వారే నిజమైన నాయకుడు అన్నారు అమెరికా రాజకీయ విశ్లేషకుడు జాన్ సి మాక్స్‌వెల్. నారా లోకేష్ చేస్తున్నదదే. ప్రగతిశీల ఆలోచనలతో ఆరు నెలలుగా రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలను ప్రోత్సహిస్తూ నవశకానికి నవ్యాంధ్రను పరుగు తీయిస్తున్నారు నారా లోకేశ్. రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా మార్చేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అమరావతిని ఏఐ క్యాపిటల్‌గా తీర్చి దిద్దేందుకు అంతర్జాతీయంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా డీప్‌టెక్‌ను అభివృద్ధి చేసి తద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఇన్నొవేషన్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఫిజిక్స్ వాలాతో ఎంఓయు కుదుర్చుకున్నారు. ఆయన కృషి ఫలితంగా గూగుల్ క్లౌడ్, టీసీఎస్ వంటి దిగ్గజ కంపెనీలు రాష్ట్రంలో యూనిట్లను స్థాపించేందుకు ముందుకు వచ్చాయి. ఇప్పటికే ఐదువేలమందికి ఉపాధి కల్పిస్తున్న హెచ్‌సీఎల్ మరో 15వేల ఉద్యోగాలు కల్పించేలా సంస్థను విస్తరించడానికి ముందుకు వచ్చింది.

లోకేశ్‌తో చర్చల అనంతరం ఫాక్స్‌కాన్ సిటీ ఏర్పాటుకు ఆ సంస్థ ప్రణాళికలు రూపొందిస్తోంది. పెట్టుబడుల సాధనే లక్ష్యంగా అక్టోబర్‌లో వారంపాటు అమెరికాలో పర్యటించారు లోకేష్. సిలికాన్ వ్యాలీ, సీటెల్, న్యూయార్క్ సహా ప్రధాన నగరాల్లో రోడ్‌షోలు నిర్వహించారు. ఏపీలో పెట్టుబడి అవకాశాలపై ప్రపంచస్థాయి టెక్నాలజీ సంస్థల సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో చర్చలు జరిపారు. టెస్లా, గూగుల్, యాపిల్, అడోబ్, మైక్రోసాఫ్ట్, ఫాల్కాన్ ఎక్స్, సేల్స్ ఫోర్స్, జడ్‌స్కాలర్ వంటి 100 ప్రముఖ కంపెనీల ప్రతినిధులను కలిసి రాష్ట్రంలో ఆయా సంస్థల ఏర్పాటుకుగల అనుకూలతలను వివరించారు లోకేష్. ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ హబ్‌గా మార్చి, విశాఖపట్నాన్ని కేంద్రంగా నిలపాలని నిర్ణయించారు. వినూత్న ఆలోచనలతో ఆవిష్కరణలు చేసే ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను ప్రోత్సహించడంతోపాటు వారికి అవసరమైన సహకారం అందించనున్నారు. దృఢమైన కార్యాచరణతో ఏపీలో ఐటీ రంగాన్ని జగజ్జేయమానంగా వెలిగించడానికి విద్య, ఐటీ మంత్రిగా నారా లోకేష్ భగీరథ యత్నం చేస్తున్నారని చెప్పాలి.

ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఐదేళ్లలో ఐదు లక్షలు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేశారు. పెట్టుబడిదారుల స్నేహపూర్వక విధానాలతో నూతన ఐటీ, ఎలక్ట్రానిక్స్ పాలసీలను ప్రకటించారు. అత్యుత్తమ ప్రోత్సాహకాలతో 2024-29లో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ తయారీ విధానం, ఆంధ్రప్రదేశ్ సెమీ కండక్టర్ డిస్ప్లే ఫ్యాబ్ పాలసీ, ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ పాలసీ, ఆంధ్రప్రదేశ్ డేటా సెంటర్ పాలసీలను ప్రకటించారు. సియం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా సింపుల్ గవర్నమెంట్ ఎఫెక్టివ్ గవర్నెన్స్ కోసం విధానాల రూపకల్పన చేశారు. ఢిల్లీలో పారిశ్రామిక పెట్టుబడిదారులతో సమావేశాలను ఏర్పాటు చేసి రాష్ట్రంలో అమలుచేస్తున్న ప్రోత్సహకాలతో కూడిన సులభతర విధానాలను వివరించారు. కేవలం ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలపైనే గాకుండా ఇతర భారీ పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించేందుకు లోకేష్ చేస్తున్న ప్రయత్నాలు విజయవంతమవుతున్నాయి. రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో 40 వేల కోట్ల పెట్టుబడులకు టాటా గ్రూప్ సిద్ధమైంది. రాష్ట్రంలో 65 వేల కోట్లతో 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ యూనిట్ల స్థాపనకు రిలయన్స్ ఎనర్జీ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. ఆదిత్య మిట్టల్‌తో మంత్రి లోకేశ్ జరిపిన వీడియోకాల్ చర్చలు ఫలించాయి. రెండు దశలుగా రాబోయే పదేళ్లలో రాష్ట్రంలో రూ.1,40,000 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ జాయింట్ వెంచర్ ముందుకు వచ్చింది. జనవరి 8న రాష్ట్రంలో పర్యటించి ప్రధాని నరేంద్ర మోదీ అనకాపల్లి వద్ద ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేయనున్నారు. ముంబైలో లోకేష్ జరిపిన చర్చలతో వేదాంత అనుబంధ సంస్థ అయిన సెరెంటికీ గోల్డ్ రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసింది. రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో రూ.60 వేల కోట్లతో 10వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులను స్థాపించేందుకు ఆ సంస్థ రంగం సిద్ధం చేసుకుంటోంది. ఐదేళ్ల తర్వాత విశాఖలో తొలిసారిగా ఏపీ ఐటీ అసోసియేషన్ ప్రతినిధులతో ముఖాముఖి సమావేశమైన లోకేశ్ ఐటీరంగ సమస్యలను తెలుసుకుని, సత్వర పరిష్కారానికి ఆదేశాలు జారీచేశారు. రాష్ట్రానికి కొత్తగా వచ్చే ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలకు సులభంగా అనుమతులు, ప్రోత్సహకాలు ఇచ్చేందుకు ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డును పునరుద్ధరించారు. రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల్లో సైతం కమ్యూనికేషన్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చేందుకు ఐటీ మంత్రి నారా లోకేష్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు.

దేశవ్యాప్తంగా పారిశ్రామిక ప్రోత్సాహానికి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తుండగా, రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ప్రకటించిన నేపథ్యంలో ఆ దిశగా పెట్టుబడులు బారులు తీరుతున్నాయి. రాష్ట్రంలో పారిశ్రామిక, ఇంధన రంగాల్లో రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వాటిద్వారా 2,63,411 మందికి ఉపాధిలభించనున్నది. దీనికిరాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్‌ఐపీబీ) సమావేశం ఆమోదముద్ర వేసింది. దేశంలో ఏ రాష్ట్రానికీ లేనివిధంగా మనకు 10 ఓడరేవులు, 10 విమానాశ్రయాలు, మెరుగైన రోడ్డు రవాణా, లాజిస్టిక్స్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.

దేశంలోని పశ్చిమ తీరంకంటే తూర్పు తీరప్రాంతం రోడ్డు, రైలు, విమానయాన మార్గాలతో మెరుగైన రీతిలో అనుసంధానమై ఉంది. ఇవన్నీ పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చేవారికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ముఖ్యంగా గ్రీన్‌ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఆక్వా, ఆహారశుద్ధివంటి రంగాల్లో ఎక్కువ పరిశ్రమలు నెలకొల్పేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. దేశంలో టాప్-5 రాష్ట్రాలతో పోటీపడే విధంగా, గతంలో ఉన్న ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను తిరిగి తీసుకురావాలని నిర్ణయించారు.

**- నీరుకొండ ప్రసాద్**

---

### టీడీపీ సభ్యత్వ నమోదులో

## సరికొత్త రికార్డులు

**- ప్రతిరోజూ సగటున లక్షన్నర మంది సభ్యత్వ స్వీకరణ**

**- కేడర్ విన్నపం మేరకు గడువు మరో 15రోజులు పొడిగింపు**

అమరావతి (చైతన్యరథం): సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ సరికొత్త రికార్డుల దిశగా దూసుకుపోతోంది. ఇప్పటివరకు దాదాపు 94 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. 2024, అక్టోబర్ 26వ తేదీన పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

గత 63 రోజుల్లో ప్రతిరోజూ సగటున లక్షన్నర మంది సభ్యత్వం తీసుకున్నారు. వాస్తవానికి మంగళవారం (31.12.2024)తో సభ్యత్వ నమోదు గడువు ముగిసినప్పటికీ సంక్రాంతి పండుగ వరకు పొడిగించాల్సిందిగా అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ కు వినతులు అందాయి. పార్టీ కేడర్ తో పాటు ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనతో మరో 15రోజుల పాటు సభ్యత్వ నమోదు గడువు పెంచాలని అధిష్టానం నిర్ణయించింది.

గతానికి భిన్నంగా ఈసారి పూర్తిగా డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేతృత్వంలో దేశంలో మరెక్కడా లేనివిధంగా గత అయిదేళ్ళలో కార్యకర్తల సంక్షేమం కోసం రూ.138 కోట్లు ఖర్చు చేశారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ రూ. 5లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నారు. సభ్యత్వ నమోదులో నెల్లూరు సిటీ మొదటి స్థానంలో నిలిచింది. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం...

1). నెల్లూరు సిటీ - 1,46,966
2). పాలకొల్లు - 1,44,992
3). ఆత్మకూరు - 1,34,584
4). రాజంపేట - 1,29,783
5). కుప్పం - 1,28,496
6). ఉండి - 1,14,443
7). గురజాల - 1,08,839
8). వినుకొండ - 1,05,158
9). మంగళగిరి - 1,04,122
10). కళ్యాణ దుర్గం - 1,00,325

సభ్యత్వాలతో ముందు వరసలో ఉన్నాయి.

---



### సీఎం చంద్రబాబును కలిసేందుకు

## బొకేలు, పూలదండలు, స్వీట్లతో రావొద్దు

**- ఎమ్మెల్సీ అశోక్‌బాబు వినతి**

అమరావతి (చైతన్యరథం): నూతన సంవత్సర సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని కలవటానికి పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చేవారెవరూ బొకేలు, పూలదండలు, కేక్‌లు, స్వీట్ బాక్సులు తీసుకొని రావద్దని పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి, ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు విజ్ఞప్తి చేశారు. ఒక వేళ తీసుకొచ్చినా వాటిని పార్టీ కేంద్ర కార్యాలయంలోకి అనుమతించబోరని స్పష్టం చేశారు. వాటికి అయ్యే ఖర్చుతో చెట్లు నాటటం, పేదలకు భోజన సదుపాయం కల్పించటం, విద్యార్థులకు పెన్నులు, తదితర బహుమతులివ్వటం వంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని అశోక్‌బాబు కోరారు.

---

### రేషన్ బియ్యం మాయం వ్యవహారంలో..

## పేర్ని నానిపై కేసు నమోదు

**- ఈ కేసులో నలుగురు నిందితులకు రిమాండ్**

మచిలీపట్నం (చైతన్యరథం): రేషన్ బియ్యం మాయం వ్యవహారంలో వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని పై కేసు నమోదైంది. ఈ కేసులో పేర్ని నానిని ఏ6గా చేరుస్తూ మచిలీపట్నం తాలూకా పీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. పేర్ని నాని ఆదేశాల మేరకే లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి.

కేసు నమోదైన నేపథ్యంలో ఆయన పరారీలో ఉన్నారు. త్వరలోనే పోలీసులు అరెస్ట్ చేసే అవకాశముంది. మరోవైపు రేషన్ బియ్యం మాయం కేసులో ఇప్పటికే నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారికి మచిలీపట్నంలోని స్పెషల్ మొబైల్ జడ్జి 12 రోజుల రిమాండ్ విధించారు. దీంతో నిందితులను మచిలీపట్నం సబ్జైలుకు తరలించారు. ఈ కేసులో పేర్ని నాని సతీమణి జయసుధను ఏ1గా పోలీసులు పేర్కొన్నారు. ఆమెకు న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఇప్పటికే అరెస్టయిన నలుగురు నిందితుల్లో గోదాము మేనేజర్ మానస్ తేజ, పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, రైస్ మిల్లు యజమాని బొర్రా ఆంజనేయులు, లారీ డ్రైవర్ బోట్ల మంగరాజు ఉన్నారు.

వైసీపీ హయాంలో జయసుధ పేరిట గోదామును పేర్ని నాని నిర్మించారు. దాన్ని పౌరసరఫరాల శాఖకు అద్దెకు ఇచ్చారు. ఇటీవల ఆ గిడ్డంగిని అధికారులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో బియ్యం నిల్వల్లో వ్యత్యాసాన్ని గుర్తించారు. పెద్ద ఎత్తున పీడీఎస్ బియ్యం మాయమైనట్లు తేల్చారు.

గోదాము మేనేజర్ మానస్ తేజ, పౌరసరఫరాల అధికారి కోటిరెడ్డి, మిగిలిన ఇద్దరి బ్యాంకు ఖాతాల లావాదేవీల్లో సుమారు రూ.25 లక్షల నుంచి రూ.30లక్షల మేర లావాదేవీలు జరిగాయని పోలీసులు గుర్తించినట్లు సమాచారం. వీటి ఆధారంగానే మిగిలిన నిందితులను గుర్తించినట్లు తెలుస్తోంది.

మరోవైపు పేర్ని నాని కుటుంబంలోని పలువురి ఖాతాలకు కూడా మానస్ తేజ ఖాతా నుంచి డబ్బు (రూ. లక్షల్లో) లావాదేవీలు జరిగాయని ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.

# వైసీపీ నేతల బరితెగింపు

- టీడీపీ నాయకులపై విచక్షణారహితంగా దాడి
- తీవ్రంగా గాయపడిన తెలుగుయువత నేత సేనాపతి మణికంఠ
- దాడి ఘటనలో మణికంఠ సోదరుడుకి సైతం త్రీవ గాయాలు
- ఇరువురి పరిస్థితి విషమం... పోలీసులకు ఫిర్యాదు



అనకాపల్లి (చైతన్యరథం): బుచ్చెయ్యపేట మండలం దిబ్బిడిలో వైసీపీ నేతలు బరితెగించారు. సోమవారం సాయంత్రం టీడీపీ నాయకులపై కర్రలతో దాడికి తెగబడ్డారు. తెలుగుయువత మండల అధ్యక్షుడు సేనాపతి మణికంఠ, అతని సోదరుడు శ్రీనివాసరావులపై వైస్ ఎంపీపీ గొంపా చినబాబు, అతని కుమారులు, సోదరుడి కుమారులు దారి కాచి కర్రలతో దాడి చేశారు. దీంతో మణికంఠ, శ్రీనివాసరావులకు తీవ్రంగా గాయాలయ్యాయి. దిబ్బిడి గ్రామానికి చెందిన తెలుగు యువత మండల అధ్యక్షుడు సేనాపతి మణికంఠను, అదే గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు, వైస్ ఎంపీపీ గొంపా చినబాబు కుమారులు కొద్దిరోజులుగా సూటిపోటి మాటలతో రెచ్చగొడుతున్నారు. సోమవారం మణికంఠ, అతని సోదరుడు శ్రీనివాసరావు వద్దాదిలో ఉండగా, వారిని ఉద్దేశించి వైస్ ఎంపీపీ కుమారులు హేళనగా మాట్లాడుతూ, అసభ్యకరంగా ప్రవర్తించారు. మణికంఠ వారిని నిలదీయగా, అక్కడ ఉన్న కొందరు గొడవ పెరగకుండా సర్దుబాటు చేశారు. అనంతరం మణికంఠ, అతని సోదరుడు బైక్‌పై దిబ్బిడి బయలుదేరారు. వెంటనే వైస్ ఎంపీపీ కుమారులు కూడా బయలుదేరి, టీడీపీ వారికంటే ముందుగానే గ్రామ శివారుకు చేరుకున్నారు.

అప్పటికే తమ వర్గీయులకు సమాచారం అందించడంతో వైస్ ఎంపీపీ చినబాబుతోపాటు అతని సోదరుడి కుమారులు అక్కడకు వచ్చారు. కొద్దిసేపటి తరువాత బైక్‌పై వస్తున్న మణికంఠ, అతని సోదరుడిని అడ్డగించి కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. మణికంఠ తలకు తీవ్రగాయాలు కాగా, శ్రీనివాసరావు పళ్లు విరిగిపోయాయి. ఇరువురినీ స్థానికులు అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. పార్టీ నాయకులపై వైసీపీ నేతలు దాడి చేసినట్టు తెలియడంతో టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. దాడికి పాల్పడిన వైసీపీ నేతలపై బుచ్చెయ్యపేట పోలీసులకు టీడీపీ నాయకులు ఫిర్యాదు చేశారు.

# సంక్షేమాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

- జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



అరకు (చైతన్యరథం): సంక్షేమాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ వ్యాఖ్యానించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం కాశీపట్నం, కొత్తూరు పంచాయతీలో మంగళవారం మాజీమంత్రి, రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా వృద్ధులకు, వితంతులకు పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... నాడు ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వృద్ధులు, వికలాంగుల అభ్యున్నతి కోసం పెన్షన్లు ఇచ్చారని, నాడు రూ.20తో మొదలైన పెన్షన్ పంపిణీ నేడు రూ.4 వేలకు చేరిందంటే దానికి కారణం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడేనన్నారు. వైసీపీ పాలనలో రూ.1000 పెన్షన్ పెంచేందుకు జగన్‌కు ఐదేళ్ల పడితే చంద్రబాబు మాత్రం ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే రూ.3వేలుగా ఉన్న పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచారని, ఏప్రిల్, మే, జూన్ నెలల బకాయిలను కలుపుకుని జూలై నెలలో రూ.7వేలు అందజేశారని తెలిపారు. వికలాంగులకు రూ.6,000, ఒంటరి మహిళలకు రూ.4,000, పెరాల్సిస్ వ్యాధి వారికి రూ.15,000 ఇలా లక్షలాది మందికి పెన్షన్లు పంపిణీ చేయడం ఒక చరిత్ర అని శ్రావణ్‌కుమార్ వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో అభివృద్ధి, సంక్షేమం గాలికి వదిలేసి పరిపాలన చేశారని, భవిష్యత్తులో ప్రతి కుటుంబం ఆర్థిక అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు. కొత్త ఏడాదిలో అందరికి మంచి జరగాలని కోరుకుంటున్నాని కిడారి శ్రావణ్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో కుమార్ సచివాలయ సిబ్బంది మండల అధ్యక్షుడు బుజ్జిబాబు ప్రధాన కార్యదర్శి ఆనందరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు గోగులు నిర్మల, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు లక్ష్మణరావు, సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలి



విజయనగరం (చైతన్యరథం): ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆనందంగా సంతోషంగా ఉండాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తూ పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజలో అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని ఎన్డీఏ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసుకుని విజయవంతంగా అమలు చేస్తుందని అన్నారు. ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఇంటింటికి అందిస్తున్నారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ పాలవలస యశస్విని, డీఆర్డీఏ పీడి కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత**

అంకితభావంతో సేవ చేసే నాయకులు, కార్యకర్తలను టీడీపీ ఆదుకుంటుందని కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు అశోక్ గజపతిరాజు చెప్పారు. విజయనగరంలోని తన బంగ్లాలో అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యక్తికి ముఖ్యమంత్రి సహాయనిధి విడుదల చేసి రూ.5లక్షల చెక్కును మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా అందించారు. ఇందులో ఎమ్మెల్యేలు కోళ్ల లలిత కుమారి, పూసపాటి అదితి గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు. విజయనగరం జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీ, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లతో మంగళవారం సాయంత్రం విజయనగరం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పోలిట్ బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతిరాజు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఎమ్మెల్యేలు కోళ్ల లలితకుమారి, బేబీనాయన, మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, పార్టీ ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి. రాజులు పాల్గొన్నారు.

# ఫ్లైఓవర్ నిర్వాసితులకు ఇళ్ల స్థలాలివ్వండి : గౌతు శిరీష



పలాస (చైతన్యరథం): కాశీబుగ్గ ఎల్‌సీ గేటు ఫ్లైఓవర్ నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశించారు. సూదికొండ కాలనీలో ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి నిర్వాసితుడికి ఇంటి స్థలం మంజూరు చేయాలని, బ్రిడ్జి నిర్వాసితులకు మెరుగైన పరిహారం ఇప్పటికే ఇవ్వడం జరిగిందని, ఇంకా పెండింగ్‌లో ఉన్న వారికి త్వరలో పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికే బ్రిడ్జి నిర్మాణం ఆలస్యమైందని, పట్టాలిచ్చిన తరువాత ఆ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. ఈ సందర్భంగా ఎంత స్థలాన్ని కేటాయించారు, నిర్వాసితులెంతమంది తదితర అంశాలను తహసీల్దార్ టి.కల్యాణ చక్రవర్తిని అడిగి తెలుసుకున్నారు. అనం తరం శ్మశానవాటికకు కేటాయించిన స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూ రావు, సీనియర్ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్, టంకాల రవిశంకర్‌గుప్తా, జోగ మల్లి, ఎ.రామకృష్ణ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# దుకాణంలో దూసుకుపోయిన లారీ... ఒకరు మృతి



గాజువాకలోని ఓ దుకాణంలో ఇసుక లారీ దూసుకుపోయి ఒకరు మృతి చెందిన ఘటన సుందరయ్య నగర్ బస్టాండ్ వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇసుక లారీ బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో అదుపు తప్పి కిరాణా దుకాణంలోనికి దూసుకుపోయింది. అప్పుడే అక్కడికి జిరాక్స్ కోసం వచ్చిన రమణ(45) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఇల్లు కొంతభాగం ధ్వంసం అయింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జగనన్న భూరీసర్వే లోపాలపుట్ట... అధికారులకు రైతుల ఫిర్యాదు



అచ్యుతాపురం (చైతన్యరథం): ఒకరికి మూడు సెంట్ల భూమి ఉంటే జగనన్న భూసర్వేలో 18 సెంట్లు ఉన్నట్లు రికార్డుల్లో నమోదు చేశారని, కొందరి పేరునున్న భూమిని సైతం తగ్గించి చూపించారని రైతులు మండిపడ్డారు. హరిపాలెంలో సోమవారం జరిగిన రెవెన్యూ సదస్సుకు తహసీల్దార్ జనార్ధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు రికార్డుల్లో ఎక్కువ భూమిని చూపిస్తే దానిని ఆధారంగా చేసుకొని పక్కనున్న ప్రభుత్వ భూములను చూపించి కొందరు విక్రయాలకు పాల్పడుతున్నారని టీడీపీ నాయకుడు కాండ్రేగుల వెంకటరమణ వివరించారు. ఒకరికి రెండు ఖాతాలు ఏవిధంగా ఇచ్చారని ప్రశ్నించారు. జగనన్న భూసర్వే ఉన్న లోపాలను సరిచేయాలని, విస్తీర్ణం తగ్గిన వారికి తిరిగి కలపాలని కోరారు. సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన రైతులతో తహసీల్దార్ తన బాధలు వెళ్లగక్కారు. తనకు ఎక్కువ పనులు అప్పగిస్తున్నారని, పని చేయలేకపోతున్నానని తన ఇబ్బందులను ఏకరవు పెట్టారు. రైతులు కాండ్రేగుల సూర్యనారాయణ, మారిశెట్టి పరదేశినాయుడు, జోగినాయుడు, కాండ్రేగులు వెంకటరమణ, యల్లపు రామకృష్ణ, జాగారపు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పింఛనుదారులకు అనువుగా పింఛన్ల పంపిణీ : సత్యానందరావు

- నూతన సంవత్సరం ప్రారంభం ముందురోజే పెన్షన్ల పండుగ
- ఈ నెల నుండి స్పౌజ్ కేటగిరీ పింఛన్ల పంపిణీ



కొత్తపేట (చైతన్యరథం): పింఛనుదారులకు అనువుగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ చేయడమే తెలుగుదేశం, జనసేన, బీజేపీ ప్రభుత్వ ధ్యేయంగా పాలన సాగిస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం వాడపాలెం,కొత్తపేట, పలివెల గ్రామాలలో మంగళవారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ... నూతన ఆంగ్ల సంవత్సర పండుగ ప్రారంభోత్సవానికి ముందు రోజే రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ చేయడంతో పింఛన్ల పండుగ ఒకరోజు ముందే వచ్చిందని తెలిపారు. అలాగే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకంలో భాగంగా సామాజిక భద్రత పింఛన్లు ఎక్కువమందికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వం చర్యలు చేపట్టి పింఛన్ల పంపిణీలో స్పౌజ్ కేటగిరీ తీసుకొచ్చిందన్నారు. ఇప్పటికే పింఛను తీసుకుంటున్న భర్త చనిపోయిన వెంటనే భార్యకు ఏ నెలకు ఆ నెలే పింఛను మంజూరు చేయాలనే స్పౌజ్ కేటగిరీ విధానాన్ని ప్రజా ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ కేటగిరీలో కొత్తపేట మండలంలో 12,ఆలమూరు మండలంలో 11, రావులపాలెం 8, ఆత్రేయపురం మండలంలో 18 మొత్తంగా నియోజకవర్గంలో49 కొత్త పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. శ్రీకాకుళం పర్యటనలో భాగంగా నవంబర్ నెలలో ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన విధంగా స్పౌంజ్ కేటగిరీ డిశంబరు నెల నుండే అమలుచేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. నవంబరు 1 తేదీ నుంచి డిశంబర్ 15 వ తేదీ వరకూ స్పౌజ్ కేటగిరీలో రాష్ట్రంలో 5402 మంది వితంతువులకు 4 వేల రూపాయల చొప్పున పింఛను అందించడం జరిగిందని చెప్పారు. అంతేకాకుండా వివిధ కారణాలతో గత మూడు నెలల కాలంలో రాష్ట్రంలో పింఛన్లు తీసుకోలేని వారికి మూడు, రెండు నెలల మొత్తాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు కొత్తపేట నియోజకవర్గంలో 42 వేల 661 మందికి గాను 18 కోట్ల 17 లక్షల 5 వేల రూపాయల నగదును పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే సత్యానందరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల ప్రయోజనాలు నీటిసంఘాల బాధ్యత



మలికిపురం (చైతన్యరథం): గత పాలకుల హయాంలో రాజోలు నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైందని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. సోమవారం మలికిపురం ఎల్ఎస్ ల్యాండ్ మార్కు వద్ద జరిగిన సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు కమిటీ సమావేశంలో మాట్లాడుతూ 14వేల ఎకరాల ఆయకట్టు ఉంటే కేవలం 3400ఎకరాల ఆయకట్టుకు వ్యవసాయం దిగజారిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన నీటి సంఘాల నాయకులు బాధ్యతాయుతంగా పనిచేసి రైతులకు మేలు చేయాలని పిలుపునిచ్చారు. రాజోలు నియోజకవర్గంలో డ్రెయిన్లు, కాల్వల ఆధునికీకరణకు రూ.373కోట్ల వ్యయ అంచనాలతో సీఎం చంద్రబాబుకు నివేదికలు అందజేశానన్నారు. మన ప్రాంతానికి 2కోట్ల లీటర్ల నీరు అవసరం ఉంటే 60శాతం మాత్రమే వస్తుందన్నారు. సెంట్రల్ డెల్టా చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ మాట్లాడుతూ రాజోలు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడానికి అధికారులు, ఎమ్మెల్యే సహకారంతో ముందుకు వెళతామన్నారు. ఇరిగేషన్ ఈఈ నరసింహారావు, డీఈ నాగేంద్రకుమార్, హెడ్‌వర్క్స్ డీఈ శ్రీనివాస్, డ్రైనేజీ డీఈ నాగార్జున, డీసీ పినిశెట్టి బుజ్జి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు, చాగంటి స్వామి, నియోజకవర్గంలోని నీటి సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న టీడీపీ సీనియర్ నేత

కోవ్వూరు (చైతన్యరథం): తాళ్లపూడి మండలం అన్నదేవరపేటకు చెందిన తెదేపా సీనియర్ నాయకుడు జీవీ ప్రసాద్ లక్ష రూపాయల శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ఈ మేరకు ఆయనకు తెదేపా యువగళం నాయకులు మంగళవారం అభినందనలు తెలిపారు. కొవ్వూరు నియోజకవర్గంలోనే రూ లక్ష సభ్యత్వం తీసుకున్న మొదటి వ్యక్తి అని యువగళం నాయకులు తెలిపారు. సభ్యత్వం తీసుకునేందుకు కార్యకర్తలు నాయకులు ముందుకు వస్తున్నారని వారు వెల్లడించారు.



# రూ.1.17 కోట్లతో రహదారి పనులకు మంత్రి శంకుస్థాపన



పెరవలి (చైతన్యరథం): ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. పెరవలిలో పెరవలి ప్రక్కిలంక రహదారుల భవనాలశాఖ రోడ్డు మరమ్మతు పనులను మంత్రి దుర్గేష్ మంగళవారం ప్రారంభించి విలేకర్లతో మాట్లాడారు. ఈరోడ్డుకు రూ.1.17 కోట్లు మంజూరు చేశామన్నారు. దీంతో ఈరోడ్డు మరమ్మత్తులు చేసి ప్రయాణికులకు అనువుగా ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. నేను ఈరోడ్డులో ప్రయాణించి పెరవలి మండలంలోని గ్రామాలలో పలు కార్యక్రమాలకు రావడానికి చాలా ఇబ్బంది పడేవాడిని ఎందుచేతనంటే ఈకూటమి ప్రభుత్వం వచ్చి ఆరునెలలు అయినా కూడా ఏమిచేయలేదని రోడ్లు చూస్తే చాలా అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా... అభాగ్యులకు ఆసరా

- 38వ డివిజన్లో పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఎన్టీఆర్ పెన్షన్ భరోసా... అభాగ్యులకు ఆసరా అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా స్థానిక 38వ డివిజన్లో మంగళవారం ఆయన స్పౌజ్ కేటగిరీలో మంజూరైన పెన్షన్ లు సదరు మహిళకు అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబం భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉంటుందన్నారు. అయితే భర్తను కోల్పోయి.. కుటుంబాన్ని నడపకలేక ఆర్థికంగా ఇబ్బందులు పడే వితంతువులకు భరోసా కల్పించేలా తమ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. భర్తను కోల్పోయిన భార్యకు వెంటనే వితంతు పింఛన్ మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. వితంతు పింఛన్ల కోసం గతంలో వలే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా... ఒకటో తేదీ నుంచి 15వ తేదీలోపూ భర్త మరణిస్తే... ఆ భార్యకు వెంటనే వితంతు పింఛన్ అందించాలని నిర్ణయించారన్నారు. నెలలో 15 నుంచి 30వ తేదీలోపు భర్త మరణం సంభవిస్తే.. అలాంటి ఘటనల్లో ఆ వితంతువుకు వచ్చే నెల నుంచి పింఛన్ అందించాలని అధికారులకు సూచనలు చేశారని తెలిపారు. మరోవైపు వృద్ధాప్య పింఛన్ తీసుకునేవారు మరణిస్తే.. అతని భార్యకు వెంటనే పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. భర్తను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న వితంతువులకు ఈ నిర్ణయం మంచి శుభ పరిణామంతో పాటు భరోసా దక్కుతుందన్నారు. మరోవైపు పింఛన్ల పంపిణీలోనూ ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాలను ప్రజలంతా స్వాగతిస్తున్నారన్నారు. ఏవైనా కారణాలతో పింఛన్ తీసుకోలేకపోయినవారికి మరుసటి నెలలో పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. అలాగే ఒకటో తేదీ ఆదివారం లేదా సెలవు రోజు వస్తే ఒకరోజు ముందుగానే పింఛన్ అందించడం జరుగుతోందన్నారు. ఈ నిర్ణయాలపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు బుడ్డిగ గోపాలకృష్ణ, బుడ్డిగ రవి పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా... అభాగ్యులకు ఆసరా




కడియం (చైతన్యరథం): పల్లవెంకన్న నర్సరీలో పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతిస్తూ లక్ష మొక్కలతో నాలుగు రోజులపాటు దాదాపు 50 మంది కార్మికులు శ్రమించి అందమైన కూర్పును ఏర్పాటు చేశారు. నూతన సంవత్సరంతో పాటు సంక్రాంతి, రిపబ్లిక్ డే, ఉగాది, స్వాతంత్రం దినోత్సవం, దసరా వంటి వివిధ రకాల ప్రత్యేక సందర్భాలలో వన కూర్పును ఏర్పాటు చేయడంలో కడియం పల్ల వెంకన్న నర్సరీ పెట్టింది పేరు. అటువంటి నర్సరీలో 2025 కొత్త సంవత్సర శుభాకాంక్షలు సృజనాత్మకంగా అందించారు. హ్యాపీ న్యూ ఇయర్ 2025 అంటూ అక్షరాలను మొక్కలతో అలంకరించారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం, రాజోలు మండలం పొన్నమండ, గ్రామంలో పెన్షన్ కార్యక్రమంలో గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, ఎంపీటీసీ కడలి మోహన్, దాకే ఏడుకొండలు, అడబాల సత్య రమేష్, టీడీపీ, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు. అర్హులైన వారికి పెన్షన్లు పంపిణీ చేశారు.



## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గం 18వ డివిజన్‌లోని ఆర్.అగ్రహారం లక్ష్మీనరసింహస్వామి గుడిరోడ్డు- అడపాబజార్ నందు జరుగుతున్న సీసీ రోడ్లు, డ్రైన్ల పనులను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పరిశిలించారు. పనులు జరుగుతున్న తీరును, నాణ్యతను స్వయంగా చూసి, అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. తొలుత లక్ష్మీనరసింహస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... నియోజకవర్గంలో లక్షలాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఈ నియోజకవర్గంలో అవినీతికి తావులేదని, కాంట్రాక్టు పొందిన వారు ఖచ్చితంగా నాణ్యత ప్రమాణలను పాటిస్తూ, సకాలంలో పనులను పూర్తి చేయాలనీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప్పదల సాంబ, నిమ్మల రమణ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

అర్హులైన లబ్దిదారులకు పెన్షన్లు, ఇళ్ళ మంజూరుకు కృషి చేస్తానన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి పంపిణీ చేశారు. 20వ డివిజన్‌లోని నల్లచెరువు 19వ లైన్ నందు మాధవి స్వయంగా పాల్గొని, లబ్దిదారుల ఇంటికి నేరుగా వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో 1వ తేది వచ్చిందంటే వృద్ధుల, వితంతువులు ఇతర పెన్షన్ లబ్దిదారుల ఇళ్ళలో పండగ వాతావరణం నెలకొంటుందని, పెన్షన్‌దారుల కళ్ళలో ఆనందం చూడటమే కూటమి లక్ష్యమని, గతంలో మాదిరిగా 1వ తేది ఆదివారం వస్తే ఒక రోజు ముందే పంపిణీ చేశామని, అయితే ఆదివారం కాకపోయిన కొత్త సంవత్సరాన్ని ఆనందంగా జరుపుకోవాలనే లక్ష్యంతో ఒక రోజు ముందుగానే పెన్షన్ల పంపిణీకి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వము శ్రీకారం చుట్టిందన్నారు. పింఛను పంపిణిలో రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసిందని, పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే వెంటనే భార్యకు ఏ నెలకు ఆ నెలే పింఛను ఇచ్చే విధానాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. దీని వలన రాష్ట్రవ్యాప్తంగా 5,402 మందికి ఫించన్లు స్పౌజ్ క్యాటగిరీ క్రింద కొత్త పెన్షన్లు మంజూరు చేసిందని ఇది తమ ప్రభుత్వానికి పేదల పట్ల ఉన్న చిత్త శుద్ధికి నిదర్శనమన్నారు.

## సంక్షేమ కార్యక్రమాలు ట్రైలర్ మాత్రమే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అన్ని ట్రైలర్ మాత్రమేనని... ముందు ముందు రోజుల్లో ఎన్నో మంచి కార్యక్రమాలు చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ పట్టణం 11వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాము మంగళవారం ఉదయం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్పౌజ్ పెన్షన్లను పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళుతూ ఎమ్మెల్యే రాము అందజేశారు. ఈ సందర్భంగా వార్డులో మీకోసం మీ వెనిగండ్ల కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే రాము ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి గుడివాడ ప్రజా వేదిక నిత్యం అందుబాటులో ఉంటుందని.. ప్రజా వేదికలో అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ.. అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగానే... ప్రజలకు గౌరవంగా పెన్షన్ అందించే కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు నిర్వహించడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు.

నూతన సంవత్సరాన్ని మరింత సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షతో సీఎం చంద్రబాబు ముందుగానే పింఛన్ నగదు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవడం మంచి కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ బి, శ్రీనివాసరావు, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టీడీపీ నాయకులు సయ్యద్ జబీన్, షేక్ మౌలాలి,సర్కార్,పట్టపు చిన్నా,కరిముల్లా, షేక్ ఇబ్రహీం, షేక్ సర్కార్, వడ్డాది నాగరాజు, షేక్ జానీ షరీఫ్, మల్లికా, అష్మా, కండూస్, సచివాలయ, మరియు పురపాలక సంఘ ఉద్యోగులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## గన్నవరంలో అక్రమ మైనింగ్ ఉండదు : యార్లగడ్డ వెంకట్రావ్

- గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారు
- ఎంతటి వారైనా చట్టం నుండి తప్పించుకోలేరు
- ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



గన్నవరం (చైతన్యరథం): విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా అండగా ఉండాలని గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. మంగళవారం గన్నవరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ గోడౌన్ ప్రాంగణంలో విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల మరియు వయో వృద్ధుల సంక్షేమశాఖ కృష్ణజిల్లా ఆధ్వర్యంలో గన్నవరం నియోజకవర్గంలోని 154 మంది విభిన్న ప్రతిభావంతులకు హిందుస్థాన్ ఏరోనాటికల్ సంస్థ సహకారంతో సుమారు 27,14,840 రూపాయల విలువ చేసే ఉపకరణాలు అందచేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కూటమి నేతలు సహకరించాలన్నారు. తాను ఒక్కడినే కష్టపడితే సరిపోదని అందరూ సమిష్టిగా కష్టపడితే అభివృద్ధి సాధ్యమని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం సూపర్ సిక్స్ ప్రకటిస్తే తాను గన్నవరం నియోజకవర్గానికి కూడా సూపర్ సిక్స్ ప్రకటించారని గుర్తు చేశారు. మల్లవల్లి పారిశ్రామికవాడ అభివృద్ధితో పాటు, బ్రహ్మలింగం చెరువు రిజర్వాయర్, ఏలూరు కెనాల్‌పై రామవరప్పాడు, ఎనికేపాడు వంతెన ల నిర్మాణం, పోలవరం కెనాల్ ను ఏలూరు కెనాల్ అనుసంధానం, అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్, 15 వేల మందికి ఇళ్ల పట్టాలు, 15 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు వంటి సూపర్ సిక్స్ ను ప్రకటించానని అందుకు అనుగుణంగా పనిచేస్తున్నాన్ని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు మల్లవల్లి పారిశ్రామికవాడను పట్టించుకోలేదని అన్నారు. తాను ఎమ్మెల్యే గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే మల్లవల్లి పారిశ్రామికవాడ అభివృద్ధికి శ్రీకారం చుట్టానని ఇందులో భాగంగా పలు పరిశ్రమలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువస్తున్నారని చెప్పారు. గతంలో తాను నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చిందని రానున్న కాలంలో మరిన్ని జాబ్ మేళ నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఐఐటి గచ్చిబౌలిని తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నాని చెప్పారు. గన్నవరం విమానాశ్రయ మార్గంలో గ్రీనరీని అభివృద్ధి చేస్తున్నాని అవి కూడా త్వరలోనే పూర్తవుతాయని వెల్లడించారు. గన్నవరంలో అక్రమ మైనింగ్ ఉండదని సక్రమ మైనింగ్ మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. ఇందుకోసం సమగ్ర పాలసీ రూపొందించాలని సీఎం ను కోరినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో అక్రమ మైనింగ్ జరిగిందనేది సుస్పష్టమని దీని పై విజిలెన్స్ విచారణ జరుగుతుందని వెల్లడించారు. మైనింగ్ కు పాల్పడిన వారు ఎంతటివారికైనా శిక్ష తప్పదని, చట్టం నుండి తప్పించుకోలేరని హెచ్చరించారు. బ్రహ్మలింగ చెరువు మట్టిని, పోలవరం కెనాల్ మట్టిని అమ్ముకున్నారని చెప్పారు.

## అగ్ని ప్రమాద బాధితురాలకు కుడిపూడి ఆర్థిక సహాయం

అనపర్తి (చైతన్యరథం): నియోజకవర్గం బిక్కవోలు గ్రామంలో స్థానిక రైసు మిల్లులో డ్రైవర్‌గా పనిచేస్తున్న శెట్టిబలిజి సామాజికవర్గానికి చెందిన వాసంశెట్టి వీరబాబు తొమ్మిది సంవత్సరాల కుమార్తె వాసంశెట్టి జాహ్నవి ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైయ్యారు. ఈ ప్రమాదంలో 70 శాతం శరీరం కాలిపోయిందని, కాలిన గాయాలతో తీవ్రంగా బాధపడుతున్న బాధితురాలకి కాకినాడ నగరం క్యాపిటల్ హాస్పిటల్లో చికిత్స అందిస్తున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు సోమవారం ఉదయం హాస్పిటల్ కు చేరుకొని చిన్నారి జాహ్నవిని పరామర్శించారు. వైద్యులతో సమావేశమై ఆమె ఆరోగ్యం విషయమై వివరాలు అడిగి తెలుసుకొని మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఆమె కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. తెలుగుదేశంపార్టీ కూటమి ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ప్రభుత్వాన్ని కోరుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్లు వమ్మి బాలాజీ, పెంకే జగదీష్, సాధికార కమిటీ అధ్యక్షులు పంపన బుజ్జి, చొల్లంగి వీరబాబు, నాయుడు దుర్గ, కుడుపూడి వెంకటలక్ష్మి, లీల, పాలిక సతీష్, వాసంశెట్టి అంజి, తుట్టా లీలావతి, శాంతి, సామర్లకోట హాస్పిటల్ కమిటీ బొందల లక్ష్మీ, మరియు సుమారు 50 మందికి పైగా శెట్టిబలిజ నాయకులు వెళ్లి బాధ్యత చిన్నారిని పరామర్శించి, ఆమె కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలియజేశారు.



## పేదల కళ్లలో ఆనందం చూడాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం



నందిగామ (చైతన్యరథం): ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో మరో హామీని నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందని, తెలుగు ప్రజల నూతన సంవత్సరం, ఉగాది నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించే దిశగా చంద్రన్న సర్కార్ అడుగులు వేస్తోందని ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. మంగళవారం నందిగామ పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నందిగామ పట్టణం ఏడవ వార్డులో కూటమి నేతలు అధికారులతో కలసి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు స్వయంగా అందజేశారు. ఈ క్రమంలో మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసా కింద అందించే సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీలో ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం సరళీకృతం చేసిందని తెలిపారు. 'ఆరేడు నెలకు ఒకసారి కొత్తగా పెన్షన్లు మంజూరు చేసే ధోరణికి స్వస్తి పలికాం అన్నారు. ఇప్పటికే పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే వెంటనే భార్యకు పింఛను ఇచ్చే విధానాన్ని అమల్లోకి తెచ్చామన్నారు. దీనిని స్పౌజ్ కేటగిరీగా గుర్తిస్తూ పెన్షన్ మంజూరు చేస్తున్నాం అని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నవంబరు 1న శ్రీకాకుళం జిల్లా పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఈ నెల నుంచి పంపిణీ చేస్తున్నాం అని గుర్తు చేశారు. అందులో భాగంగా 5,402 మందికి కొత్తగా ఫించన్లు ఇస్తున్నాం అని, వారికి డిసెంబరు 31 ఈ రోజున రూ.4 వేల చొప్పున పింఛను పంపిణీ చేయనున్నామన్నారు. 'మహిళలకు ఇచ్చిన హామీల్లో ఉచిత గ్యాస్ సిలెండర్ పథకాన్ని ఇప్పటికే అమలు చేశామని, ఉచిత బస్సు ప్రయాణం కూడా అమలు చేయాలని సంక్రాంతి నుంచి మొదలు పెడతాం' అని సౌమ్య అన్నారు.

# రోడ్లపై ధర్నాలు చేసే హక్కు జగన్‌కు ఎక్కడది : నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం) : గడిచిన ఐదేళ్లపాటు వ్యవస్థలన్నీ సర్వనాశనం చేసిన జగన్ ఇప్పుడు సిగ్గులేకుండా రోడ్లపైకి ధర్నాలు చేసే పరిస్థితికి వచ్చారని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే, మాజీమంత్రి నక్కా ఆనందబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ ఛార్జీల పాపం ముమ్మాటికి జగన్‌దేనని.. ఐదేళ్ల తన పాలనలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి పేదలను మోసం చేశారని, ఇప్పుడు ఆపాపాన్ని కూటమి ప్రభుత్వంపై నెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. మంగళవారం చుందూరు మండలం, మందూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజలు గత పరిపాలన చూసే మొన్నటి ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి 11 సీట్లు ఇచ్చారని, అయినా వైసీపీ నాయకుల్లో ఏమాత్రం సిగ్గులేకుండా రోడ్లపైకి వచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని వాటిని ప్రజలు తిప్పికొట్టాలన్నారు. గాడితప్పిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తిరిగి గాడిలో పెడుతున్నారని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.4,500కోట్లు ఖర్చుచేసి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెన్షన్లు పెంచారని, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తారన్నారని అన్నారు.

# గత వైసీపీ పాలనలో సాగునీటి సంఘాల వ్యవస్థ నిర్వీర్యం

- సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఆళ్ల వెంకటగోపాలకృష్ణారావు



విజయవాడ (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వం 2019-2024లో సాగునీటి సంఘాల వ్యవస్థ నిర్వీర్యం అయిందని, వీటిని ప్రస్తుతం పునరుద్ధరించి రాష్ట్రవ్యాప్తంగా రైతులకు సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు కూటమి ప్రభుత్వానికి సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం ఉదయం విజయవాడ హనుమాన్ పేటలోని జలవనరులశాఖ కాడా కార్యాలయంలో సాగునీటి సంఘాల వ్యవస్థను పర్యవేక్షించే ఐ.ఏ.ఎస్ అధికారి, కాడా స్పెషల్ కమీషనర్ ఎస్.రామసుందరరెడ్డిని సాగునీటి సంఘాల సమాఖ్య కార్యవర్గ సభ్యులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్‌లు పామర్తి శ్రీనివాసరావు, దేవినేని సత్యనారాయణలతో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి పూలమొక్క అందజేసి సాగునీటి సంఘాల అధ్యక్షులుగా పనిచేయటానికి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇదే విషయమై విజయవాడ నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... 2019-2024 మధ్య వైసీపీ హయాంలో సాగునీటి సంఘాల వ్యవస్థ నిర్వీర్యం అయిందన్నారు. అంతకు ముందు చంద్రబాబు హయాంలో 2014-2019లో నీరు-ప్రగతి ద్వారా సాగునీటి సంఘాల ప్రతినిధులతో 28వేల పనులు చేయించి 7 లక్షల ఎకరాల ఆయకట్టును అదనంగా స్థిరీకరించినందువల్ల అప్పటి తెలుగుదేశం ప్రభుత్వానికి కేంద్రం నుంచి 9 ప్రతిభ అవార్డులు అందినట్లు గుర్తు చేశారు. ఈ ఏడాది అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ఎన్.డి.ఏ ప్రభుత్వం ఉమ్మడి 13 జిల్లాల్లో 49వేల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులకు, 6149 మంది సాగునీటి సంఘాల అధ్యక్షులకు, 245 మంది డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లకు, 58 మంది ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్లకు ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించి రైతులకు సేవచేసే అవకాశం ఇచ్చినందుకు ఎన్.డి.ఏ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడుకు, జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాదు, కాడా స్పెషల్ కమీషనర్ ఎస్.రామసుందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సాగునీటి సంఘాల వ్యవస్థలో మూడు దశల్లోను రైతు ప్రతినిధులుగా ఉన్న ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లకు, జిల్లా పరిషత్, డి.ఆర్.సి సమావేశాల్లోను, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లను, మండల పరిషత్ జనరల్ బాడీ సమావేశాల్లోను నీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులను, గ్రామ పంచాయితీ పాలకవర్గ సమావేశాల్లో ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరు కావటానికి చర్యలు తీసుకోవాలని కాడా స్పెషల్ కమీషనర్ దృష్టికి తీసుకువచ్చినట్లు 'ఆళ్ళ' తెలిపారు. స్పెషల్ కమీషనర్ ను కలిసిన వారిలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ లు కొమ్మారెడ్డి రాజేష్, కొసరాజు రాంబాబు తదితరులు ఉన్నారు.

# జగన్‌రెడ్డి ధన దాహం వల్లే విద్యుత్ ఛార్జీల భారం



విజయవాడ (చైతన్యరథం): ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఒకటో తేదినే రాష్ట్రంలో సామాజిక పెన్షన్లు పంపిణీ ఇంటింటికి ఇచ్చే ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు వ్యాఖ్యానించారు. మంగళవారం ఉదయం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 30 డివిజన్‌లో అర్హత కలిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌దారుల అందరికీ సచివాలయ సిబ్బందితో కలిసి తెలుగుదేశంపార్టీ నేతలు పెన్షన్‌దారుల ఇంటికే వెళ్లి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘు రామరాజు మాట్లాడుతూ... అవ్వా-తాతల పెన్షన్, రూ.4వేలు వికలాంగుల పెన్షన్, రూ.6వేలు చేసి లక్షలాది మంది పేదలను ఆదుకునే ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వమని అన్నారు. నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతినెల ఒకటో తారీఖు కంటే ముందే పెన్షన్లను వారి ఇంటికి తెచ్చి ఇచ్చే ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని, అర్హులైన అందరికీ పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్ని, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో కలిసి ఒకటో తారీకు నూతన సంవత్సరం కావడంతో ముందు రోజే లబ్ధిదారులకు పెన్షన్లను అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# రాష్ట్రంలో నూతన సంవత్సర వెలుగులు

- ఒక్కరోజు ముందుగా పింఛన్ల పండుగ : బొండా ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో నూతన సంవత్సర వెలుగులు ఒకరోజు ముందే వచ్చాయని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం 25వ డివిజన్ సీతారాంపురం, రావిచెట్టు సెంటర్, 36వ రామకోటి మైదానం గుడి పక్కన వీధి(పాపట్ల వారి వీధి), 32వ డివిజన్ శాంతినగర్ 2వ లైన్ గ్రంథాలయం ఏరియా తదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులకు నేరుగా బొండా ఉమామహేశ్వరరావు అందజేశారు. అనంతరం బొండా ఉమా మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉదయం ఆరు గంటల నుంచే ముమ్మరంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడంతో ఒక్కరోజులోనే 90 శాతం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 63,77,943 మంది లబ్ధిదారులకు రూ.2717కోట్లు అందించిన ఘనత ఎన్డీయే ప్రభుత్వానిదేనన్నారు. ఒకరోజు ముందుగానే అంటే డిసెంబర్ 31వ తేదీనే పింఛన్లను పంపిణీ చేస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని అన్నారు. గతంలో జగన్మోహన్‌రెడ్డి పెన్షన్ రూ.1000కి పెంచేందుకు ఐదేళ్ళ పట్టిందని, అదే చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం మొదటి నెలలోనే రూ.1000 పెంచి రూ.4వేలు అందజేయడం జరిగిందన్నారు. ప్రజలకు మంచి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నూతన సంవత్సరంలో ప్రతిఒక్కరు ఆనందంగా ఉండాలని బొండా ఉమా ఆకాంక్షించారు.

# ఉరుసు ఉత్సవాలను విజయవంతం చేయాలి

- శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్‌కి ఉరుసు మహోత్సవ ఆహ్వానం



విజయవాడ (చైతన్యరథం): కొండపల్లి పట్టణంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా 428వ ఉరుసు మహోత్సవాలు జనవరి 9,10,11 తేదీలలో జరగనున్నాయి. ఈ ఉరుసు మహోత్సవాలకు ముఖ్యఅతిథిగా రావాల్సిందిగా కమిటీ సభ్యులు మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్‌కి ఆహ్వానం అందించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్‌ని మంగళవారం కలిశారు. ఈ మహోత్సవాలకు తప్పకుండా హాజరవుతానని, వేలాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసేందుకు అధికారులకు తగు సూచనలు ఇస్తానని, మహోత్సవం విజయవంతం అవటానికి తనవంతు కృషి అందిస్తానని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైంది





తిరువూరు (చైతన్యరథం): ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవప్రదమైనవి అని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. దేశానికి భావి భారతపౌరులను తీర్చిదిద్దే వారే గురువులని అన్నారు. మంగళవారం కొండూరు మండలం, కోడూరు గ్రామంలో ఉపాధ్యాయ వృత్తి నుంచి రిటైర్ అవుతున్న గోళ్ళమూడి అనురాధ అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు అనురాధను శాలువాతో సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయ వృత్తి యొక్క గొప్ప తనం గురించి మాట్లాడుతూ... సమాజంలో గొప్పగొప్ప అధికారులైనా, ఉన్నత విద్యావంతులైనా పాఠశాల దశలో ఉపాధ్యాయులు నేర్పిన పాఠాలు ద్వారానే ఈరోజు గొప్ప స్థాయిలలో ఉన్నారని అన్నారు.

# వీఆర్ హైస్కూల్‌కు పూర్వవైభవం తీసుకొస్తాం

◆రాష్ట్రంలోనే బెస్ట్ స్కూల్‌గా తీర్చిదిద్దుతాం

◆2 వేల మంది పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్య, అన్ని సౌకర్యాలు ఉచితం

◆మంత్రి పొంగూరు నారాయణ స్పష్టీకరణ



నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్రంలో నాలుగు ప్రాంతాల్లో కార్పొరేట్ స్థాయిలో స్కూల్ నుంచి జూనియర్ కాలేజ్ వరకు విద్యను అందించేందుకు విద్యాశాఖ మంత్రి లోకేష్ అంగీకరించారని రాష్ట్ర మునిసిపల్, అర్బన్ డెవలెప్‌మెంట్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. మంగళవారం నెల్లూరు నగరంలోని వీఆర్ హైస్కూల్‌ను మంత్రి సందర్శించారు. అనతంరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ 2025 విద్యా సంవత్సరంలో స్కూల్, జూనియర్ కాలేజీలను అందించేందుకు విద్యాశాఖ, మునిసిపాల్ శాఖలు సంయుక్తంగా కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నాయని వెల్లడించారు. గతంలో తాను వీఆర్ హైస్కూల్‌లో ప్రారంభించిన రెసిడెన్షియల్ కాలేజ్‌లో పేద వర్గాలకు చెందిన దాదాపు 300 మంది విద్యార్థులు చదువుకున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెసిడెన్సీల్ కాలేజ్ మూసివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే బెస్ట్ స్కూల్‌గా వీఆర్ హైస్కూలును తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ, టీడీపీ నాయకురాలు టీ.అనూరాధ, విజేత తదితరులు పాల్గొన్నారు.




# విద్యతోనే అభివృద్ధి సాధ్యం

◆ప్రతి గిరిజన బిడ్డ బడిలో ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

◆సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

వెంకటాచలం (చైతన్యరథం): విద్యతోనే అభివృద్ధి సాధ్యమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. వెంకటాచలం మండలం గొలగమూడిలోని ఇండియన్ టూరిజం ఇనిస్టిట్యూట్‌లో ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హాజరయ్యారు. సోమిరెడ్డికి ఉపాధ్యాయులు ఆత్మీయ స్వాగతం పలికారు. శిక్షణలో భాగంగా ప్రతిభ చూపిన ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు సోమిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఒకటి, రెండు తరగతుల నుంచే విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించడం ద్వారా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు. విద్యతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందన్నారు. శిక్షణలో భాగంగా గ్రహించిన అంశాల ద్వారా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుతారని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ఏ ఊరికి వెళ్లినా గిరిజన బిడ్డలు బడికి దూరంగా ఉంటున్నారని ఆ పిల్లలందరినీ బడికి తీసుకొచ్చే బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి తెలిపారు.

సర్వేపల్లి, జాఫర్ కెనాళ్ల గట్లపై

# ఇళ్ల తొలగింపు ఉండదు

◆పేదల బాధలు తెలినివాడిని

◆అసత్య ప్రచారాలను నమ్మొద్దు

◆మంత్రి పొంగూరు నారాయణ స్పష్టీకరణ

నెల్లూరు (చైతన్యరథం): నగరంలోని సర్వేపల్లి కాలువ, జాఫర్ కాలువ గట్లపై ఉన్న పేదల ఇళ్లను ఎటువంటి పరిస్థితిలో తొలగించే ప్రసక్తి లేదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం నగరంలోని 16వ డివిజన్లోని గుర్రాల మడుగు సంఘం ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో నుడా చైర్మన్ శ్రీనివాసుల రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజలతో కలిసి మంత్రి నారాయణ పాల్గొని పింఛన్లు పంపిణీచేసారు. ఈ సందర్భంగా



మీడియానుద్దేశించి మంత్రి నారాయణ మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితులను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తోందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం 64 లక్షల మందికి పెన్షన్లను అందజేయడానికి సంవత్సరానికి 32 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. అదే సమయంలో రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు వివిధ రకాల పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రతి జిల్లాకు పరిశ్రమలను తీసుకువస్తామన్నారు. పరిశ్రమలతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆయా ప్రాంతాల యువతీ యువకులకు ఉద్యోగాలు వచ్చి వారి ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా రాష్ట్రం ఆర్థికంగా కుదుటపడుతుందన్నారు. ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. నెల్లూరు నగర పరిధిలో 46,383 మందికి పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. గతానికి ఇప్పటికీ గణనీయంగా వచ్చిన మార్పును ప్రజలందరూ చూస్తున్నారన్నారు. నగరంలో పెండింగ్‌లో ఉన్న భూగర్భ డ్రైనేజీ, మంచినీటి వసతి సౌకర్యాలను తొందర్లోనే పూర్తి చేస్తామన్నారు. నగరంలోని సర్వేపల్లి కాలువ, జాఫర్ కాలువ గట్లపై ఉన్న పేదలఇళ్లను ఎటువంటి పరిస్థితుల్లో తొలగించేప్రసక్తి లేదని, పేదింటి నుండి ఈ స్థాయికి వచ్చిన తనకు వారి సాధక బాధకాలు పూర్తిగా తెలుసునన్నారు. కొందరు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని ప్రజలను కోరారు.

# పాడి రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం

◆పల్లెలకు పూర్వ వైభవం దిశగా కృషి

◆మినీ గోకులం షెడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

కోవూరు (చైతన్యరథం): పాడి రైతుల జీవన ప్రమాణాలు పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఇందుకూరుపేట మండలం పాములవారిపాళెం గ్రామంలో ఆమె మినీ గోకులం షెడ్డు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పాడి పంటలతో పల్లె సీమలకు పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు డిప్యూటి సిఎంను కొనియాడారు. ఇందుకూరుపేట మండలంలో పాడి రైతులకు మినీ గోకులమిత్ర షెడ్లు మంజూరయ్యాయన్నారు. 90 శాతం సబ్సిడీ వచ్చే గోకులమిత్ర పథకాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాగేంద్రబాబు, ఇందుకూరుపేట టీడీపీ మండల అధ్యక్షుడు వీరేంద్ర నాయుడు, సీనియర్ నాయకులు చెంచుకిషోర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ చార్జీల పెంపు పాపం జగన్‌రెడ్డిదే

◆ వైసీపీ ధర్నాలు చేపట్టడం విడ్డూరం

◆కావలి ఎమ్మెల్యే దగుమాటి ఆగ్రహం

◆సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కావలి (చైతన్యరథం): విద్యుత్ చార్జీలు పెంచింది జగన్‌రెడ్డేనని, నాడు విద్యుత్ చార్జీలు పెంచి ఇప్పుడు వైసీపీ ధర్నాలు చేపట్టడం విడ్డూరంగా ఉందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మండిపడ్డారు. మంగళవారం కావలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. 17 మంది లబ్ధిదారులకు సంబంధించిన 12,67,723 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిగులు విద్యుత్‌తో పాలన ప్రారంభించి, వనరులను సద్వినియోగం చేసుకోలేక అవినీతి, కక్షసాధింపు విధానాలతో పాలన చేపట్టి జగన్ రెడ్డి విద్యుత్ చార్జీల పెంపునకు కారణమయ్యాడని అన్నారు. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో పదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్లు భారం మోపారని మండిపడ్డారు. చట్టవిరుద్ధంగా పీపీఏలను రద్దు చేయడం వల్ల 7 వేల మెగావాట్లు తక్కువ రేటుకు వచ్చే విద్యుత్ ఉత్పత్తి కోల్పోవడం జరిగిందన్నారు. విద్యుత్ సంస్థలపై 49 వేల కోట్లకు పైగా అప్పు చేసినా ఒక కొత్త విద్యుత్ ప్లాంటును నిర్మించలేదని విమర్శించారు. నిర్మాణం పూర్తి అయి విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉన్న కృష్ణపట్నం, వీటీపీఎస్‌లను సకాలంలో ప్రారంభించలేదన్నారు. దీన్ని కారణంగా చూపి విద్యుత్



కొరతను కావాలని సృష్టించి కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్లో అధిక రేట్లకు విద్యుతు కొనుగోలు చేయడం వల్ల రూ.2700 కోట్లు నష్టం వచ్చిందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు, స్మార్ట్ మీటర్లు లాంటి విద్యుత్ పరికరాలను కమీషన్లకోసం అధికరేట్లకు కొనుగోలు చేయడం వల్ల వేల కోట్ల నష్టం వచ్చిందన్నారు. ఇలా జగనే విద్యుత్ చార్జీలు పెంచి ఆయనే ధర్నాలు చేయడం ప్రజలను మోసగించడమేనన్నారు. నేడు రాష్ట్రంలో 20 వేల మెగా వాట్ల విద్యుత్ సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్లు చంద్రబాబు పాలనలో నిర్మించినవేనన్నారు. అందువల్లనే రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతున్నామన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, కొన్ని బీసీ కులవృత్తిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతున్నామన్నారు. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ ఇవ్వగలుగుతున్నామన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రధాత చంద్రబాబు సహకారంతో అభివృద్ధి, సంక్షేమం ఎజెండాగా నియోజకవర్గం ముందుకు పోతుందని తెలిపారు. రామాయపట్నం పోర్టు పరిధిలో బిపిసిఎల్ ఆయిల్ రిఫైనరీ చంద్రబాబు కృషికి నిదర్శనమన్నారు. నెల్లూరు ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్‌కు మిగతా భూసేకరణ కూడా మొదలయ్యిందన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే నియోజకవర్గానికి సంబందించి రూ.98,05,388 సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశామని అన్నారు. నమోదు చేసుకున్న నెల రోజుల్లోనే సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత టిడిపి ప్రభుత్వానిదన్నారు.

ఎన్ టిఆర్ వైద్య సేవ కింద అందుబాటులోకి రాని వైద్య ఖర్చులు సీఎం సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు అందజేస్తున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు సహకారంతో కావలి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందబోతుందన్నారు. ఈ 2024 వ సంవత్సరం రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించిందని, ఎమ్మెల్యేగా నేను గెలిచిన సంవత్సరం అని, ఇది ఎప్పటికీ గుర్తుండి పోతుందని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, చిలకపాటి శ్రీనివాసులు, గుర్రం సునీల్, కేతిరెడ్డి విష్ణు తేజ రెడ్డి, యర్రం వెంకటేశ్వర్లురెడ్డి, అరుణమ్మ, సురేష్, శ్రీనివాసులు రెడ్డి, పనిగల రవి, ఆలపాక రవి, తదితరులు పాల్గొన్నారు.





# పింఛన్ల పంపిణీలో టీడీపీదే రికార్డు

- ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పష్టీకరణ
- ఒకరోజు ముందుగా పింఛన్ల పంపిణీ
- లబ్ధిదారుల్లో ఆనందం

వెంకటాచలం (చైతన్యరథం): నూతన సంవత్సరం సందర్భంగా ఒకరోజు ముందే లబ్ధిదారులకు పింఛన్లు అందజేశామని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. వెంకటాచలం ఇందిరమ్మ కాలనీ, కనుపూరు, ఇస్లాంపేటలో లబ్ధిదారులకు పింఛన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ, సామాజిక పింఛన్ల పంపిణీ కోసం రాష్ట్రంలోని టీడీపీ కూటమి ప్రభుత్వం ఏటా రూ.30 వేల కోట్లు ఖర్చుపెడుతోందన్నారు. దేశంలోనే మొదట రూ.30తో సామాజిక పింఛన్ పథకాన్ని ప్రారంభించిందే తెలుగుదేశం పార్టీ అన్నారు. వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, పూర్తిగా మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు పింఛన్‌గా పంపిణీ చేయడం దేశంలోనే ఒక చరిత్ర అన్నారు. పింఛన్ ను రూ.200 నుంచి రూ.2 వేలకు, రూ.3 వేలు నుంచి రూ.4 వేలకు పెంచింది చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ రోజు అందుతున్న రూ.4 వేలు పింఛన్ లో రూ.2800 పెంచిన ఘనత చంద్రబాబు నాయుడిదేనని తెలిపారు. రూ.4 వేలు పింఛన్ ఇచ్చి పేదలకు పెద్ద ఊరట ఇస్తున్న చంద్రబాబు నాయుడికి లబ్ధిదారులందరి తరఫున సోమిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

### సంక్షేమానికి చిరునామా చంద్రబాబు పాలన: ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

కోవూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఇందుకూరుపేట మండలం పున్నూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఆమెకు స్థానిక టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. పున్నూరు గ్రామంలో సచివాలయ సిబ్బందితో కలిసి ఆమె ఇంటింటికి తిరిగి పెన్షన్లు అందచేశారు. ఆప్యాయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు విచారించారు. గ్రామంలోని వివిధ సమస్యలపై స్థానికులు ఇచ్చిన వినతిపత్రాలను స్వీకరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్థానిక సమస్యలపై స్పందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పున్నూరు గ్రామంలో పంట పొలాలకు వెళ్లే డొంక దారిని బాగు చేస్తానని హామీ ఇచ్చారు. పున్నూరు ముదివర్తిపాళెం రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులను ఆదేశిస్తానన్నారు. చెరువు పూడిక తీసుకునేందుకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రొక్లైన్ అందిస్తామన్నారు. శిథిలావస్థకు చేరిన గిరిజన కాలనీ పునర్నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. స్మశాన మరమ్మతులకు సంబంధించి పున్నూరు మూలపాళెం వాసులకు లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట ఎంపిడిఓ నాగేంద్రబాబు, ఇందుకూరుపేట మండల అధ్యక్షులు వీరేంద్ర నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, చెంచు కిషోర్ యాదవ్, కోడూరు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పేదల కళ్లల్లో ఆనందం మరువలేనిది:పాశం

గూడూరు: ఎన్నికలకు ముందు చెప్పిన విధంగా గెలిచిన వెంటనే పెన్షన్లను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెంచారని, పెరిగిన పెన్షన్లకు పేద ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని నాలుగో వార్డులో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. పలు సమస్యలు స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే పెన్షన్లను పెంచడం జరిగిందని దీంతో పేద ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 16 కోట్ల 61 లక్షల 25 వేల రూపాయలు పెన్షన్ల ద్వారా అందిస్తున్నామని చెప్పారు. మరికొన్ని పథకాలు త్వరలో వస్తాయన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రాజకీయ కక్షతో అర్హులైన వారికి పెన్షన్లను తొలగించారని, త్వరలో వాటిని పునరుద్ధరిస్తామని తెలిపారు . నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చేవారు శాలువాలు బొకేలు తీసుకురావద్దని, నోట్ బుక్స్, పెన్నులు తీసుకువస్తే పేద విద్యార్థులకు అందిస్తామని తెలిపారు.

### ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఎన్డీఏ ప్రభుత్వం: ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల

చిత్తూరు (చైతన్యరథం): ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమించడం వల్లే పల్లె ప్రాంతాలలు ప్రగతి వైపు అడుగులేస్తున్నాయని వారు తెలిపారు. మంగళవారం చిత్తూరు నియోజకవర్గం, చెన్నమ్మ గుడి పల్లె, మిట్టపల్లి తదితర గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధులు, ఒంటరి మహిళలు, ప్రత్యేక ప్రతిభావంతులు, డప్పు కళాకారులు, కిడ్నీ బాధితులు, ఇతర లబ్దిదారులందరికీ ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లను చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, మేయర్ కుమారి అముద, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, చుడా చైర్మన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చిత్తూరు నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్‌లతో కలిసి ఒక రోజు ముందే పంపిణీ చేశారు. ఈసందర్భంగా స్థానికంగా ఉన్న ప్రజలు తమ సమస్యలను ఎంపీ, ఎమ్మెల్యేలకు దృష్టికి తీసుకెళ్లి, వినతులను సమర్పించగా ఇందుకు వారు సానుకూలంగా స్పందించి, వినతి పత్రాలను స్వీకరించారు. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం లభించునుందని చెన్నమ్మ గుడిపల్లె, మిట్టపల్లె గ్రామీణ ప్రాంతాల ప్రజల్లో భరోసా నింపి లబ్దిదారులకు పించన్లు అందిస్తూ ముందుకు సాగారు.

అనంతరం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఒక రోజు ముందే లబ్దిదారులకు పించన్లను అందించడం హర్షణీయమన్నారు. ఇది ఎన్డీఏ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. అర్హులైన ఉండి, పించన్లు అందని వారిని కూడా ప్రభుత్వం గుర్తిస్తోందని, వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తెలియజేశారు.

### చిగురువాడ పంచాయతీలో ఎమ్మెల్యే పులివర్తి నాని పింఛన్ల పంపిణీ

చంద్రగిరి (చైతన్యరథం): చంద్రగిరి నియోజకవర్గంలోని తిరుపతి రూరల్ మండలం చిగురువాడ పంచాయతీలో స్థానిక కూటమి ప్రభుత్వం నాయకులు, అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లు ఎమ్మెల్యే పులివర్తి నాని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ జనవరి 1వ తేదీన నూతన సంవత్సరం సెలవు కావడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు కూటమి ప్రభుత్వం ఒక్క రోజు ముందే డిసెంబర్ 31వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. పెన్షన్ దారులు ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజల కష్టాలను, సమస్యలు తెలిసినవారు కాబట్టే మా పెద్దాయన చంద్రబాబు ఒక్క రోజు ముందు పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పెన్షన్లు పంచిన డాక్టర్ గొట్టిపాటి

దర్శి, (చైతన్యరథం): ప్రతి పేదవాని కుటుంబంలో నూతన సంవత్సర ఆనందాన్ని ఒకరోజు ముందుగా అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రజల తరఫున దర్శి టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముండ్లమూరు మండలం పశువుగల్లు గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో్జ డాక్టర్ గొట్టిపాటి పాల్గొని పేదలకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ నూతన సంవత్సర ప్రారంభం రోజున ప్రతి పేదవాడు ఆనందంగా ఉండాలనే సంకల్పంతో మంగళవారం ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంచుతుంటే వారిలో కనిపిస్తున్న ఆనందం కూటమి ప్రభుత్వానికి ఆశీర్వాదంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఏడు నెలల కాలంలో క్రమం తప్పకుండా పెన్షన్లను పంపిణీ చేస్తోందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి సంక్షేమాన్ని సమానంగా చూస్తూ సంక్షోభం నుండి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత ఐటీ శాఖ మంత్రి లోకేష్ ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణానికి నిరంతరం పాటుపడుతున్నారన్నారు. దర్శి ప్రాంతంలో కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళుతూ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిది అని అన్నారు. ఇలా కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ ముందుకు వెళుతున్న ప్రభుత్వాన్ని ఆదరించంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిద హెూదాల్లో ఉన్న టీడీపీ సీనియర్ నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పసుపుగళ్లులో తెలుగు తమ్ముళ్లు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి ముందస్తుగా నూతన సంవత్సర, సంక్రాతి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు మండల టీడీపీ అధ్యక్షుడు కూరపాటి శ్రీను, తదితర నాయకులు ఉన్నారు.

### సూళ్లూరుపేటలో ఎమ్మెల్యే విజయశ్రీ పింఛన్ల పంపిణీ

సూళ్లూరుపేట (చైతన్యరథం): సూళ్లూరుపేట పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం పక్కన వీధి, నాయుడుపేట పట్టణంలోని బిరదవాడ, నాయుడుపేట మండలంలోని పుదురు, గొట్టిప్రోలు పంచాయతీల్లో సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పింఛన్లను పంపిణీ చేశారు. శాసనసభ్యురాలు విజయశ్రీ మాట్లాడుతూ 200 రూపాయలు పెన్షన్‌ను 2వేల రూపాయల పెన్షన్‌గా, 3000 రూపాయల పెన్షన్‌ను ఏకకాలంలో 4000 రూపాయలకు పెంచి ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి దక్కుతుందని తెలిపారు. అనివార్య కారణాలవల్ల రెండు నెలలు పెన్షన్ తీసుకోకపోయినా 3వ నెలలో మొత్తం తీసుకునే వెసులుబాటును ఈనెల నుంచి ప్రారంభించామని తెలిపారు. పై కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసంబటి విజయభాస్కర్ రెడ్డి, యువ నాయకులు నెలవల రాజేష్, సూళ్లూరుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్, నాయుడుపేట పట్టణం మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, నాయుడుపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,దార్ల రాజేంద్ర, పరసా రాజ,తదితరులు పాల్గొన్నారు.











# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## ◆ముందస్తుగా పింఛన్ల పంపిణీతో లబ్ధిదారుల హర్షం
## ◆పేదలు పస్తులుండరాదనే సీఎం తపన: ఎమ్మెల్యే కాలువ

రాయదుర్గం (చైతన్యరథం): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని బొమ్మనహాల్ మండలం నెమకల్లు గ్రామంలో మంగళవారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి సామాన్యుడికి ప్రగతి ఫలాలు అందించాలని సీఎం నిత్యం తపన పడుతుంటారన్నారు. ప్రతి పేదవాడు ఆనందంగా ఉండాలి, ఆకలితో ఉండకూడదనే ఆయన ఆలోచన ప్రశంసనీయమన్నారు. ఇదే గ్రామంలో గత నెల ముఖ్యమంత్రి అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించి వారిలో 43 మందికి ఈనెల కొత్తగా ఫింఛన్లు అందచేయడం జరుగుతోందన్నారు. ప్రజల కోసం ఇంతగా పరితపించే వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండటం మన రాష్ట్ర ప్రజానీకం చేసుకొన్న గొప్ప అదృష్టమని పేర్కొన్నారు. పింఛన్లు పొందుతున్నవారు ఎవరి మీద ఆధారపడకుండా తమ కాళ్ళమీద నిలబడ్డామనే విశ్వాసం, భరోసాతో బతుకు తున్నారన్నారు. ప్రతినెలా ఒకటో తేదీ కంటే ముందే నేరుగా ప్రజల ఇంటి ముంగిటికే వెళ్లి ఫింఛన్లు అందించటం గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు తెలియచేశారు.

### ఆదర్శ గ్రామంగా నెమకల్లు

చంద్రబాబు ఈ గ్రామానికి రావడంతో గ్రామ భవిషత్ మారబోతోందన్నారు. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దటానిక గ్రామంలో బిసి బాలుర ఆశ్రమ పాఠశాల, రూ. 3.75 కోట్లతో ఆంజనేయ స్వామి ఆలయ ఆధునీకరణ చేస్తామన్నారు. సిమెంట్ రోడ్లు, మురికి కాల్వలు, అర్హులైన వారందరికీ పక్కా ఇండ్లు, ఇంటిపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి ఫలకాల ఏర్పాటు చేస్తామన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించి జిల్లాలోనే ఓ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

### పింఛన్ల పంపిణీలో మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ (చైతన్యరథం): ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని వజ్రకరూరు మండలం రూపానాయక్ తాండాలో ఒకరోజు ముందుగానే మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణలో ఆర్థిక ప్రణాళిక,



వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి స్వయంగా పెన్షన్ సొమ్మును అందజేశారు. కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ ఎబివిఎస్బి శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ అదిశేషనాయుడు, ఎంపిపి రమాదేవి, సర్పంచ్ కొర్ర శివాజీ, ఎంపీడీవో వరప్రసాద్, ఈవోఆర్డి దామోదర్ రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, స్థానిక నాయకులు, తదితరులు. పాల్గొన్నారు.

### మడకశిరలో పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే రాజు

మడకశిర (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ పరిపాలనలో వయోవృద్ధుల కళ్ళలో ఆనందం చూస్తున్నామని ఎమ్మెల్యే రాజు, మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి అన్నారు. మడకశిర పట్టణం కొత్త ఎస్సీ కాలనీ, ఈ అచ్చంపల్లి తాండ, డి రామగిరి గ్రామాలలో వృద్ధులు , వితంతువులు, ఒంటరి మహిళలు , దివ్యాంగులకు నాలుగు వేల రూపాయల ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఒకరోజు ముందుగానే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, కన్వీనర్లు, క్లస్టర్ ఇంఛార్జిలు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు టీడీపీ, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

### రామగిరిలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పింఛన్ల పంపిణీ

రాప్తాడు (చైతన్యరథం) రామగిరి మండల కేంద్రంలోని ఏళ్ళ నాగరాజు వ్యవసాయ క్షేత్రంలో వరినాట్లు వేస్తున్న పెన్షన్‌దారులైన రైతు కూలీలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను స్థానిక నాయకులు, అధికారులతో కలసి పంపిణీ రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత పంపిణీ చేశారు. అనంతరం అదే వ్యవసాయ పొలంలో ఎమ్మెల్యే వరినాట్లు వేశారు.

### ఒకరోజు ముందే పెన్షన్ల పంపిణీ

మంత్రాలయం: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపణీ ఒకరోజు ముందుగానే చేపట్టామని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జ్ ఎన్.రాఘవేంద్రరెడ్డి తెలిపారు. బీసీల ముద్దుబిడ్డ ఎన్.రాఘవేంద్రరెడ్డి కోసిగి మండలం పల్లెపాడు గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ, ఒకరోజు ముందే పెన్షన్‌దారులకు పెన్షన్, ఉద్యోగస్తులకు జీతాలు ఇచ్చే ఏకైక సీఎం మా చంద్రన్న అని పేర్కొన్నారు. పెన్షన్‌దారులకు ఇది ఎప్పటికీ మర్చిపోలేని రోజుగా ఉంటుందన్నారు. అలాగే ఉద్యోగస్తులు కూడా ఒక రోజు ముందే జీతాలు తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోసిగి మండల ఎంపీడీఓ, మండల నాయకులు ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, జ్ఞానేష్ ,సాంబయ్య, వక్రని వెంకటేష్, అరివిలి వీరేష్, పల్లెపాడు సర్పంచ్ రాజేంద్ర నాయుడు, ఉప్పలపాటి అర్జున్, సచివాలయం ఉద్యోగులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆలూరులో..

ఆలూరు (చైతన్యరథం): ఆలూరులోని ఇందిరానగర్ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బి.శ్రీవీరభద్ర గౌడ పాల్గొన్నారు. ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేసినందకు వృద్ధులు, వికలాంగులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, స్థానిక బిజెపి, టిడిపి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పింఛన్ల పంపిణీలో పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి

పుట్టపర్తి (చైతన్యరథం): కొత్తచెరువు మండల కేంద్రంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఉదయాన్నే ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.

### ఆదోనిలో పింఛన్ల పంపిణీ

ఆదోని (చైతన్యరథం): ఆదోని పట్టణంలో టీడీపీ ఆదోని ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని 26వ వార్డు, వెంకన్న పేటలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ కొత్త సంవత్సరం ఒకటో తేదీ ఇవ్వాల్సిన పింఛను ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు పింఛన్‌దారులు పాల్గొన్నారు.

### కొల్లకుంటలో ఉదయమే పెన్షన్ల పంపిణీ

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెన్షన్లను ఒకటో తారీఖున ఉదయమే అందిస్తోంది. కొల్లకుంటలో ఉదయమే పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు శేఖర్, 1వ వార్డు అధ్యక్షులు అనిల్ కుమార్, సురేష్, మాజీ డీలర్ రమేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరవకొండలో వైసీపీకి బిగ్ షాక్

## ◆మంత్రి పయ్యావుల కేశవ్ సమక్షంలో బెళుగుప్ప ఎంపీపీ, ముగ్గురు జడ్పీటీసీలు టీడీపీలో చేరిక

ఉరవకొండ (చైతన్యరథం): ఉరవకొండ నియోజకవర్గంలో వైఎస్ఆర్‌సీపీకి బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీలోని ప్రధాన నాయకులు, ప్రజాప్రతినిధులు మంగళవారం మంత్రి పయ్యావుల కేశవ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. నాయకులతోపాటు పెద్ద ఎత్తున ఆ పార్టీ కార్యకర్తలు కూడా టీడీపీలో చేరారు. విడపనకల్లు జడ్పిటిసి సభ్యుడు హనుమంతు, ఆ పార్టీ మండల అధ్యక్షుడు బసన్న, వజ్రకరూరు జడ్పిటిసి సభ్యురాలు తేజస్విని, ఆమె భర్త వసికేరి రమేష్, కూడేరు జడ్పిటిసి సభ్యురాలు అశ్విని, ఆమె భర్త తుప్పటి హరీష్, బెళుగుప్ప మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు పెద్దన్న మంత్రి పయ్యావుల కేశవ్ సమక్షంలో టీడీపీ



కండువా కప్పుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలలోనే జరుగుతున్న అభివృద్ధిని చూసి టీడీపీ వైపు ఆకర్షితులైనట్లు పార్టీలో చేరిన నేతలు చెబుతున్నారు. ప్రత్యేకించి ఉరవకొండ నియోజకవర్గాన్ని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రగతిపథంలో పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో పయ్యావుల నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించుకుని వైఎస్ఆర్సిపిని వీడినట్లు వివరించారు. నాయకులతోపాటు పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, ఆ పార్టీ శ్రేణులు మంత్రి కేశవ్ సమక్షంలో టిడిపిలో చేరారు. పార్టీలోకి వచ్చిన నేతలు, కార్యకర్తలను మంత్రి సాదరంగా ఆహ్వానించారు. నియోజకవర్గాన్ని అందరి సహకారంతో సమిష్టిగా అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్బంగా మంత్రి పిలుపునిచ్చారు. గత 5 ఏళ్లలో రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి అరాచక పాలన చూసిన... అనంతరం ఏర్పడిన ఎన్డీఏ ఆరు నెలల పాలనను ప్రజలు భేరేజీ వేసుకుంటున్నారని.. ఆరు నెలలలోనే రాష్ట్రం పురోగతి దిశగా అడుగులు వేస్తున్నదని మంత్రి వివరించారు. విజనరీ లీడర్ చంద్రబాబు ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రం భవిష్యత్తులో అభివృద్ధి వైపు దూసుకుపోతుందని పయ్యావుల తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వోద్యోగులపై దాడులకు పాల్పడితే సహించేది లేదు

## ◆మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హెచ్చరిక

కడప (చైతన్యరథం): ప్రభుత్వ ఉద్యోగులపై దాడులకు పాల్పడితే సహించేది లేదని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. కడప రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీఓ జవహర్ బాబును మంగళవారం మంత్రి మండిపల్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మాట్లాడుతూ... వైసిపి నాయకులు, గుండాలు గతంలో ప్రభుత్వ అధికారులపై దాడులకు పాల్పడడం అలవాటుగా మారిందని ఇకనుంచి అలాంటి సంఘటనలు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ అధికారులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని అధికారులు వైసీపీ నాయకులకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. సంఘటన గురించి ఎలాంటి అధైర్య పడవద్దని.. ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని మంత్రి తెలిపారు.

# సమష్టిగా కృషి చేశాం.. విజయాలు సాధించాం!

◆2025లోనూ వికసిత్ భారత్ దిశగా అడుగులు

◆పీఎం నరేంద్ర మోదీ స్పష్టీకరణ



న్యూఢిల్లీ: సమష్టిగా ప్రయత్నించాం.. విజయాలు సాధించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆనందం వ్యక్తం చేశారు. నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ తరుణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలను ప్రజలతో పంచుకున్నారు. సమష్టిగా కృషిచేసి 2024లో అనేక విజయాలు అందుకున్నామని, 2025లో మరింత కష్టపడి 'వికసిత్ భారత్' కలలను సాకారం చేసుకుందామని పిలుపునిచ్చారు. దేశం ఈ ఏడాది కాలంలో సాధించిన విజయాలను వివరిస్తూ ఒక వీడియోను షేర్ చేశారు.

భారతదేశం అనేక రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిన సంవత్సరం 2024 అని ప్రధాని తెలిపారు. గ్రామీణ విద్యుద్దీకరణ, ఫైనాన్షియల్ ఇన్క్లూజన్, డిజిటల్ కనెక్టివిటీ, లింగ సమానత్వం వంటి అంశాల్లో ఈ ఏడాది అసాధారణ ప్రగతిని సాధించామని అన్నారు. భారతదేశ విధానాలు, కార్యక్రమాలతో దేశంలో నిలకడైన మార్పులు వచ్చాయని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ-పట్టణ అసమతౌల్యత తొలగిందన్నారు. గ్రామీణ భారతంలోని ప్రజల స్థితిగతులను మెరుగుపరచడంపై ఈ ఏడాది ప్రధానంగా దృష్టిసారించామని అన్నారు. పీఎం జన్ధన్ యోజనతో సహా అనేక పథకాలు సానుకూల ఫలితాలనిచ్చాయని, 54 కోట్ల ఫస్ట్ టైమ్ బ్యాంక్ హోల్డర్లు ఫార్మల్ బ్యాంకింగ్ విధానంలోకి వచ్చారని చెప్పారు. పీఎం ఆవాస్ యోజనతో గ్రామీణ హౌసింగ్ ముఖచిత్రమే మారిపోయిందని, 3.2 కోట్లకు పైగా గృహాలు మంజూరు చేయగా, 2.7 కోట్ల గృహాలు పూర్తయ్యాయని వివరించారు. లబ్ధిదారులలో 74 శాతం మహిళలే ఉన్నారని చెప్పారు. గ్రామీణ విద్యుద్దీకరణతో గ్రామాల్లో పదేపదే విద్యుత్ సరఫరా అంతరాయాలకు తెరపడిందన్నారు.

దేశవ్యాప్తంగా ప్రతి గ్రామానికి ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చేలా ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేసిందని మోదీ తెలిపారు. 6 లక్షల గ్రామాలకు 4జి కనెక్టివిటీ వచ్చిందన్నారు. 'ఇండియా గ్రోత్ స్టోరీ'లో గ్రామీణ భారతం ఇప్పుడు చురుకైన భాగస్వామ్యం కలిగి ఉందన్నారు. విధాన నిర్ణయాలు, పాలనలో మహిళల భాగస్వామ్యం కూడా పెరిగిందన్నారు. శాసనసభలు, పంచాయతీల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగిందని, ఓటింగ్లో పాల్గొంటున్న మహిళల శాతం కూడా పెరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యూపీఐ) ఈ ఏడాది గణనీయంగా పెరిగినట్టు చెప్పారు. 2017లో 400 మిలియన్ లావాదేవీలు జరగ్గా, 2024లో 170 బిలియన్ లావాదేవీలు జరిగాయన్నారు. ఈ ఏడాది ఒక్క అక్టోబర్లోనే రికార్డు స్థాయిలో 500 మిలియన్ లావాదేవీలు జరిగినట్టు తెలిపారు.

పారిశుద్యం, ప్రజారోగ్యం విషయంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఎంతో ప్రగతి సాధించామన్నారు. 2021లో ఒకే రోజు 25 మిలియన్ కోవిడ్-19 వ్యాక్సిన్లు వేశామని చెప్పారు. వ్యాక్సిన్ పంపిణీలో కూడా గ్లోబల్ లీడర్గా భారత్ నిలిచిందని చెప్పారు. ఆపన్న దేశాలకు 300 మిలియన్ వ్యాక్సిన్లు ఎగుమతి చేశామని తెలిపారు.

మౌలిక వసతుల కల్పన ఊపందుకుందని, 66 ఏళ్లలో 91,000 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు నిర్మిస్తే, తమ ప్రభుత్వం గత పదేళ్లలో మరో 54,000 కిలోమీటర్ల నెట్వర్క్ను విస్తరించిందని మోదీ తెలిపారు. ఆర్థిక వృద్ధి, కనెక్టివిటీ, వాణిజ్యం, ఉద్యోగ అవకాశాలు దేశవ్యాప్తంగా పెరగడానికి ఈ చర్యలు దోహదపడ్డాయని చెప్పారు. గత దశాబ్ద కాలంలో 1.5 లక్షలకు పైగా స్టార్టప్లు రిజిస్టర్ అయ్యాయని అన్నారు. ప్రభుత్వ ఆర్థిక విధానాలతో మార్కెట్ నుంచి సానుకూల స్పందన రావడంతో పాటు రిటైల్ ఇన్వెస్టర్ల బేస్ పెరిగిందన్నారు. మ్యూచ్యువల్ ఫండ్స్ ద్వారా ఫైనాన్షియల్ మార్కెట్లో ప్రజల భాగస్వామ్యం పెరగడం కూడా ఇండియాస్ గ్రోత్ స్టోరీని, దీర్ఘ కాలిక అవకాశాలను ప్రతిబింబిస్తోందని అన్నారు. 'వికసిత్ భారత్' దిశగా 2025లోనూ మరింత ముందుకు అడుగులు వేయడం ద్వారా 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశం కలను సాకారం చేద్దామని ప్రధాని మోదీ అభిలషించారు.



అన్నా వర్సిటీలో విద్యార్థినిపై అత్యాచారం

## 3న మధురై నుండి చెన్నై వరకు బీజేపీ నిరసన ర్యాలీ

చెన్నై: ఇటీవల అన్నా యూనివర్సిటీలో విద్యార్థినిపై అత్యాచార ఘటన జరిగిన సంగతి తెలిసిందే. ఈ దారుణ ఘటనకు వ్యతిరేకంగా బీజేపీ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తోంది. బాధితురాలికి న్యాయం చేసేందుకు పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీకి పిలుపునిచ్చింది. మధురై నుంచి చెన్నై వరకు దాదాపు 450 కిలోమీటర్ల మేర ర్యాలీ చేపట్టనున్నట్లు బీజేపీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు కె. అన్నామలై వెల్లడించారు. ఈ కేసులో నిందితులు డీఎంకేకు చెందినవారని, అందుకే ఈ విషయాన్ని దాచిపెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. మహిళలపై అకృత్యాలను నిరసిస్తూ బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ఉమరాతి రాజన్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జనవరి 3న ప్రారంభం కానుంది. ఈ ర్యాలీ చెన్నైకి చేరుకున్న అనంతరం మహిళా విభాగం తమ డిమాండ్లపై గవర్నర్కు వినతిపత్రం అందజేయనుందని అన్నామలై తెలిపారు. అన్నా వర్సిటీలోని క్యాంపస్లో ఇటీవల 19 ఏళ్ల విద్యార్థినిపై లైంగిక దాడి ఘటన రాజకీయ ప్రకంపనలు రేపుతోంది. ఈ దారుణంపై విపక్షాలతో పాటు పౌర సమాజం నుంచి నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో ఒకరిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో నిందితుడు అధికార డీఎంకేకు చెందిన వ్యక్తి అంటూ పలువురు చేస్తున్న ఆరోపణల్ని ఆ పార్టీ ఖండించింది. ఇదిలావుండగా తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం మహిళలకు భద్రత కల్పించడం లేదని అన్నామలై ఆరోపిస్తున్నారు. అన్నా విశ్వవిద్యాలయంలో విద్యార్థినిపై అత్యాచార ఘటనకు వ్యతిరేకంగా ఇటీవల ఆయన కోవైలో తన ఇంటి ఎదుట కొరడాతో కొట్టుకుంటూ నిరసన తెలిపారు. డీఎంకే ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకూ పాదరక్షలు ధరించబోనంటూ ఆయన శపథం చేశారు.

మన్మోహన్ సింగ్ సతీమణి గురుశరణ్ కౌర్కు

## జడ్ప్లస్ భద్రత కొనసాగింపు

న్యూఢిల్లీ: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో ఆయన భార్యకు జడ్ ప్లస్ భద్రత కొనసాగించడంపై కేంద్ర ప్రభుత్వం మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. మన్మోహన్ సింగ్ భార్య గురుశరణ్ కౌర్కు జడ్ ప్లస్ భద్రతను ఇకపై కొనసాగించాలని నిర్ణయించినట్లు కేంద్ర ప్రభుత్వం మంగళవారం స్పష్టం చేసింది. గురుశరణ్ కౌర్ విషయంలో జెడ్ ప్లస్ కేటగిరీ కింద సీఆర్పీఎఫ్ రక్షణ కొనసాగిస్తుందని వెల్లడించింది. అయితే ఆమె ప్రాణాలకు ముప్పునకు సంబంధించిన అంశంపై సమీక్ష తర్వాత నిర్వహిస్తామని తెలిపింది. ఈ రక్షణలో ఉన్నవారందరికీ భద్రత కొనసాగుతుందని వెల్లడించింది. సాధారణ ప్రక్రియలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది.



## ఈ ఏడాదంతా ఎన్నో కష్టాలు పడ్డాం

◆క్షమించండి.. మణిపూర్ సీఎం బీరేన్ సింగ్



ఇంఫాల్: రాష్ట్రంలో జాతుల మధ్య వైరంతో అల్లకల్లోల పరిస్థితులు తలెత్తి ఎన్నో కష్టనష్టాలను చవిచూశామని మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఉద్రిక్త పరిస్థితులపై సీఎం బీరేన్సింగ్ తాజాగా స్పందించారు. ఈ ఏడాదంతా దురదృష్టకరంగా గడిచిందని, అందుకు రాష్ట్ర ప్రజలను క్షమాపణలు కోరారు.

"ఈ ఏడాది అంతా ఎంతో కష్టంగా గడిచిపోయింది. చాలామంది తమ కుటుంబ సభ్యులను కోల్పోయారు. మరికొందరు వారి ఇళ్లను వదిలి వెళ్లాల్సి వచ్చింది. 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ పరిస్థితిపై విచారం వ్యక్తం చేస్తున్నాను. గత మే నుంచి నేటి వరకు రాష్ట్రంలోని పరిణామాల విషయంలో ప్రజలను క్షమాపణలు కోరుతున్నా" అని సీఎం మంగళవారం మీడియా ఎదుట పేర్కొన్నారు.

"రాష్ట్రంలో 12 వేలకు పైగా ఎఫ్ఐఆర్లు నమోదయ్యాయి. 625 మంది నిందితులు అరెస్టయ్యారు. 5,600 ఆయుధాలు, 35 వేల మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గత మూడు, నాలుగు నెలలుగా రాష్ట్రంలో శాంతి నెలకొనడాన్ని చూస్తూనే ఉన్నాం. మణిపూర్ క్షేమం కోసం తగిన భద్రతా సిబ్బందిని కేంద్ర ప్రభుత్వం పంపింది. అంతేకాకుండా.. నిర్వాసితుల కోసం నిధులను సమకూర్చింది. త్వరలో గృహ నిర్మాణాలు చేపడతాం. వచ్చే ఏడాది నుంచి శాంతి స్థాపన జరుగుతుందని ఆశిస్తున్నా" అని విశ్వాసం వ్యక్తం చేశారు.

"రాష్ట్రంలోని అన్ని కమ్యూనిటీ ప్రజలకు ఒక్క విషయాన్ని చెప్పాలనుకుంటున్నా. ఇప్పటివరకు మణిపూర్లో జరిగిన తప్పిదాలను క్షమించి, చేదు జ్ఞాపకాలను మర్చిపోదాం. రాష్ట్ర అభివృద్ధి కోసం కొత్తగా మన జీవితాలను ప్రారంభిద్దాం. అన్ని జాతుల వారు కలిసికట్టుగా జీవించాలని విజ్ఞప్తి చేస్తున్నా" అని సీఎం పేర్కొన్నారు. ఇదిలావుండగా గతేడాది మే నెలలో మణిపూర్లోని కుకీ, మైతేయి తెగల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఇందులో ఇప్పటి వరకు 225 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో చాలామంది ఇప్పటికీ సహాయ కేంద్రాలలో తలదాచుకుంటున్నారు. ఈ క్రమంలోనే బీరేన్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## రైతు నేత దల్లేవాల్కు వైద్యం అందించాలి

◆పంజాబ్ సర్కార్కు సుప్రీం మరింత గడువు



న్యూఢిల్లీ: అన్నదాతల డిమాండ్ల సాధన కోసం రైతు నేత జగ్జిత్ సింగ్ దల్లేవాల్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష మంగళవారం 36వ రోజుకు చేరుకుంది. ఆయనకు వైద్య సహాయం అందించాలంటూ పంజాబ్ సర్కార్కు సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. అయితే అందుకు తాము చేస్తున్న ప్రయత్నాలను పంజాబ్ ప్రభుత్వం వివరిస్తూ తమకు మరింత గడువు ఇవ్వాలని కోరడంతో అత్యున్నత న్యాయస్థానం అంగీకరించింది. తదుపరి విచారణను జనవరి 2వ తేదీకి వాయిదా వేసింది.

దల్లేవాల్ ఆరోగ్య పరిస్థితి, పంజాబ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై జస్టిస్ సూర్యకాంత్, సుధాన్షు ధులియాతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం సమీక్షించింది. పంజాబ్ ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ గుర్మీందర్ సింగ్ హాజరయ్యారు. కోర్టు డిసెంబర్ 20న ఇచ్చిన ఆదేశాలు అమలుకు మరో మూడు రోజులు సమయం ఇవ్వాలని కోరారు. దల్లేవాల్ను సమీప ఆసుపత్రికి తరలించేందుకు నిరసన దీక్షా శిబిరం వద్ద రైతు నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నట్టు చెప్పారు. వైద్య సహాయం అందిస్తామని ఈనెల 29న వైద్యుల బృందం చెప్పినప్పటికీ దల్లేవాల్ నిరాకరించారని, బలవంతంగా తరలిస్తే ఇరువైపులా సమస్యలు తలెత్తవచ్చని గుర్మీందర్ కోర్టుకు విన్నవించారు. దీనికోసం మరింత సమయం ఇవ్వాలని కోర్టును కోరారు. అందుకు అంగీకరించిన న్యాయస్థానం తదుపరి విచారణను జనవరి 2వ తేదీకి వాయిదా వేసింది.

పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం సహా పలు డిమాండ్లతో పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోని ఖనౌరి శిబిరం వద్ద దల్లేవాల్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. దీనిపై డిసెంబర్ 28న సుప్రీంకోర్టు విచారణ జరిపి పంజాబ్ సర్కార్పై మండిపడింది. దల్లేవాల్కు వైద్య సాయం అందకుండా రైతులు అడ్డుపడటం సరికాదని పేర్కొంది. డిసెంబర్ 31వ తేదీలోగా దల్లేవాల్ను ఒప్పించి ఆసుపత్రికి తరలించాలని ఆదేశించింది. అవసరమైతే కేంద్రం సాయం తీసుకోవాలని కూడా సూచించింది.

## నాకు నువ్వు.. నీకు నేను!



ఉత్తరకొరియా–రష్యాల మధ్య స్నేహం రోజురోజుకీ బలపడుతోంది. ఈక్రమంలో మాస్కోతో తమ సంబంధాలు మరింత బలపడతాయని ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు రాసిన లేఖలో కిమ్ వెల్లడించినట్లు స్థానిక మీడియా పేర్కొంది. పుతిన్‌తోపాటు రష్యన్లకు, దేశ బలగాలకు కిమ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రష్యాతో తమ దేశ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పటిష్టం చేస్తామన్నారు. అంతేకాకుండా.. 2025లో నియో నాజీయిజాన్ని ఓడించి రష్యా సైన్యం, ప్రజలు విజయాన్ని దక్కించుకోవాలని కిమ్ ఆకాంక్షించారు. ఈ ఏడాది.. మాస్కోలో కిమ్.. ఉత్తర కొరియాలో పుతిన్ పర్యటించిన సంగతి తెలిసిందే. 24 ఏళ్లలో తొలిసారిగా ఉ.కొరియాలో రష్యా అధ్యక్షుడు పర్యటించారు. ఈ సందర్భంగా ఇరు దేశాలు పలు ఒప్పందాలపై సంతకాలు చేశాయి. శత్రుదేశం దాడి చేస్తే ఈ రెండు ఒకదానికొకటి సహకరించుకునేలా రక్షణ ఒప్పందం కుదుర్చుకున్నాయి. మరోవైపు ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో మాస్కోకు కిమ్ అండగా నిలిచారు. 10వేల మంది కిమ్ సైనికులు రష్యా తరపున యుద్ధంలో పోరాడుతున్నారు. మాస్కోలో వీరికి ప్రత్యేక శిక్షణ ఇప్పించి కదన రంగంలోకి దింపినప్పటికీ.. భాష సమస్య కారణంగా కొరియన్ సేనలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉక్రెయిన్ బలగాల చేతుల్లో హతమవుతున్నట్లు కథనాలు వస్తున్నాయి. మరోవైపు.. రష్యా–ఉ.కొరియా దేశాల మధ్య స్నేహం పాశ్చాత్య దేశాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

## ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణి దాడులు



ఉక్రెయిన్‌పై రష్యా దాడుల ఉధృతి కొనసాగుతోంది. కొత్త సంవత్సరం సమీపిస్తున్న వేళ ఉక్రెయిన్‌పై భారీస్థాయిలో బాలిస్టిక్ క్షిపణులతో మరోసారి విరుచుకుపడింది. కీవ్‌తోపాటు మరికొన్ని ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని రష్యా భారీగా క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వైమానిక దళ అధికారులు పేర్కొన్నారు. ఈ దాడుల్లో షోస్ట్కా నగరానికి సమీపంలో ఉన్న పలు నివాస భవనాలు, పాఠశాలలు, వైద్యసదుపాయాలు దెబ్బతిన్నాయని వెల్లడించారు. కాగా రష్యా దాడుల్లో తమ దేశంలోని దాదాపు సగం మౌలిక సదుపాయాలు నాశనమయినట్లు అధికారులు పేర్కొన్నారు. పలు పాశ్చాత్య మిత్రదేశాలు తమకు వాయు రక్షణ వ్యవస్థలను అందించాయని తెలిపారు. వాటి సహాయంతో రష్యా డ్రోన్లను ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. కాగా ఉక్రెయిన్ ప్రయోగించిన 68 డ్రోన్లను మంగళవారం తెల్లవారుజామున కూల్చివేసినట్లు రష్యా అధికారులు పేర్కొన్నారు. డ్రోన్ శకలాలు చమురు డిపో భూభాగంలో పడడంతో మంటలు చెలరేగాయని అన్నారు. రష్యా గత కొన్ని నెలలుగా ఉక్రెయిన్‌లోని మౌలికసదుపాయాలపై భారీ దాడులు చేస్తోంది. క్రిస్మస్ పర్వదినాన కూడా ఉక్రెయిన్‌లోని పలు విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని పుతిన్ సేనలు విరుచుకుపడ్డాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ పేర్కొన్నారు.

## పాకిస్థాన్‌లో భగత్‌సింగ్ గ్యాలరీ

పంజాబ్ ప్రభుత్వం కీలక నిర్ణయం

పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్‌ను 93ఏళ్ల క్రితం విచారించిన చారిత్రక పూంఛ్ హౌస్‌లోని 'భగత్‌సింగ్ గ్యాలరీ'ని పర్యాటకుల కోసం అందుబాటులోకి తీసుకొచ్చింది. భగత్‌సింగ్ జీవితం, స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించిన చిత్రాలు, లేఖలు, వార్తాపత్రికలు, విచారణ వివరాలు, ఇతర పత్రాలు ఆ గ్యాలరీలో ప్రదర్శనకు ఉంచారు. పంజాబ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జహీద్ అక్తర్ జమాన్ సోమవారం ఈ గ్యాలరీని ప్రారంభించారు. స్వాతంత్ర్య పోరాటంలో భగత్‌సింగ్ పోరాట ఘట్టాలను ప్రదర్శనకు ఉంచినట్లు అక్తర్ జమాన్ పేర్కొన్నారు. పాకిస్థాన్ పంజాబ్ ప్రభుత్వం తొలిసారిగా 2018లో భగత్‌సింగ్ కేసు ఫైలుకు సంబంధించిన కొన్ని రికార్డులను ప్రదర్శించింది. అందులో అతడికి ఉరిశిక్ష అమలు, కొన్ని లేఖలు, ఫొటోలు, వార్తాపత్రికల క్లిప్పింగులు ఇతర అంశాలున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడన్న నేరంపై భగత్ సింగును 23 ఏళ్ల వయస్సులో బ్రిటిష్ ప్రభుత్వం మార్చి 23, 1931న లాహోర్‌లో ఉరితీసింది.

బ్రిటిష్ పోలీస్ అధికారి జాన్ పి సాండెర్సును హత్య చేశారన్న నేరాభియోగంపై భగత్‌సింగ్‌తోపాటు రాజ్‌గురుపై అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం కేసులు నమోదు చేసింది. ఈ కేసుకు సంబంధించిన పలు పత్రాలను తాజాగా పాక్ పంజాబ్ ప్రభుత్వం గ్యాలరీలో ఉంచింది.



భగత్‌సింగ్ దళంలో సుమారు 24–25మంది సభ్యులు ఉండేవారు. వీళ్లంతా దేశంలోని పలు ప్రాంతాలకు వెళ్లి ఉద్యమాలు చేపట్టారు. వీళ్లని బ్రిటిష్ పోలీసు బలగాలు, ఏజెన్సీలు ఎలా పసిగట్టాయి. వారి లింకును ఎలా ఛేదించాయన్న వివరాలకు సంబంధించిన దస్త్రాలను కూడా గ్యాలరీలో ఉంచారు. మంగళవారం భగత్‌సింగ్ మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ అడ్వకేట్ ఇంతియాజ్ రషీద్ ఖురేషీ మాట్లాడుతూ.. ఈ గ్యాలరీకి 'షాద్మన్ చౌక్ ' నామకరణం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు.

## సిరియాలో సగం మంది పిల్లలు బడి బయటే

### 'సేవ్ ద చిల్డ్రన్' సంస్థ వెల్లడి

దాదాపు 14 ఏళ్ల అంతర్యుద్ధం కారణంగా సిరియాలో బషర్ అల్–అసద్ ప్రభుత్వం పడిపోయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆ దేశం తిరుగుబాటుదారుల చేతుల్లో ఉంది. తాజాగా 'సేవ్ ద చిల్డ్రన్' సంస్థ అక్కడ చేసిన ఓ సర్వేలో దేశంలోని సగంమంది చిన్నారులు పాఠశాల విద్యకు దూరంగానే ఉన్నారని తేలినట్లు పేర్కొంది. 14 ఏళ్ల అంతర్యుద్ధం నేపథ్యంలో సగం మంది చిన్నారులు బయటే ఉన్నారని తెలిపింది. ప్రస్తుతం 37 లక్షల మంది పిల్లలను బడిబాట పట్టించాల్సి ఉందని ఛారిటీ డైరెక్టర్ రాషా ముహ్రెజ్ పేర్కొన్నారు. అంతేకాక ఎన్నోఏళ్లుగా జరుగుతున్న యుద్ధాల జ్ఞాపకాల నుంచి వారు బయట పడేందుకు చిన్నారులకు మానసిక సహాయం కూడా అవసరమని గుర్తించామన్నారు. బషర్ అల్–అసద్ ప్రభుత్వం పతనం తర్వాత విదేశాల్లో ఉన్న సిరియన్లు స్వదేశానికి వస్తున్నందున అక్కడి పాఠశాలలను వారికి ఆశ్రయం కోసం వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఆరు నెలల్లో దాదాపు 10లక్షల మంది సిరియన్ శరణార్థులు స్వదేశానికి తిరిగి వచ్చే అవకాశం ఉంద



ని ఐక్యరాజ్యసమితి శరణార్థి విభాగం అంచనా వేసిందని ఇదే జరిగితే.. అక్కడి విద్యార్థులు పాఠశాలలకు పూర్తిగా దూరమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. అసద్ సపాలనలోనూ సిరియా ఆర్థికవ్యవస్థ పతనం కావడం, ప్రజలకు మౌలిక సదుపా యాలు కల్పించకపోవడం వల్ల పిల్లలు విద్య, వైద్యం, రక్షణ, ఆశ్రయంవంటి ప్రాథమిక హక్కు లను కోల్పోయారని అన్నారు. ఇప్పుడు వారు తిరిగి పాఠశాలలకు వచ్చేలా తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. "ప్రపంచ బ్యాంకు ఇటీవల తెలిపిన వివరాల ప్రకారం సిరియాలో నలుగురిలో ఒకరికంటే ఎక్కువ మంది ప్రజలు అత్యంత పేదరికంలో జీవిస్తున్నారు. 2023 ఫిబ్రవరిలో సంభవించిన ఘోరమైన భూకంపం అక్కడి వారిని మరింత కుంగదీసింది. యుద్ధ సమయంలో పెరిగిన చాలామంది పిల్లలు హింస,మరణాలను స్వయంగా ఎదుర్కోవడం వల్ల వారి మానసిక స్థితిపై తీవ్రప్రభావం పడింది' అని ముహ్రెజ్ అన్నారు.

## మిస్టరీ వీడని కరోనా.. కొవిడ్ మూలాలపై చైనాది పాతపాటే!




యావత్ ప్రపంచాన్ని కకావికలం చేసిన కరోనా వైరస్ మూలాలపై మిస్టరీ వీడలేదు. ఈ మహమ్మారికి సంబంధించి మరింత సమాచారాన్ని ఇవ్వాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పదే పదే కోరుతున్న తరుణంలో చైనా తాజాగా స్పందించింది. తమవద్ద ఉన్న కోవిడ్ సమాచారం, పరిశోధనా ఫలితాలను అంతర్జాతీయ సమాజంతో ఇప్పటికే పంచుకున్నామని వెల్లడించింది. అంతేకాకుండా కరోనా మూలాలపై ఇతర దేశాల్లోనూ పరిశోధనలు జరగాలని అభిప్రాయపడింది.

"కరోనా మూలాలకు సంబంధించి అంతర్జాతీయ స్థాయిలో అనేక ఆధారాలు వెలువడుతున్నాయి. అందు కే ఈ వ్యాధి ఎక్కడ నుంచి వచ్చిందన్న అంశం అంత ర్జాతీయ కోణంలో ఉండాలి. వీటి పరిశోధనలను మరింత కొనసాగించేందుకు అన్ని భాగస్వామ్యపక్షాల తో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాం" అని చైనా విదేశాంగ అధికార ప్రతినిధి మావో నింగ్ మంగళ వారం పేర్కొన్నారు. చైనాలోని వుహాన్ మునిసిపాలి టీలో డిసెంబర్ 31, 2019న తొలిసారిగా కొన్ని నిమో నియా కేసులు బయటపడ్డాయి.ఆ తర్వాత అవి కరోనా వైరస్‌గా నిర్ధరించారు. వాటి మూలాలు వుహాన్‌లో ఉన్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడించినప్పటికీ.. చైనా మాత్రం స్పష్టమైన సమాచారం ఇవ్వలేదు.

కోవిడ్ మూలాలకు సంబంధించిన సమాచారాన్ని అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం చైనాను కోరుతోంది. దేశాల మధ్య పారదర్శకత, సమాచార మార్పిడి, సహకారం లేకుండా భవిష్యత్తులో మహమ్మారుల నిర్మూలన, సంసిద్ధత కష్టమని పేర్కొంది. ఇదే విషయంపై డిసెంబర్ 30న కూడా మరోసారి చైనాను కోరిన డబ్ల్యూహెచ్వో.. ఇది నైతిక, శాస్త్రీయ ఆవశ్యకత అని పేర్కొంది.

### ఎనిమిదేళ్ల ఫైట్ తర్వాత 'బ్రాంజిలీనా'కు విడాకుల సెటిల్మెంట్

కలిసున్నంతకాలం సూపర్ కపుల్ అనిపించుకున్న ఏంజెలినా జోలీ, బ్రాడ్‌పిట్.. విడిపోయిన తర్వాత కూడా వార్తల్లో నిలిచారు. కొన్నేళ్ల క్రితమే వివాహబంధాన్ని తెంచుకున్నవారు ఆస్తులు, పిల్లల కస్టడీ విషయంలో సుదీర్ఘ పోరాటం చేస్తున్నారు. హాలీవుడ్ చరిత్రలోనే అత్యంత వివాదాస్పదంగా మారిన విడాకుల ప్రక్రియపై తాజాగా ఓ అవగాహనకు వచ్చారు. డైవోర్స్ సెటిల్మెంట్ తుదిదశకు చేరుకుందని ఏంజెలినా తరపు న్యాయవాది వెల్లడించారని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. "ఎనిమిదేళ్ల క్రితం.. ఏంజెలినా జోలీ విడాకుల కోసం పిటిషన్ వేశారు. బ్రాడ్‌పిట్‌తోపాటు కలిసి కొనుగోలు చేసిన ఆస్తులను వదిలేసి జోలీ, పిల్లలు వేరుగా ఉంటున్నారు. అప్పటినుంచి కుటుంబంలో ప్రశాంతత నెలకొల్పేందుకు ఆమె ప్రయత్నించారు. ఈ సుదీర్ఘ పోరాటంతో ఆమె అలసిపోయారు" అని లాయర్ జేమ్స్ సిమోన్ తెలిపారు. అయితే ఇద్దరి మధ్య కుదిరిన ఒప్పందానికి సంబంధించిన దస్త్రాలు ఇంకా కోర్టులో ఫైల్ కాలేదు. ఏంజెలినా జోలీ– బ్రాడ్పిట్ కలిసి ఉన్నప్పుడు హాలీవుడ్‌లో 'బ్రాంజలీనా'గా పాపులర్. 12 ఏళ్లపాటు రిలేషన్, పెళ్లి తర్వాత 2016లో విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. 2019లో వారిద్దరూ విడిపోయినట్టు తీర్పు వచ్చినప్పటికీ.. ఆస్తుల పంపకం, పిల్లల కస్టడీ విషయంలో మాత్రం ఇద్దరు కోర్టు మెట్లెక్కారు. వీరికి ఆరుగురు సంతానం. వీరిలో ముగ్గురిని దత్తత తీసుకున్నారు.


### సోషల్ మీడియా ఓనర్లకు ఛాన్సివ్వొద్దు మస్క్‌కు జర్మనీ ఛాన్సలర్ కౌంటర్

ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో సోషల్ మీడియా అధినేతలు నిర్ణయించకుండా చూసుకోవాలని జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్ వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరి 23న జరిగే ఎన్నికల్లో పూర్తిగా జర్మన్ ప్రజల ప్రమేయం మాత్రమే ఉండాలని పిలుపునిచ్చారు. అతివాద పార్టీ ఆల్టర్ నేటివ్ ఫర్ డొచ్లాండ్‌కు టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో ఈ స్పందన వచ్చింది. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని షోల్జ్ టెలివిజన్ ప్రసంగం చేశారు.

జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్ పార్లమెంటు విశ్వాసం కోల్పోయిన విషయం తెలిసిందే. 733మంది సభ్యులు ఉన్న సభలో ఇటీవల ఓటింగ్ జరగ్గా.. ఆయనకు అనుకూలంగా కేవలం 207 ఓట్లే వచ్చాయి. వ్యతిరేకంగా 394 మంది ఓటేశారు. మెజారిటీకి 367ఓట్లు అవసరం. దాంతో అక్కడ ముందస్తు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 23న ఈ పోలింగ్ జరగనుంది. ఛాన్సలర్‌గా షోల్జ్ తాత్కాలిక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీకి మస్క్ మద్దతు ఇవ్వడంపై ఆయన స్పందించారు. కుబేరుడి పేరు ప్రస్తావించకుండా ఎన్నికల్లో అవకతవకలను నిరోధించాలని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే నకిలీ సమాచారంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అది దేశానికి ప్రమాదకరమని హెచ్చరించారు.

# జస్‌ప్రీత్ బుమ్రాకు అరుదైన గౌరవం..!

## టీమ్ ఆఫ్‌ది ఇయర్‌కు కెప్టెన్‌గా ఎంపిక చేసిన క్రికెట్ ఆస్ట్రేలియా




ఇండియా స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా అరుదైన గౌరవం దక్కింది. క్రికెట్ ఆస్ట్రేలియా జస్‌ప్రీత్ బుమ్రాను టీమ్ ఆఫ్‌ది ఇయర్‌కు కెప్టెన్‌గా ఎంపిక చేసింది. అతను 2024లో 71 వికెట్లతో వికెట్ టేకర్స్ జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. మూడు ఫార్మాట్లలో 84 వికెట్లతో 2024లో అత్యధిక వికెట్లు తీసిన ఆటగాళ్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. 2024లో అంతర్జాతీయంగా అత్యధిక వికెట్లు తీసిన రెండో ఆటగాడు వనిందు హసరంగా కేవలం 64 వికెట్లు మాత్రమే తీశాడు.

ఇద్దరి మధ్య 22 వికెట్ల తేడా ఉంది. 11 సంవత్సరాల తర్వాత భారత్‌కు ఐసీసీ ట్రోఫీని అందించిన వారిలో బుమ్రా కీలకంగా ఉన్నాడు.

జూన్‌లో జరిగిన 2024 ఐసీసీ టీ20 ప్రపంచ కప్ బుమ్రా సత్తా చాటాడు. 2024–25 బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాతో జరిగిన మొదటి టెస్టులో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. అంతే కాదు జట్టుకు విజయాన్ని అందించాడు. పెర్త్ టెస్ట్‌లో ఆస్ట్రేలియాపై ఇండియా 295 పరుగులు తేడాతో విజయం సాధించింది.

ఈ మ్యాచ్‌లో బుమ్రా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికైన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగు టెస్టుల్లో బుమ్రా 30 వికెట్లు పడగొట్టాడు. ఈ సిరీస్‌లో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్ గా ఉన్నాడు. ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ 20 వికెట్ల మాత్రమే తీశాడు. బుమ్రా కంటే 10 వికెట్ల వెనకాల ఉన్నాడు. బుమ్రా తన ప్రభావవంతమైన బౌలింగ్, అతని జట్టుకు అనుకూలంగా మ్యాచ్‌ను స్వింగ్ చేయగల సామర్థ్యం కారణంగా ఇప్పటికే లెజెండ్ హోదాను సాధించాడు.

బుమ్రాతో పాటు అతని సహచరుడు యశస్వి జైస్వాల్, న్యూజిలాండ్‌కు చెందిన రచిన్ రవీంద్ర, ఇంగ్లండ్‌కు చెందిన జో రూట్, ఆస్ట్రేలియాకు చెందిన జోష్ హేజిల్‌వుడ్, అలెక్స్ కారీ కూడా క్రికెట్ ఆస్ట్రేలియా 2024 అత్యుత్తమ జట్టులో తమ స్థానాన్ని దక్కించుకున్నారు. జైస్వాల్ ఈ ఏడాది 15 మ్యాచ్ ల్లో 1478 పరుగులు చేశాడు. ఇందులో 3 సెచరీలు, 9 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. క్రికెట్ ఆస్ట్రేలియా జట్టులో యశస్వి జైస్వాల్ (భారత్), బెన్ డకెట్, జో రూట్ (ఇంగ్లాండ్), రచిన్ రవీంద్ర (న్యూజిల్యాండ్), హ్యారీ బ్రూక్ (ఇంగ్లాండ్), కమిందు మెండిస్ (శ్రీలంక), అలెక్స్ కారీ (ఆస్ట్రేలియా), మాట్ హెన్రీ (న్యూజిల్యాండ్), జస్‌ప్రీత్ బుమ్రా (కెప్టెన్) (భారత్), జోష్ హేజిల్‌వుడ్ (ఆస్ట్రేలియా), కేశవ్ మహారాజ్ (దక్షిణాఫ్రికా) ఉన్నారు.

# సిడ్నీ టెస్టే చివరిదా!

### రోహిత్ కీలక నిర్ణయం?



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కొంతకాలంగా టెస్టుల్లో ఫామ్ లేమితో తంటాలు పడుతున్నాడు. స్వదేశంలో కివీస్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌లో నిరాశపర్చిన రోహిత్.. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరుగుతున్న బోర్డర్ గావస్కర్ ట్రోఫీ సిరీస్ లోనూ పేలవ ప్రదర్శన చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాలనే డిమాండ్లు వస్తున్నాయి. దీంతో అతను కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సిడ్నీ వేదికగా ఆసీస్‌తో జరిగే ఐదో టెస్టు తర్వాత టెస్టు కెరీరు గుడ్‌బై చెప్పాలని రోహిత్ డిసైడ్ అయినట్లు సమాచారం. ఈ మేరకు జాతీయ మీడియాలో వార్తలొస్తున్నాయి. ఈ విషయం తెలుసుకున్న బీసీసీఐ పెద్దలు, సెలక్టర్లు రోహిత్ మాట్లాడారట. కానీ, రోహిత్ తన మనసు మార్చుకునే అవకాశం లేదని సమాచారం. ఒకవేళ అదృష్టం కలిసొచ్చి టీమ్ ఇండియా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరితే ఆ మ్యాచ్ వరకు నిర్ణయాన్ని వాయిదా వేసుకోవాలని సెలక్టర్లు రోహిత్ను ఒప్పించే ఛాన్స్ ఉంది. దీన్ని బట్టి భారత్ ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్‌కు అర్హత సాధించకపోతే.. సిడ్నీలో కంగారులతో జరిగే ఐదో టెస్టు రోహితు కెరీర్‌లో చివరి టెస్టు అవుతుంది.

**టీమిండియా ఫైనల్ చేరాలంటే..**

మెల్‌బోర్న్ టెస్టులో ఓడి టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో భారత్ ఫైనల్‌కు చేరాలంటే ఎంతో అదృష్టం కలిసి రావాలి. టీమ్ ఇండియా ప్రపంచ ఛాంపియన్ షిప్ ఫైనల్ రేసులో ఉండాలంటే ఆసీస్ సిడ్నీలో జరిగే చివరి టెస్టులో తప్పక గెలవాలి. ఓడినా లేదా డ్రా చేసుకున్నా భారత్ రేసు నుంచి నిష్క్రమిస్తుంది. సిడ్నీ టెస్టులో గెలిచినా భారత్ ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాలి. జనవరి ఆఖర్లో ఆస్ట్రేలియా, శ్రీలంకల మధ్య రెండు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్ను శ్రీలంక 2–0తో కైవసం చేసుకుంటేనే భారత్ ఫైనలు చేరుతుంది. ఒకవేళ భారత్, ఆసీస్ మధ్య చివరి టెస్టు డ్రాగా ముగిసి.. శ్రీలంక 2–0తో కంగారులపై గెలిస్తే లంకేయులు తుది పోరుకు అర్హత సాధిస్తారు. ఆస్ట్రేలియా మిగిలిన మూడు టెస్టుల్లో (భారత్ 1, శ్రీలంకతో 2) ఒక్కటి గెలిచినా ఫైనల్‌కు చేరుకుంటుంది. జనవరి 3 నుంచి ఆసీస్, భారత్ మధ్య ఐదో టెస్టు ప్రారంభం కానుంది.

# బాగా క్రికెట్ ఆడితే పీఆర్ అవసరం రాదు: ధోనీ



సోషల్ మీడియా, పబ్లిక్ రిలేషన్స్(పీఆర్) ప్రచారాలపై టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. బాగా ఆడితే ఎలాంటి పీఆర్ అవసరం లేదన్నాడు. అనామక ఆటగాడిగా భారత క్రికెట్‌లో ఎంట్రీ ఇచ్చిన ధోనీ అసాధారణ ప్రదర్శనతో టీమిండియా కెప్టెన్‌గా ఎదిగాడు.

తన సారథ్యంలో భారత్‌ను మూడు సార్లు విశ్వవిజేతగా నిలబెట్టి ఈ ఘనత సాధించిన తొలి కెప్టెన్‌గా చరిత్రకెక్కాడు. 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్, 2013 ఛాంపియన్స్ ట్రోఫీలో ధోనీ సారథ్యంలోనే టీమిండియా గెలుచుకుంది. దాంతోనే ధోనీకి విపరీతమైన పాపులారిటీ సొంతమైంది.

ప్రపంచవ్యాప్తంగా అతనికి అభిమానులు ఉన్నారు. అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైన ఐదేళ్లు అవుతున్నా అతని చరిష్మా తగ్గడం లేదు. కేవలం ఐపీఎల్‌లో మాత్రమే కొనసాగుతున్న ధోనీ బ్రాండ్ వాల్యూ కోహ్లీతో సమంగా ఉంది.

తాజాగా ఓ ఇంటర్వ్యూలో ధోనీని పీఆర్ మేనేజ్‌మెంట్ గురించి ప్రశ్నించగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'నేనెప్పుడూ సోషల్ మీడియాకు పెద్ద అభిమానిని కాదు. 2004లో నేను అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాను. ఆ సమయంలో ట్విటర్ అప్పుడప్పుడే పాపులర్ అవుతోంది.

ఆ తర్వాత ఇన్‌స్టాగ్రామ్ వచ్చింది. మనం కూడా పీఆర్ క్యాంపెయిన్ చేద్దామని నా మేనేజర్లంతా చెప్పేవారు. అయితే నేను వద్దన్నాను. నేను క్రికెట్ బాగా ఆడితే ఎలాంటి పీఆర్ అవసరం రాదాని వారికి చెప్పాను.'అని ధోనీ చెప్పుకొచ్చాడు.

సోషల్ మీడియా రాజ్యమేలుతున్న ఈతరంలో ప్రతీ ఒక్కరు పీఆర్ మేనేజ్‌మెంట్ చేస్తున్నారు. ముఖ్యంగా రాజకీయ నాయకులు, సినీ, క్రికెట్ సెలెబ్రిటీలు తమ పాపులారిటీని పెంచుకోవడానికి పీఆర్‌లను నియమించుకుంటు న్నారు. సెలెబ్రిటీలకు సంబంధించిన విషయాలను సోషల్ మీడియా, మీడియా వేదికగా ప్రచారం చేయడమే పీఆర్‌ల పని. 2004లో బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌తో ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. ఫస్ట్ మ్యాచ్‌లోనే ధోనీ డకౌటయ్యాడు. వైజాగ్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన వన్డేలో విధ్వంసకర శతకంతో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ఆ క్షణం నుంచి ధోనీ వెనుదిరిగి చూసుకోలేదు. 2019 వన్డే ప్రపంచకప్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన సెమీఫైనల్లో చివరి మ్యాచ్ ఆడాడు. యాదృశ్చికమో ఏమో కానీ ఆ మ్యాచ్‌లో కూడా ధోనీ రనౌటయ్యాడు. 2020 ఆగస్ట్ 15న ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అప్పటి నుంచి కేవలం ఐపీఎల్ మాత్రమే ఆడుతున్నాడు.

# కొత్త ఏడాది 2025లో టీమిండియా షెడ్యూల్ ఇదే!



ఆస్ట్రేలియాతో మెల్‌బోర్న్ టెస్ట్ ఓటమితో ఈ ఏడాది(2024)కి ముగింపు పలికిన టీమిండియా.. సిడ్నీ వేదికగా జరిగే చివరి టెస్ట్‌తో కొత్త ఏడాది(2025)కి స్వాగతం పలకనుంది. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా సిడ్నీ వేదికగా జనవరి 3 నుంచి 7 వరకు ఆఖరి టెస్ట్ జరగనుంది. ఈ సిరీస్ అనంతరం ఇంగ్లండ్‌తో సొంతగడ్డపై పరిమిత ఓవర్ల సిరీస్ ఆడనుంది.

మూడు టీ20లు, మూడు వన్డేల కోసం ఇంగ్లండ్ భారత పర్యటనకు రానుంది. జనవరి 22 నుంచి ఫిబ్రవరి 12 వరకు ఈ పర్యటన సాగనుంది. ఈ సిరీస్ తర్వాత ఫిబ్రవరి 19 నుంచి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. దుబాయ్ వేదికగా భారత్ మ్యాచ్‌లు జరగనున్నాయి. మార్చి 14 నుంచి మే 25 వరకు ఐపీఎల్ 2025 సీజన్ జరగనుంది.

ఐపీఎల్ అనంతరం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ జరగనుంది. భారత్ క్వాలిఫై అయితే ఈ మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత జూన్ 20 నుంచి ఇంగ్లండ్ గడ్డపై ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్‌తోనే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025–27 సైకిల్ ప్రారంభం కానుంది. వచ్చే ఏడాది భారత్ మొత్తం 17 వన్డేలు.. 11 టెస్ట్‌లు ఆడనుంది.

**టీమిండియా 2025 షెడ్యూల్..**

***జనవరి 3 నుంచి 7: సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో చివరి టెస్ట్(బీజీటీ)***

**ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్**

జనవరి 22, తొలి టీ20(కోల్‌కతా)
జనవరి 22, రెండో టీ20(చెన్నై)
జనవరి 28, మూడో టీ20(రాజ్‌కోట్)
జనవరి 31, నాలుగో టీ20(పుణె)
ఫిబ్రవరి–, ఐదో టీ20(ముంబై)
ఫిబ్రవరి 6–తొలి వన్డే(నాగ్‌పూర్)
ఫిబ్రవరి 9–రెండో వన్డే(కటక్)
ఫిబ్రవరి 12–మూడో వన్డే(అహ్మదాబాద్)
ఛాంపియన్స్ ట్రోఫీలో భారత షెడ్యూల్
ఫిబ్రవరి 20– భారత్ వర్సెస్ బంగ్లాదేశ్(దుబాయ్)
ఫిబ్రవరి 23–భారత్ వర్సెస్ పాకిస్థాన్(దుబాయ్)
మార్చి 2– భారత్ వర్సెస్ న్యూజిలాండ్(దుబాయ్)
సెమీస్, ఫైనల్‌కు అర్హత సాధిస్తే ఆ మ్యాచ్‌లు..
మార్చి 14 నుంచి మే 25 వరకు ఐపీఎల్ 2025

**ఐదు టెస్ట్‌ల కోసం ఇంగ్లండ్ పర్యటనకు భారత్**

జూన్ 20–24, తొలి టెస్ట్(లీడ్స్)
జూన్ 2–6, రెండో టెస్ట్(బర్మింగ్‌హామ్)
జూలై 10–14, మూడో టెస్ట్(లండన్, లార్డ్స్)
జూలై 23–27, నాలుగో టెస్ట్(మాంచెస్టర్)
జూలై 31–ఆగస్ట్ 4: ఐదో టెస్ట్(లండన్, కెన్నింగ్‌స్టన్ ఓవల్)

***3వన్డేలు, 3 టీ20ల కోసం బంగ్లాదేశ్ పర్యటనకు టీమిండియా(ఆగస్ట్), వెస్టిండీస్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్(అక్టోబర్), ఆసియా కప్(అక్టోబర్–నవంబర్), 3వన్డేలు, 5 టీ20ల సిరీస్ కోసం ఆస్ట్రేలియా పర్యటనకు టీమిండియా(నవంబర్), సౌతాఫ్రికాతో 2 టెస్ట్‌లు, 3 వన్డేలు, 5 టీ20ల సిరీస్(డిసెంబర్)***

చైతన్యరథం



బ్లో అప్

నేహా శెట్టి

# 2024 గొప్ప సినిమా 'అమరన్'


**నటి జాన్వీ కపూర్ రివ్యూ**



శివకార్తికేయన్, సాయిపల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'అమరన్'. ఈ ఏడాది దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా విజయాన్ని సాధించింది. 2014లో జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులతో పోరాటం చేస్తూ అసువులు బాసిన వీరుడు మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత కథతో రూపొందిన చిత్రంపై ఇప్పటికే ఎంతోమంది స్టార్స్ ప్రశంసలు కురిపించారు. తాజాగా నటి జాన్వీకపూర్ ఈ చిత్రంపై రివ్యూ ఇచ్చారు. ఈ ఏడాదికి 'అమరన్' బెస్ట్ చిత్రమని పేర్కొన్నారు. "ఈ సినిమా చూడటం కొంచెం ఆలస్యమైంది. ఈ చిత్రంలో ప్రతీ సన్నివేశం భావోద్వేగంతో నిండిఉంది. ఒక మంచి సినిమాతో ఈ ఏడాదిని ముగించాను. 'అమరన్' నా హృదయాన్ని కదిలించింది. ఇందులోని ఎమోషన్స్ నా హృదయాన్ని బరువెక్కించాయి" అని రాసుకొచ్చారు.

అక్టోబర్ 31న పలు భాషల్లో 'అమరన్' ప్రేక్షకుల ముందుకువచ్చింది. 'ఇండియాస్ మోస్ట్' అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా ఇది రూపొందింది. వరదరాజన్‌గా శివ కార్తికేయన్ నటించగా, భార్య ఇందు రెబెకా జాన్ వర్గీస్ పాత్రలో సాయిపల్లవి నటించారు. తమిళంలో సోనీ పిక్చర్స్‌తో కలిసి కమల్‌హాసన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ముకుంద్, ఇందు మధ్య సన్నివేశాలు హృద్యంగా తెరకెక్కించారు. వ్యక్తిగత జీవితమే కాకుండా, వృత్తి జీవితాన్నీ అంతే సహజంగా తెరపై ఆవిష్కరించారు. హృద్యమైన ఓ ప్రేమకథతో పాటు, దేశభక్తిని రగిలించే సైనికుడి స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని పరిపూర్ణంగా ఆవిష్కరించిన ఈ సినిమాపై సినీ, రాజకీయ ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. ప్రస్తుతం ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారమవుతోంది. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఇది అందుబాటులో ఉంది.

## చిత్ర పరిశ్రమను వివాదాల్లోకి లాగొద్దు: దిల్ రాజు



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జరిగిన తెలుగు చిత్ర పరిశ్రమ సమావేశంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధాకరమని ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) చైర్మన్ దిల్ రాజు అన్నారు. ఈమేరకు ఆయన ట్వీట్ చేశారు. "సీఎంతో జరిగిన సమావేశం ఒకరిద్దరితో చాటుమాటున జరిగిన వ్యవహారం కాదు.. అందరికీ తెలిసే జరిగింది. తెలుగు చిత్రపరిశ్రమ బాగోగుల గురించి అత్యంత స్నేహపూర్వకంగా, ఎలాంటి దాపరికాలు లేకుండా జరిగిన ఈ సమావేశం పట్ల చిత్రపరిశ్రమ చాలా సంతృప్తిగా ఉంది. తెలంగాణ అభివృద్ధి పయనంలో చిత్రపరిశ్రమ భాగస్వామ్యాన్ని గుర్తించి.. రాష్ట్రాభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి, మా బాధ్యతగా తగిన సహకారం అందజేయాలని సీఎం కోరారు.

హైదరాబాద్‌ను గ్లోబల్ ఎంటర్టైన్మెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలనే సీఎం బలమైన సంకల్పాన్ని చిత్రపరిశ్రమ ప్రతినిధులుగా మేమందరం స్వాగతించాం. అనవసర వివాదాల్లోకి చిత్ర పరిశ్రమను లాగి, పరిశ్రమకు లేనిపోని రాజకీయాలను ఆపాదించొద్దని మా మనవి. రాజకీయ దాడి, ప్రతిదాడులకు దయచేసి పరిశ్రమను వాడుకోవద్దని అందరినీ కోరుతున్నాం. లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తోన్న చిత్ర పరిశ్రమకు అన్ని ప్రభుత్వాల సహకారం, ప్రజలందరి ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని ఆశిస్తున్నాం" అని దిల్ రాజు పేర్కొన్నారు.

కేటీఆర్ ఏమన్నారంటే?..

సోమవారం భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మాట్లాడుతూ... సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారంపై మరోసారి స్పందించారు. కేవలం ప్రచారం కోసం, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే సినిమా వాళ్ల గురించి సీఎం రేవంత్ రెడ్డి అలా మాట్లాడారని పేర్కొన్నారు. అటెన్షన్, డైవర్షన్ కోసమే సీఎం పాకులాడుతున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి.. సినిమా వాళ్లతో సెటిల్ చేసుకొని ఇప్పుడు ఏం మాట్లాడట్లేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలపై దిల్ రాజు స్పందించారు.

## టికెట్ రేట్ల పెంపునకు గ్రీన్ సిగ్నల్



సంక్రాంతి సీజన్‌లో రిలీజ్ అవుతున్న సినిమాలపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఈ పండుగకు మూడు బడా చిత్రాలు పోటీ పడుతున్నాయి. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'.. నందమూరి బాలకృష్ణ 'డాకు మహారాజ్'.. వెంకటేష్ 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాలు సంక్రాంతి బరిలో నిలిచాయి. మూడు చిత్రాలు కూడా ప్రేక్షకుల్లో మంచి క్రేజ్‌ను దక్కించుకున్నాయి. అయితే, ఈ సినిమాలన్నింటికీ కూడా టికెట్ రేట్ల పెంపుకు ఏపీ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది. తెలంగాణలో ఇప్పటికే సినిమా టికెట్ రేట్ల పెంపు ఉండబోదని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఏపీలో ఈ చిత్రాల టికెట్ రేట్లు భారీగా పెరగనున్నాయి. గేమ్ ఛేంజర్ చిత్రానికి సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.135, మల్టీప్లెక్స్‌లలో రూ.175 మేర టికెట్ రేట్లు పెంచుకునేందుకు అనుమతి లభించింది. ఇక ఈ చిత్రానికి సంబంధించి బెనిఫిట్ షో టికెట్ రేట్లు రూ.600కు పెంచుకునే విధంగా ఉండబోతుంది.

అటు 'డాకు మహారాజ్' చిత్రానికి సింగిల్ స్క్రీన్స్‌లో రూ.110, మల్టీప్లెక్స్‌లలో రూ.135 పెంపుకు అనుమతినిచ్చారు. ఈ చిత్ర బెనిఫిట్ షోకు రూ.500 మేర పెంపుకు అనుమతినిచ్చారు. మరో సినిమా 'సంక్రాంతికి వస్తున్నాం'కి సింగిల్ స్క్రీన్స్‌లో రూ.75, మల్టీప్లెక్స్‌లలో రూ.100 పెంపు ఉండనుంది. మరి ఈ మూడు చిత్రాల్లో ఏ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకుని లాంగ్ రన్ కంటిన్యూ చేస్తుందో చూడాలి.

## వార్-2లో ఎన్టీఆర్ సర్‌ప్రైజ్



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్‌లో తెరకెక్కుతున్న 'వార్-2' మూవీతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ కూడా నటిస్తుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో సాలిడ్ అంచనాలు నెలకొన్నాయి.

ఇక ఈ సినిమాలో తారక్ ఎలాంటి పాత్రలో నటిస్తారా? అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. అయితే, తాజాగా సినిమాలో తారక్ పాత్రకు సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. 'వార్-2' మూవీలో ఎన్టీఆర్ రెండు వైవిధ్యమైన షేడ్స్ ఉన్న పాత్రలో నటిస్తున్నాడని.. ఆయన పర్ఫార్మెన్స్ ఈ సినిమాకే హైలైట్‌గా నిలవనుందని.. ముఖ్యంగా హృతిక్ రోషన్‌తో ఎన్టీఆర్ సీన్స్ నెక్ట్ లెవెల్‌లో ఉండబోతున్నాయని తెలుస్తోంది.

'వార్-2' మూవీలో ఎన్టీఆర్ రోల్‌పై వస్తున్న వార్తలతో అభిమానులు ఈ సినిమాలో తమ అభిమాన హీరో ఎలాంటి పర్ఫార్మెన్స్ ఇస్తాడా? అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. మరి నిజంగానే ఈ సినిమాలో ఎన్టీఆర్ రెండు వైవిధ్యమైన షేడ్స్ ఉన్న పాత్రల్లో నటిస్తాడా? లేదా? అనేది వేచి చూడాలి.

## అలాంటి క్యారెక్టర్‌లో సిద్దు జొన్నలగడ్డ



స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, ప్రముఖ నిర్మాత నాగవంశీ కలయికలో ఆల్రెడీ 'డీజే టిల్లు', 'డీజే టిల్లు 2' వంటి రెండు సూపర్ హిట్ సినిమాలు వచ్చాయి. పైగా హ్యాట్రిక్ ప్రాజెక్ట్‌గా కోహినూర్ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. "కోహినూర్ వజ్రాన్ని తిరిగి తీసుకురావడం" అనే సంచలన కథాంశంతో ఈ చిత్రం రూపొందనుంది. వైవిధ్యమైన కథలు, పాత్రల ఎంపికతో అనతికాలంలోనే తనదైన కల్ట్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకున్న సిద్ధూ ఇప్పుడు, నిర్మాత నాగవంశీతో మరో ఇంట్రెస్టింగ్ మూవీ చేయబోతున్నాడు.

సిద్ధు జొన్నలగడ్డ -నాగవంశీ కలయికలో 'అర్జున్ రెడ్డి' లాంటి సినిమా చేయడానికి సన్నాహాలు చేస్తున్నారట. ప్రస్తుతం కథపై చర్చలు జరిగాయని.. సిద్ధు జొన్నలగడ్డ ఆ సినిమాపై చాలా ఆసక్తిగా ఉన్నాడని.. కచ్చితంగా తమ కలయికలో మరో మంచి సినిమా అవుతుందని నాగవంశీ చెప్పుకొచ్చారు. మరి విభిన్నమైన మరియు ప్రత్యేకమైన కథాంశంతో రూపొందుతున్న ఆ చిత్రం ఎప్పుడు స్టార్ట్ అవుతుంది ?, ఎప్పుడు రిలీజ్ అవుతుందో చూడాలి.

## హరీష్‌కు ఉస్తాద్ టెన్షన్



టాలీవుడ్ క్రేజీ డైరెక్టర్స్‌లో దర్శకుడు హరీష్ శంకర్ తనకంటూ ఓ ప్రత్యేక ఇమేజ్‌ను క్రియేట్ చేసుకున్నాడు. ఆయన తెరకెక్కించే సినిమాలు పక్కా కమర్షియల్ మూవీస్ అయినా, బాక్సాఫీస్ దగ్గర ఆడియెన్స్‌ను ఇంప్రెస్ చేయడంలో ఆయన సక్సెస్ సాధించాడు. అయితే ఆయన నుండి వచ్చిన లాస్ట్ మూవీ 'మిస్టర్ బచ్చన్' రిలీజ్‌కు ముందు మంచి అంచనాలను క్రియేట్ చేసింది. కానీ, 'మిస్టర్ బచ్చన్' రిలీజ్ తరువాత దారుణమైన రిజల్ట్‌ను అందుకుంది. భారీ డిజాస్టర్‌గా ఈ చిత్రం నిలవడంతో హరీష్ శంకర్‌పై ఇప్పుడు తీవ్ర ఒత్తిడి క్రియేట్ అయ్యింది. ఇది హరీష్ శంకర్ నెక్స్ట్ సినిమాలపై కూడా ఉండబోతుంది. ఇప్పటికే హరీష్ తన నెక్స్ట్ చిత్రంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌తో 'ఉస్తాద్ భగత్‌సింగ్'ను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ సినిమా తమిళ్ మూవీ 'తేరి'కి రీమేక్ అనే టాక్ జోరుగా వినిపిస్తోంది.

దీంతో ఇప్పుడు అసలైన టెన్షన్ హరీష్ శంకర్‌ను వెంటాడుతోంది. 'తెరి' సినిమా ఇప్పటికే తెలుగులో 'పోలీసోడు' అనే టైటిల్‌తో అందుబాటులో ఉంది. ఇక రీసెంట్‌గా 'బేబీ జాన్'గా హిందీలోనూ రీమేక్ అయ్యింది. అయితే బాలీవుడ్‌లో ఈ మూవీ రిజల్ట్ మనం చూశాం. దీంతో ఇప్పుడు పవన్ కోసం హరీష్ శంకర్ ఎలాంటి మార్పులు చేర్పులు చేస్తున్నాడా.. ఈ సినిమాను తెలుగు ఆడియెన్స్‌కు కనెక్ట్ అయ్యేలా ఎలాంటి కమర్షియల్ హంగులు అద్దుతున్నాడా.. అనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. మరి హరీష్ శంకర్ ఈ టెన్షన్స్ అన్నింటినీ ఎలా హ్యాండిల్ చేస్తాడో చూడాలి.